శ్రీ సి. వి. కె. రావు: — రాష్ట్రము లో సుమారు 92 ప్రాంతాలలో స్టేటు బ్యాంకు పనిచేయకుండా ఉన్నది. 3,800 మంది స్టేటుబ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. ఫిబ్రవరి 19 వ తేదీనుంచి వారు యీనాటివరకూ సమ్మెలోనే ఉన్నారు. గవర్నమెంటు తక్షణమే ఆ సమస్య పరిష్కరించడానికి పూనుకోవాలి, లేకపోతే గృహకలహాలుకూడావచ్చేస్తాయి. మేము ఇంటికిబిల్లులు యిస్తున్నాము, యివి ఆనరు కావడం లేదు, గవర్నమెంటు వుద్యోగుల జీతాలు బిల్లులు ఆనరు కావు కనుక, స్టేటు బ్యాంకుకు సంబంధించిన వుద్యోగులు కనీస కోర్కెలు అడుగుతున్నారు కనుక ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆ సమస్యలు పరిష్కరించడానికి పూనుకోవాలని కోరుతున్నాను

Mr. Deputy Speaker :—How can this Government take action? Do you think the Cheif Minister can take action on that ?

Sri C. V. K. Rao:—He can take. What is it that the Chief Minister cannot do ? There is nothing on earth that he cannot do and particularly when we are discussing many matters and employees' salaries are not paid, it is a serious matter. Therefore, let the Cheif Minister intervene in this, Sir.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— సర్కారు రాయలసీమ జిల్లాలలో దాదాపు 92 బ్యాంకులు పని చేయడం లేదు. స్ట్రయికు జరుగుతున్నది. ఆ ప్రాంతాలలో వుండే వుద్యోగులకు జీతాలు లేవు, వ్యవసాయదారులకు అప్పులు లేవు, మొత్తం వ్యాపారం స్థంభించిపోయింది. ఇది సెంట్రల్ గవర్నమెంటు విషయమైనా, మన ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కారం చేయాలి అని నేను డిమాండు చేస్తున్నాను.

(శ్రీ ఎం. మాణిక్ రావు :—నేను మొన్న ఒక ప్రివిలేజ్ మోషనుకు నోటీసు యిచ్చాను. Please allow me to read it today.

Mr. Deputy Speaker :—I do not know. I will have to find out from the office. Whether he has made any endorsement on it, I shall find out and let you know. Has the Cheif Minister anything to say on the State Bank employees' indefinite strike?

Sri K. Brahmananda Reddy :—Sir, to meet the State Bank strike, instructions have been issued to all Treasuries and Sub-Treasuries, about 84 in number, to function as non-canking treasuries and receive and take cash.

(శ్రీ సి. వి. కె. రావు :—వారు స్ట్రయిక్ బ్రేక్ మెళకు చెబుతున్నారు

We are prepared to break the strike, come what may! Is that the way? There are genuine demands.

Sri K. Brahmananda Reddy :—About the genuiness or otherwise of the demands on the strike etc., we are not directly concerned, Sir- but without inconvenience to the public, this facility has been made. So far as demands and their consideration etc. are concerned, it is a matter for the Central Government

Sri C. V. K. Rao :—Please recommend to the Central Government to settle it. The Government cannot sit quite and be so indifferent to this.

Mr. Deputy Speaker :—Mr. Manick Rao, regarding the question of privilege raised by you, I am informed that the Speaker will attend to it today. It is being put up to the Speaker. I think if his health permits he will attend to it today; otherwise tomorrow morning- I am to announce to the House the following decisions –

Sri C. V. K. Rao :—Rose—

(శ్రీ పి. వి. నరసింహారావు :—నేను యిదివరకే మనవి చేశాను. వాదగ్గర ఫిగర్సు అన్నీ ఉన్నాయి. I want also to place before the House the latest figures of admissions sought in each college. In the afternoon we can have it. I have sent for these figures so that members may know what are the exact requirements, how many colleges were given how many seats have been availed of so far.

Mr. Deputy Speaker :—He will answer in the afternoon.

(శ్రీ కె. గోవిందరావు :—ఎక్కడెక్కడ యిస్తున్నారో ఆర్డర్సు యిస్యూ చేశారా?

Sri P. V. Narasimha Rao :—Individual orders have been issued in the case of each institution. We do not have a consolidated order. In each college where there is an Urdu section, an order has been issued.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇదివరకు తమరు కూర్చుని వుండగా అడిగాను. తరువాత కాల్ అటెన్షను నోటీసు యిచ్చాను. స్టీల్ ప్లాంటు ఆంధ్రకు ఒకటి వస్తుందనుకున్నాము. ఇప్పుడు దానిని మూడు ముక్కలు చేస్తామని పత్రికలలో వచ్చింది. ప్లానింగు కమిషను కూడా దాదాపు ఎనౌన్సు చేసినట్లు

కనుపిస్తోంది. అది ఏస్టేజిలో వుంది ? నేను కాల్ అటెన్షను యిచ్చి కూడా వదిరోజులైంది.

Mr. Deputy Speaker :—We have yet to fix the date for the call attention motion. We have sent it to the Chief Minister and he will indicate a date and then we will announce to the House. I do not know whether he will be able to tell it here and now.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENT TO SUB-RULE (1) OF RULE 3 OF THE ANDHRA PRADESH CIVIL SERVICES (DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL) RULES, 1961.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to lay on the Table as required under sub-section (2) of Section 10 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960, a copy of the Notification issued with G. O. Ms. No. 55, General Administration (Services-D) Department dated 21-1-1970 making certain amendment to sub-rule (1) of Rule 3 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961.

### ANNUAL REPORT OF THE ANDHRA PRADESH DEVELOPMENT CORPORATION FOR 1968-69.

Sri K Brahmananda Reddy :—

Sir, I beg to lay on the Table in compliance with Section 619-A of the Companies Act 1956 as amended in 1960 copies of the Annual Report on the working and affairs of the Andhra Pradesh Industries Development Corporation Limited Hyderaban for the year ended 31st March, 1969 and the Audit Report with the comments thereon of the Controller and Auditor-General of India.

### AMMENDMENT TO THE QUALIFICATION RULES RELATING TO THE TOWN PLANNING ESTABLISHMENT IN MUNICIPAL COUNCILS

The Minister for Transport (Dr. M. N Lakshmi Narsaiah) :—Sir, on behalf of the Minister for Municipal Administration, with your permission, I beg to lay on the Table copies of the amendment to the qualification Rules relating to the Town Planning Establishment in Municipal Councils which has been published at page 128 of the Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 29-1-1970 as required under sub-section (2) of Section 327 of the Andhra Pradesh Municipalities Act 1965.

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

### STATEMENT ON THE ALLEGED DISRESPECT TO THE NATIONAL FLAG BY THE POLICE ON 15 8-1969

The Home Minister (Sri J, Vengala Rao) :-Sir, I beg to place on the Table a copy of the statement on the alleged disrespect to the National Flag by the Police on 15-8-1959 as promised on 10-2-1970

Mr. Deputy Speaker :—Paper placed on the Table.

## POINT OF INFORMATION

### re : N. G. O's. STRIKE

(శ్రీ) జి. శివయ్య :—అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మార్చి 10 వ తేదిన ప్రభుత్వం సిబ్బంది — ఎన్. జి. ఓస్. అసోసియేషను డైరీవర్సు అసోసియేషను మున్నగు వాన్ని ఆర్గనైజేషన్ను స్ట్రయిక్ చేస్తామని ప్రభుత్వానికి నోటీసు యిచ్చాయి.

ప్రభుత్వం గమ్మున కూర్చున్నది. వారి సమస్యలు పరిష్కారం చేసి, స్ట్రయిక్ లేకుండా చేస్తారా లేకపోతే యీ విధంగ నే ఎంక్వైరీ చేసి అన్ని డిపార్టుమెంట్లనూ డిజార్గనైజు చేస్తారా ? This is a vital issue to the present State administration.

Sri K. Brahmananda Reddy :—I have just now made a statement on the floor of the Legislative Council. Therefore, Sir, I advise all the employees through this House that it is not desirable to think of any strike.

Sri G. Sivaiah :—What is the statement he has made ? Simply because he has made a statement there, what does it mean ? What type of attitude is this ? Should he not give equal opportunity to the Members of this House ?

Sri K. Govid Rao Rose....

Sri P. Subbaiah :—Can't we have a summary of that statement ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇంత పెద్ద ఎమోంటుకు సంబంధించినది, 53.20 కోట్లకు సంబంధించినది బైట తీసుకురాకూడదు. ముఖ్య మంత్రిగారు చెప్పింది సరియైన సమాధానం కాదు. Under Rule 173, I wish to raise a question of breach of privilege of this House against the Minister for Home for his making a policy statement outside the House.

శ్రీ జె. వెంగళరావు :—ఇది పాలసి స్టేటుమెంటు కాదు. సెంటరు వారికి ఇచ్చింది తప్ప పాలసీ స్టేటుమెంటు కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు నాకు వ్రాసి ఇవ్వండి. తరువాత చూస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—2-3 రోజులలో విద్యా మంత్రిగారు కొఠారి కమిషను సిఫార్సుల గురించి ఎనౌన్స్ చేస్తామని అన్నారు. వారు ఏమైనా చెబుతారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారు ఇక్కడ లేరు కదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఉన్నప్పుడు మేము అడగడానికి లేదు. మేము అడిగినప్పుడు వారు ఉండరు. ఇప్పుడు కబురు చేయండి.

Mr. Deputy Speaker :—He will be here. In the evening, we will have that information as also the information about Urdu medium Junior Colleges.

(At this stage, Sri P. V. Narasimha Rao entered the House, and Sri Vavilala raised the matter).

Mr. Deputy Speaker :—Why not in the evening ? Are you going to answer now or in the evening ?

Sri P. V. Narasimha Rao :—Most probably in the evening, — without fail tomorrow.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

### General Discussion

(శ్రీ వి. బి. రాజు (సిద్ధిపేట) :—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ప్రతిపాదన గురించి ప్రజలలో ఏమి అభిప్రాయం ఏర్పడింది. శాసన సభ్యులు ఏమి తెలుసుకున్నారు, దేనిని గురించి ఆర్థిక మంత్రి గారు తమ దృష్టిలో పెట్టుకుని బడ్జెటును ప్రవేశపెట్టారు అనేవి చర్చనీయాంశాలు మీకు తెలుసును — ఆర్థిక మంత్రిగారు నేను బొంబాయిలో జరిగిన కాంగ్రెసు సభలకు వెళ్ళి వచ్చాము. దానితోనే రామాయణం మొగలవ్వ తుంది. అక్కడ జరిగినసూచనలు, తీర్మానాలు బడ్జెటు అనే సాధనం ద్వారా, ఆర్థిక ప్రతిపాదనలు అనే సాధనం ద్వారా కొన్ని ఆర్థిక సామాజిక లక్ష్యాలు సాధించాలని, ఇది మన ఆలోచన వుపయోగపడు తుందనే ఆచారం వుంది. దాని విషయంలో ఎవరికి భేదాభిప్రాయం లేదు. 1970-80 క్రొత్త దశాబ్దం అనుకోండి. క్రొత్త దశాబ్దంగా మనం ఆలోచిస్తు న్నాము. సాంఘికంగా, ఆర్థికంగా పెద్ద మార్పులు వస్తాయి. ఆర్థికమంత్రి గారు సభ్యులుగా వున్న బొంబాయి మహాసభలలో భవిష్యత్తు గురించి జరిగిన నిర్ణయాలు ఏమిటి ? మన దేశంలోని సమాజమును ఒక గమ్యస్థానము వైపుకు తీసుకుపోవాలని, సోషలిస్టు లక్ష్యము వైపు తీసుకు పోవాలని, దానికి తగిన ప్రాతిపదిక వేయాలని ఆ సమావేశములో నిర్ణయించ బడినవి. దాని మీద నిర్ణ యము చేయాలే కాని అన్నీ బాగా వున్నవి. సర్వే జనే సుఖినోభవంతు అంటే చెల్లదని Coming down to brass takes are coming down to earth from the Utopian plane to determine the direction towards socialisam, మన బడ్జెటులో ఎక్కడ చూసినా ఆముక్క ఎత్తుకొనలేదు. ఎక్కడ ఎత్తుకుంటే ఏమి భయమో అని ఎత్తుకొనలేదు. ఆర్థికశాఖ కార్యదర్శికి ఫండదనుకోండి: ఆ దృక్పథము. కాని మనము పెర్మనెంటు వుద్యోగులము కాము. మనము రాజకీయ వేత్తలము. రాజకీయ పార్టీలకు చెందిన వారము. మనము చెప్పే మాటల ప్రభావము బయట ప్రజలపైన ఏమి పడుతుందని ఆలోచించేవారము ఎప్పటికప్పుడు. ఇది ఆర్థికమంత్రిగారి దృష్టికి గాని, ముఖ్యమంత్రిగారి దృష్టికి గాని కాబినెట్ దృష్టికి ఎందుకు రాలేదనేది నేను మొదట సూచన ప్రాయంగా చెబుతున్నాను. పోనీ ఆమాట చెప్పకపోతే చెప్పకపోయారు. చేసిన ప్రతి పాదనలలో టాక్సేషను ప్రతిపాదనలు లేవు అన్నారు. పన్నులు లేవు అని బయట చాలమంది సంతోషపడుతున్నారు. పన్నులు లేవు అని సంతోషపడే ప్రజల కన్న అమాయక ప్రజలు ఇంకొకరు లేరు. ఆర్థికమంత్రిగారికి సోషలిజం పైన విశ్వాసం వుంటే పన్నులద్వారా సమాజంలో వున్న వ్యత్యాసాలను పన్నుల ద్వారా సవరించాలి. పన్నులు యివ్వగలవారిపైన పన్నులు వేయాలి. ఇవ్వ గలిగిన వారిపైన వేయకుండా ఎప్పుడైనా వేస్తే ఇండైరెక్టు పన్నులు వేయుట వల్ల ధరలు పెరగడము జరుగుతున్నది. వున్నవారిదగ్గర ఎక్కువ సేకరించి, లేనివారికి కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మన ఆర్థిక మంత్రిగారు ఆలో చించి వుంటారా అని చూస్తే అది ఎక్కడా కన్పించలేదు. మనకు పంచవర్ష ప్రణాళికల పద్ధతి వచ్చిందికదా, దానిద్వారా ఈ వ్యత్యాసాలు పోతాయేమో

అని చూస్తే ఈ సంవత్సరం ప్రణాళికను వచ్చే సంవత్సరపు ప్రణాళిక తక్కువ వుందనే విషయము దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది. సంవత్సరము, సంవత్సరం గడిచినకొద్దీ ప్రణాళిక సైజు పెరగడానికి బదులు తగ్గుతోంది. దీనిలో ఏదో తెలంగాణాకు, రాయలసీమకు యిస్తామని 15 కోట్లు వాగ్దానము చేశారు. ఈ డబ్బు ఎక్కడనుంచి తీసుకువస్తారు? ఏ కాగితములో చూసినా మనము అనుకొన్న లక్ష్యమువైపు పోవడానికి లేకుండా ఫైనాన్స్ సెక్రటరీ వారిని అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు మోస్తరుగా మాముందుపెడితే మేము ఏమి వుపన్యాసము యివ్వాలని అడుగుచున్నాను. అరణ్యరోదన, మేము చెప్పేది మేము చెబుతాము. వారు చెప్పేది వారు చెబుతారని మనవిచేస్తున్నాను దానివల్ల వుపయోగము ఏమీ లేదు. మార్పులు వస్తాయి. మనము కోరినా, కోరకపోయినా మార్పులు వస్తాయి. వస్తున్నవి కూడా కన్పించడము లేదు. There are certain things which are within sight, and many things which are not withinreach. They are bound to come మనము చెయ్యి అడ్డు పెట్టినా ఆపలేము. వచ్చి తీరుతాయి ఆ వచ్చే మార్పులలో మన పేరు కూడ వుంటే చరిత్రలో మన పేరు వుంటుంది లేక వాటంతట అవే వస్తే మనము ఏదో చీనులు, దోమలు మాదిరి పోతాము ఆ మంచి అవకాశము ఎందుకు తీసుకొనకుండా పోతున్నారు? సోషల్ చేంజి రావాలి, దీనిని మరం ముందుకు తీసుకుపోవాలి. ఈ గౌరవం మనకు దక్కాలి, లేకపోతే వచ్చే తరము వారు మనపైన విశ్వాసం వుంచరు అని ఇందిరాగాంధీగారు పట్టుబట్టి చేసినబడ్జెటు ప్రతిపాదనలను చూశారు కదా. వాటిని మన ఆర్థికమంత్రిగారు పరిశీలించే వుంటారు. వారు వన్నులు ఎందుకు వేశారు? ఏ దృక్పథముతో వేశారు? ఆ వేసిన వాటిని విమర్శించడము లేదు. వేయనిదానిని విమర్శించడం లేదు. దాని వెనుక వున్న దృక్పథము ఏమిటి? State is a political unit. If anybody thinks that State is a administrative unit, he is entirly wrong. District is an administrative unit. స్టేటుకు సంబంధించి రెండు విషయాలు వున్నవి. Politics of the State; economy of the State administration of the Government. ఈ రెండు విషయాలలో మన ఆర్థికమంత్రిగారు ఒక చీఫ్ అకౌంటెంటు మాదిరి వున్నారు. గ్లోరిఫైడ్ అకౌంటెంటు క్రింద వున్నారు తప్ప అంత కంటె ఏమీ కన్పించడము లేదు. ఎకనామిక్ రెవ్యూ అని యిచ్చారు. అది మాకు చాల ఇన్ సల్టుగా వుంది. ఆ రెవ్యూలో ఏ గౌరవసభ్యునికైనా కొత్త ఇన్ ఫర్మేషను వచ్చినదా? 10 సంవత్సరాలు గడచినవి. రాజకీయంగా కాని, సామాజికంగా కాని మనం ఏ మెట్టు నుంచి ఏ మెట్టుకు పోయాము? వచ్చే సంవత్సరంలో ఎట్లా పోతాము? బేస్ ఫర్ థింకింగు లేకపోతె మనము ఏట్లా కలిసి వుంటాము అందరి శక్తిని ఎట్లా సమీకరిస్తాము అనేది ఏమీ లేదు. ఇంతవన్న రాజకీయ విషయం చెప్పదలచుకోలేదు. మనకు వున్న ముఖ్య సమస్యలు రెండు. ఈ సమాజంలో శాంతి భద్రతలు, మానవత్వము కలిగి వుండేది ఒకటి. స్టెబిలిటీ అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వుండడమే కాదు. శాంతిభద్రతలు, పురోభివృద్ధి ఎట్లాఅనేది?

చాలమంది శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు stability and progress are contradictory in terms. అని పండిట్ నెహ్రూ అన్నారు. ఆ కంట్రడిక్షనులో నుంచి సమన్వయము తీసుకురావాలని అన్నారు. ఈ సృష్టిలో కాంట్రడిక్షన్స్ తప్పవు అన్నారు. స్టెబిలిటీ అని మీరు అంతా నోరు మూసుకొని కూర్చోండి వున్నవారు వున్నట్లుగా పుట్టినవారు పుట్టినట్లుగా వుండండి, పాత జన్మలో చెడ్డపని చేశారు కాబట్టి అట్లా పుట్టారు అందువల్ల వూరుకోండి అంటే వూరుకుంటారా? కడుపులో కాలుతున్న వారికి వారి భాష లేదు నేషనలిజం లేదు, మాతృప్రేమ లేదు. దేశ ప్రేమలేదు. అన్నింటికన్న కొత్త ఫోర్స్ ఎమెర్జు అవుతున్నది వెనుక రోజులలో గాంధీ టోపీల ఫోర్స్ వుండేది. మహారాష్ట్రలో ప్రతి రైతు పిల్లవాడు గాంధీటోపీ పెడతాడు. అట్లా పెట్టుకోవడము గౌరవముగా వుండేది. గాంధిటోపి పవిత్రతకు దేశభక్తికి త్యాగానికి చిహ్నముగా వుండేది. ఆ కాలము పోయింది, షర్ట్ పాంటు యుగము వచ్చినది. Every young man and even an old man and a man like our, Mr. Gowthu Latchanna would like to put on a bush shirt, తప్పలేదు. He wants to appear modern, young, virile and progressive. ఆ వాతావరణంలో మనము వున్నాము. ప్రవాహము ఎట్లా అటు యాత్ర చేయకుండా ప్రవాహానికి ఎదురీత రుచి తీసట్లా? శాంతిభద్రతలతో పాటు పురోభివృద్ధి కావాలి. ఒక అడుగు ముందుకు వేయాలి. వేసి అభ్యుదయము సాధించాలి. వేసే అడుగుకు రన్స్ వుంది. No human beings walks with two legs. If anybody thinks he is walking with two legs, he is mistaken. He is walking only with one leg; he never walks with two feet. మొదట ఒక అడుగు వేస్తారు. అది బలమైన ప్రదేశమా కాదా అని చూచుకొని రెండవ అడుగు వేస్తారు. రెండు కాళ్ళతోను నడిచేవారి, తన్నేవారి గతి అంతే. మొదట వేసే అడుగులోనే ప్రమాదము వుంది. ఇటు పోతే ప్రమాదము, అటుపోతే ప్రమాదము. అని ఆర్థికమంత్రి గారు అనుకొంటే ఆక్కడే వుంటారు. ఎక్కడకుపోలేరు సమాజం ముందుకు పోతోంది. అందుచేత ఇవ్వటి ప్రభుత్వానికి ఆ శక్తి పోయింది పెద్దలు, విజ్ఞాన వంతులైన వి. నరసింహారావు గారిని చదవాలని అడుగుచున్నాను. కొత్త సిద్ధాంతము వస్తోంది. ఎవరైతే సంస్కృతి, స్టెబిలిటీ, కలిసి మెలసి వుండాలి అనేవారందరూ They are exhausted people.

(శ్రీ) ఎ. మాధవరావు :— ఇవి ఎట్లా వచ్చినవో వి. బి. రాజుగారికి అర్థం అయినట్లు లేదు.

(శ్రీ) వి. బి. రాజు :—కమ్యూనిజం, కమ్యూనిజం అని ఒకసారి తగాదా లాడుకొంటూ వుంటే రాధాకృష్ణన్ గారు ఒకసారి అన్నారు. ఒకరికి తక్కువ తెలుసు. ఇంకొకరికి అంతకంటే తక్కువ తెలుసు అన్నారు It is a quarrel between ignorant people.

(శ్రీ) ఎ. మాధవరావు :—సంస్కృతి గురించి భాష్యము చెబుతూ, అర్థం చేసుకొనడములో పొరపాటు వుంటే దానికి ఎవరు కారకులు?

(శ్రీ) వి. బి. రాజు :—అజ్ఞానము అనేది రియాలిటీ విజ్ఞానము వెతుక్కోవాలి. They are relative.

నేను మనవి చేసేది ఏమిటంటే—పెద్దలను అడిగినాము. వీరినికూడా ప్రార్థిస్తున్నాము. It is what is called a social entropy. ఆ మాట ఏమిటంటే కొత్తగా మనం బయలుదేరినప్పుడు ఉద్రేకంతో, ఉత్సాహంగా బయలు దేరుతాము. కొంత దూరము వెళ్ళిన తరువాత అలసిపోతాము. మిషన్ వర్క్ చేసేటప్పుడు it becomes mechanical energy అవుతుంది. ఎప్పుడైతే మెకానికల్ ఎనర్జీగా కన్వర్టు అయినదో వెంటనే the machin loses its capacity. అట్లాగే సమాజము, వ్యక్తులు కూడా. సమాజానికి వయస్సు లేదు సమాజం ఒక దిక్కుకు పోదామని బయలుదేరి కొంత దూరంవెళ్లాక వెనకముఖం పడుతుంది. వెనక అట్లాగే మన ప్రభుత్వం వెనుక ముఖం పట్టింది. ముందడుగు వేసే శక్తి పోయింది. ఇప్పుడు ఇన్వియేటివ్ తీసుకునే శక్తి పోయింది. దురదృష్టవశాత్తూ we have subsistence agriculture. ఏ రోజు కా రోజు కూలిచేసి తెచ్చుకొని తినాలి. ఏ రోజు బ్రతుకు తెరువు ఆ రోజు చూసుకోవాలి. ప్రభుత్వం కూడా ఏ రోజు బ్రతుకుతెరువు ఆ రోజు చూసుకొనే పరిస్థితికి వచ్చింది. రాజకీయంగా కాని, ఆర్థికంగా కాని ప్రభుత్వం ఎట్లా నిలబడాలి? ఎప్పుడయితే ప్రభుత్వం పడిపోయే దృక్పథంలో వుండి ఎట్లా నిలబెట్టుకొందామా అనుకొంటే ఏమి జరుపతుందో తెలుసా? మన దేశంలోని రాష్ట్రాలు చూడండి. బీహారులో చూడండి, యు. పి. లో చూడండి. ఎట్లా ఎసంబ్లీ మెంబర్స్‌ను కట్టిపెట్టుకోవాలని ప్రజల సమస్య కాదు. మళ్లా ఎన్నికల సమయంలోనే కదా మనం ప్రజల ముందుకు వెళ్ళేది, ఎప్పుడో 72 సంగతికదా, ఇప్పుడే ఎందుకు ఆలోచించాలి అనే భావము ఏర్పడింది ఎట్లా అసెంబ్లీలో మెజారిటీ కాపాడుకోవాలి అనే ధోరణి కన్పిస్తున్నది. పున్నారెడ్డిని ఎట్లా పోకుండా చూడాలి, పిచ్చయ్యను ఎట్లా పోకుండా చూడాలి, వి. బి. రాజును పోకుండా ఎట్లా చూడాలి అనేదే లక్ష్యంగా వుంది. అది కాక మనకు వేరే లక్ష్యం వుంది. దానిని ఎట్లా చేరుకోవాలనే దానిని గురించి ఆలోచించాలి, అందుకు రిస్క్ తీసుకోవాలి; చేతనైతే చేద్దాం లేకపోతే మనకంటె ఘనులువస్తే వారికి అప్పగిద్దాం. Why should we be a dog-in-the manger అనే దృక్పథం ఉంది. నేను మనవి చేసేది మెజారిటిని కాపాడుకోవాలనే తాపత్రయంతో ఎవరినో బాధపెట్టి, ప్రజలను బాధపెట్టి, మమ్మల్ని బాధపెట్టి నిలుపుకొందా మంటే ఏమీ ఉపయోగం లేదు. అలా ఈ ప్రభుత్వం సాధిస్తుందనేమాట అబద్ధం. ప్రభుత్వోద్యోగుల జీతాల విషయంలో వారు ఎంతో అసంతృప్తిగా వున్నారు. ఉద్యోగులు అసంతృప్తిగా వున్నప్పుడు ఏ ప్రభుత్వం అయినా పని చేయగల్గుతుందా? ప్రజల సంగతి అలా వుంచండి, ప్రజలను ఏనాడో మర్చిపోయాము. ఈ నాడు టీచర్స్ సమ్మె చేస్తున్నారు, ఎన్. జి. ఓ. లు చేస్తున్నారు. సంవత్సరంనుండి గ్రామోద్యోగులు సమ్మెలో వున్నారు. వారి మొరవినేవారు లేరు. మనవగ్గర ఒక మంత్రిగారు వున్నారు. వారు బహిరంగంగా ఉద్యోగులను బూతులను తిట్టడం, రహస్యంగా వారిని బ్రతిమిలాడుకోవడం, ఇది ఒక టెక్నిక్.

ఒక సభ్యులు :—వారి పేరు చెప్పండి;

శ్రీ వి. బి. రాజు :—వారి పేరు చెప్పను. ఉద్యోగులలో అసంతృప్తి వుంది. మన ఇంట్లో అసంతృప్తి పెట్టుకొని సంసారం చేస్తున్నాము. Without a contented service we can never give a good administration. Can you ever practice negotitions? డెమాక్రసీలో వున్న ఆయుధమేనా? నెగోషియేషన్ మన ఇంటికి వారు రా పోతే మనమే వారి ఇంటికి వెళ్లాలి. రాజకీయంగా అలా వుంచండి. ఆర్థికంగా చెబుతున్నాను కార్మిక మంత్రిగారికి చెబుతున్నాను. మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం అంటున్నారు. మన రైతులు క్షేమంగా వుండకపోతే ప్రభుత్వం క్షేమంగా వుండదు. మనం ఎప్పుడైనా రైతుల కష్టాలు తెలుసుకున్నామా అని అడుగుతున్నాను. మనది ఎగ్రికల్చరల్ స్టేట్ కదా, ఏ దేశంలో కాని, ఏ సమాజంలో కాని ఏదైనా ఇండస్ట్రీ ఎగ్రికల్చరల్ సర్ప్లస్ మీదనే డెవలప్ అవుతుంది. ఎగ్రికల్చరిస్ట్ యొక్క వెన్నెముక గట్టిగావుంటేనే కదా ఇండస్ట్రీస్‌లో ప్రోడక్ట్ కొనే శక్తి వుండేది. ఆహారధాన్యాల ఉత్పత్తి ఎలావుంది? ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నివేదికలో వుంది. 1964-65 లో 76 లక్షల టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి అయితే 69-70 లో 56 లక్షల టన్నులా? కారణం గుర్తించాను అంటారు. సరైన కాలంలో వర్షాలు లేవు అంటారు. తెలంగాణా ఎబ్నార్మిటీస్ అంటారు. ఏదైనా మన మీద దండయాత్ర చేయటానికి తలోచిస్తున్నారని అంటారు. ముందే వీడించి మేలెంచాలి. ఇవన్నీ calamities. Natural and human calamities are inevitable. పాపిరెడ్డిగారు పుట్టకముందు నుండి, వి. బి. రాజు పుట్టకముందు నుండి, వారి తాతలు పుట్టకముందు నుండి తుఫానులు వస్తున్నవి. అధ్యక్షా, మీరు చెప్పే కారణాలు వింటుంటే యూరప్‌లోని ఒక కథ జ్ఞాపకం వస్తున్నది. యూరప్‌లో ఒక ఫోక్ ఇమేజ్ వుంది. ఒక చెట్టు క్రింద ఊరి వారందరూ డాన్స్ చేస్తే వర్షం కురుస్తుంది అని ఒకాయన చెప్పేవాడు. అలా డాన్స్ చేస్తూ వుంటే ఒక్కొక్కసారి వర్షం కురిసేది. ఒక్కొక్కసారి వర్షం కురిసేదికాదు. వర్షం కురవనప్పుడు మీరు డ్యాన్స్ తప్పు చేశారు, పాడుగు తప్పు పోశారు అనేవాడు. అందుకనే భగవంతుడు వర్షాన్ని కురిపించలేదు, సరిగా డ్యాన్స్ చేయండి అనేవాడు. ఆయన వర్షం కురిసినా గొప్పవాడే. కురవకపోయినా గొప్పవాడే. అలాంటి ఫోక్ ఇమేజ్‌లోకి మనంపోతే ఎలా? తుఫాను అమెరికాలో రావడంలేదా, రష్యాలో తుఫాను రావడంలేదా? చైనాలో రావడంలేదా? తెలంగాణా ఉపద్రవం అంటున్నారు. ఫ్రాన్స్‌లో ఇంగ్లీష్ ఛానల్ ప్రక్కన Brittany అనే భాగం వుంది. అక్కడ 600 సంవత్సరాల నుండి విడిగా వుంటామని అంటున్నారు. యు. కె. వేల్స్ అంటున్నారు. స్కాట్ పీపుల్ అంటున్నారు. దానికి, ప్రొడక్షన్‌కు ఏమి సంబంధం? మన వ్యవసాయంలోవున్న లోపం ఏమిటి? వ్యవసాయంలో లోపం కృష్ణా బిల్లులో లేదు, గోదావరి బిల్లులో లేదు. అనంతపురంలో వుంది, ఆదిలాబాదులోవుంది. Dry farming in the country is the base of our agriculture. మెరక వ్యవసాయం ప్రమాదాన్ని తీసుకు వస్తున్నది. డ్రయినేజి కాలు చేయండి అంటే what the Chief Minister has

given is not protection against inundation : he has given them a District. వరం నీరు, వరద నీరు వచ్చి పోతున్నాయి అని చెబుతున్నారు. కాయలు కాసేవారు చూస్తున్నారా అని అడిగితే మంత్రిగారు కేంద్రం నుండి వస్తున్నాయి అంటారు. ఎక్కడ్నుంచి వస్తున్నాయి? When a poor man asked for a piece of bread, you have given him a bullet. మనం చెప్పేది ఫైర్ ఫొర్టిలైజింగ్ అంటే ఏమిటి? ఏమి చేయాలి మరి? It is not fertilizer; it is not pesticides; it is water. వానలు పైనుంచైనా రావాలి క్రిందనుంచయినా రావాలి. When the cloudes fail us, we have to depen on y on ground water. గ్రౌండ్ వాటర్ వల్ల ఎంత పెద్ద ఎత్తున చేయబోతున్నారు? గవర్నమెంటు స్కీము ఏమిటి? ఎంతసేపు కెప్పిన పైరవి చేసుకుని ఎలక్ట్రిసిటి తెచ్చుకొండి బావులు త్రవ్వించుకొండి అంటారు. ఎవడో మినిష్టరు దగ్గరకుపోయి ఆర్డరు తెస్తాను అయిదువేలు రూపాయలు తెమ్మంటారు We have got a set up political Parvicars in this country who are ruining democracy and destroying the administration. వాళ్ళకి కనకను రావడానికి యమబాధ. ఒక ఎకనమిక్ ప్రాబ్లం మీ ముందు పెడతాను. ఆర్థిక మంత్రికి తెలుసా. కర్నూలులో కెనాలు క్రింద వాడురు రేటు ఎంత ఉందో? 15 రూపాయలు. కృష్ణా డెల్టా క్రింద 15 రూపాయలు. అనంతపురంలోగాని నలగొండలోగాని వారు బావిలోంచి నీరు తెచ్చి ఎలక్ట్రిసిటీద్వారా వ్యవసాయం చేస్తే ఎకరానికి ఎంత ఖర్చు అవుతుందో తెలుసా మీరు నమ్మరు. 175 రూపాయలు అవుతుంది. To lift water for one acre of paddy under well irrigation, on an average it cost him Rs. 175. I am prepared to be contradicted and I want a Committee to be set up for this. In fact I am requesting for this. ఏమైనా ఒక పాలసి విధానం లో ఇరిగేషను క్రింద లిఫ్టు ఇరిగేషను క్రింద తారతమ్యంచూచి లో ఇరిగేషనుపై ఎక్కువరేటువేసి ఎక్కువ వాటరుకు ధరవేసి లిఫ్ట్ ఇరిగేషను వారికి రిలీఫ్ ఇవ్వడం ఏమయినా ఆలోచన ఉన్నదా? ఇంకా కావాలంటే I shall give details. ఏవరేజ్‌గా బావి క్రింద రాయలసీమలో నాలుగు ఎకరాలు వర్షాకాలంలో ఉంటుంది. మూడు ఎకరాలు ఎండా కాలంలో ఉంటుంది. మొత్తం ఏడు ఎకరాలు అవుతుంది వాడు బావి త్రవ్వడానికి మూడు వేల రూపాయలు పంపు సెట్టు పెట్టడానికి రెండు వేల రూపాయలు అవుతుంది ఇక్కడ మొత్తుకుంటూనే వున్నాం. వాడికి కనకను ఇవ్వడానికి ఏమంటారు? రెమ్యునరేషనుకాదని హైయ్యరు హోర్స్ పవరు పెట్టిస్తారు 5 హెచ్. పి. కి తక్కువలేదు. హెచ్. పి. కి 50 రూపాయలు మినిమం తీసుకుంటారు 250 రూపాయలు పోతోంది. వాడి పంప్ సెట్టు చెడిపోతే ఆదిపేరుకు ఏజన్సీ ఏది? ఒక బిల్లాగాని తాలూకా కాని పోయి చూడండి వాడి కరంటు ఖర్చులు కాపిటల్ ఎక్స్‌పెండిచర్‌మీద ఇంటరెస్టు మామూలుగా కట్టినా 175 రూపాయలుకు తక్కువకాదు. నేను కలెక్టరుతోటి ఇంజనీరుతోటి మాట్లాడాను. వారు నిజం అన్నారు. వాడు డబ్బు ఎట్లా ఇవ్వగలుగుతాడు? కనుక ఒకటే సూచన. వాడికి కమర్షియల్ క్రాప్స్ పండి

చాలి. ఎలక్ట్రిసిటి వచ్చింది వచ్చింది పంప్ సెట్స్ వచ్చాయని చెరకు పండించారు-తెలంగాణాలో చూడండి. ముఖ్యమంత్రిగారు, ఒక ఇన్స్పిరేషనుతో నేషనలైజ్ చేస్తున్నారా అంటే చేస్తున్నారు సంతోషం. అటుపక్కని ఇంకులో ఏమీలేదు. యీ కండసారి ఫ్యాక్టరిపెట్టి రైతులు 78 రూపాయలు ఇవ్వాలన్నారు. మీరు రేపు రండి నేను చూపిస్తాను. వాడి చెరకు అక్కడ పడేస్తారు. దాని బరువు తగ్గుతుంది. 78 రూపాయలకు రసీదు ఇమ్మంటారు. వారు 50 రూ.లు ఇస్తారు, 40 రూ. లు ఇస్తారు. పాడి రోదన చెప్పడానికి వీలులేదు. రైతు అనేవాడు ఎక్కడికి పోతాడు? ప్రభుత్వసారు ఫ్యాక్టరివద్దకు పోయి ఆ రైతుకు డబ్బు ఇస్తారు చెప్పండి ఏ అధికారి ఇప్పిస్తున్నారు? ఏదో ఇక్కడ సవాలుగా నువ్వెంత నేనెంత అంటున్నారు. ఇక్కడ నుప్పు గుండవు నేనూ ఉండను కనుక ఏమిటి ఈ ఆర్థిక పరిస్థితి? సరదృష్టం ఏమంటే ఇక్కడ గొర్రెండు వాటరు లేదు. పై నుంచి ప్రవహించే నీరు అక్కడే. రైసు మిల్స్ అక్కడే, సుగర్ ఫాక్టరి అక్కడే. సర్ప్లస్‌గా డబ్బున్నది అది ఇండస్ట్రీస్‌కు వస్తున్నదా? It is going for politics· coffee, hotels, cinema houses, rummy etc. ఏ విధముగా నీరు అక్కడనుంచి ఇక్కడకు ప్రవహిస్తుందో అలాగే సర్ప్లస్ ఫండ్సుకూడ అక్కడనుంచి ఇక్కడకు ప్రవహిస్తే పరవాలేదు. ఏముంది కాఫి హోటల్స్ సినిమా హాల్స్, రమ్మీ పేకాటస్ ఎక్కడయితే సంపద ఉన్నదో ఎక్కడయితే ప్రకృతి సంపద ఇచ్చిందో అది దుర్వినియోగం అవుతోంది. ఇక్కడ బండ పడుతుంది నీరులేదు గొర్రెండు వాటరులేదు నిజమే. అయితే అందరిని కాళీచేసి పొమ్మంటారా? ఏమిటి ఆర్థిక మంత్రిగారి ప్రతిపాదన? రాయలసీమ బోర్డు పెట్టారు తెలంగాణాకు పై పవరు కమిటి వేసారు. అష్టసూత్ర ప్రణాళిక క్రింద. ఒక్కమాట ఈ పై పవరు డెవలప్‌మెంట్ కమిటి ఏమన్నదో చెప్పలేదు. ఆ కమిటి ఏమి చేసింది? They came, they met, they discussed; they dispressed. ఏదయినా ఈ బిల్లులపైన ఈ తెలంగాణ డెవలప్‌మెంట్ కమిటి విషయంలో ఇది అని ఏమయినా పెట్టారా-రాయలసీమ బోర్డు అంటే బోర్డులు ఏమి చేస్తాయి- మీటింగులు పెడతారు. How long can we fool? We can fool some people for some time and some people for all time, but not all people for all time. The myth is exploding. తమకు తెలుసు, గత పది సంవత్సరాలలో ఎంత అప్పుచేశామో అప్పులో ఇచ్చిందిపోయి 470 కోట్లు అప్పుచేశాము. యీ 470 కోట్లలో ఒక రెండు సంవత్సరములలో 200 కోట్లు తెచ్చారు, నిన్నటిన 100 కోట్లుతెచ్చారు, ఆ అప్పును ఏమిచేశారో ఎక్కడ పెట్టారో. మాధవరావుగారినంటి పెద్దలు నిపుణులు శాస్త్రవేత్తలు లాయర్లుగా ఉండికూడ కాన్‌స్టిట్యూషనులో ప్రొవిజను ఉంది. There is no over seeing of this House by the Executive of the Government about borrowing. We have not fixed the limit and we have not discussed it. ఇంత అప్పు తెస్తున్నాం ఇది వృధా అవుతున్నది.ఎక్కడ అవుతున్నది అనేది కాదు. We are worse than school boys. అసలు మనకి ఎకనమిక్ రెవ్యూ ఏది? We have got all administrative officers, but I do not think any Secretary is there for more than a few months, for·

six months or nine months. Even the Collectors are not there. ఎవరో సూపరింటెండెంటు వ్రాస్తారు. మనలను ఎక్స్‌పర్ట్స్ అంటారు? They call it a technocrat society. లేచెస్టు ప్రపంచంలో ఒక భాగం ఉంది. ఏ సమాజంలో మనం ఉన్నామని We are entering a society of technology and electronics. There are three achievements of this century — conquest of space, breaking up of atom. and the breaking of the genetic code. Through biochemistry they have discovered a new cell. వీరు తెలివితక్కువవారు, లేకుంటే 20 సంవత్సరాలు అయిన తరువాత ఈ సమాజాన్ని నిర్మించవచ్చు. ఇది మనకు కలలాగా కన్పడవచ్చు. ఇటువంటి ఏజ్‌లో ఉన్నాము. ఈ ఏజ్‌లో ఉన్నప్పుడు మన దృక్పథము ఎట్లా ఉండాలి? మనకు ఎక్స్‌పర్ట్స్ యేరీ? సైంటిస్ట్స్ యేరీ? ఎకనామిస్ట్స్ యేరీ? మన ఫుడ్ పాలసీమీదగాని లేకపోతే మన టాక్సేషన్ పాలసీమీదగాని డెవలప్‌మెంటు పాలసీ మీదగాని ఏమి ఈ గ్రంథాలు చదవాలంటే ఏమైనా రుచి ఉన్నదా? ఏమైనా అర్థము అవుతుందా? మనకు ఎక్స్‌పర్ట్స్ అంటే భయము ఏమంటే వాడు అడ్డా తీయరీ మాట్లాడుతాడు అని. వీరి ఉద్దేశము ఏమిటంటే ఈ బుర్ర లేకుండానే ఈకాళ్ళమీద నడవవచ్చునని and they have got a knack to separate the body as though they function independently. ఏమో మెదడు వేరు, కాళ్ళువేరు, ఇక్కడ పార్టీలు మోస్తరుగా. కాని ఈ వేళ మనము ఎక్స్‌పర్ట్ ఏజ్‌లో ఉన్నాము. ఈ వెనుక ఇన్‌స్ట్రక్షన్స్ పనికిరావు. ఈ రాజకీయ విషయాలలో నేను మనవిచేసేది ఏమిటంటే I am afraid our hon. Chief Minister who is a very intelligent man and who is reputed to be a man of vision and also a man of tact and all the qualities required in a politician—as you know the definition of a politician is : 'The politician is one who takes votes from poor, money from the rick, promising both". This is what a great man has said about a politician. The word 'promise' is there. Promise to both. A politician normally looks to the next generation. My appeal to the hon. Chief Minister is to become a statesman, look not to the next election but to the next generation. That is all the difference. People have overpowered us. They are marching miles ahead of us. Let us look to the next generation. కాని మన ముఖ్యమంత్రిగారు 1930 లోనో ఎప్పుడో కావచ్చు, ఈ జిల్లాబోర్డులు ఉన్నప్పుడు ఏ ఆయుధాలు ఉపయోగించారో అవే ఆయుధాలే ఇప్పుడుకూడా వాడుతున్నారు, He is using the same instruments for a new society. How is it possible? మనకు సైకిల్ వచ్చింది, మోటార్ కార్ వచ్చింది, విమానం వచ్చింది ఇంకా రాకెట్ వచ్చింది. అటువంటప్పుడు ఇంకా ఆ ఎద్దులు బండే ఉంటే ఎట్లా? మనది ఎద్దుల బండి కల్చర్. మనకు ఎంత నేపటికి పట్టేది కుక్కుటి పురాణము. కౌరవ పాండవుల తగాదాలు మన కల్చర్, వాళ్ళు కొట్లాడుకున్నది ఫార్ విమెన్ అండ్ ఫార్ ల్యాండ్. new urges have come. It is not merely land and woman. What I mean is, we are trying to solve these man problems and build up new relations with old instruments. We will never succeed. That

is my interpretation. We have to venture and find out new instruments. అధ్యక్షా, మీరు ఆ ఏజ్‌వారు కావచ్చు. మీరు సోమవారము భోజనము చేయరు, అమావాస్య అయితే ఇయటికి పోరు, తుమ్మితే కదలరు. కాని అది పోయింది. అది ఈ టైట్‌పాంట్ పిల్లవాడికి చెప్పితే వాడు వినడు. My problem is the tight-pant young man. He says: you are Centuries behind the present situation. you are lost. "You are of no use are of no use to us. We will draw up our own future and shape our own destinies" ఇక అడ్మినిస్ట్రేషన్ విషయము మనవిచేస్తున్నాను. అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ కమిటీ ఒకటి పెట్టారు. రామచంద్రారెడ్డిగారు దీనికి చైర్మన్, దాంట్లో నేనుకూడా ఉంటిని. పెద్దలందరూ ఉన్నారు, వి. కె రావు, గులాం హైదర్, ఎల్ ఎన్. గుప్త, eminent men were there, except we two, we politicians. విశ్వనాథంగారు ఉన్నారు. నేను చెప్పాను, మన అనుభవమును బట్టి ఏదైనా ఒక్కొక అధ్యాయము వ్రాసి యిస్తాము. వీళ్ళయొక్క విశ్వాసము చూస్తాము, వీళ్ళు దీనిని చదువుతారా, అమలు జరుపుతారా చూస్తాము అని. మొట్టమొదట వారు ఒప్పుకొన్నారు, తరువాత, ప్రతిది టిప్‌టిల్‌గాఉంటె, కంపార్ట్‌మెంటల్‌గా ఉంటే మనకు పర్‌స్పెక్టివ్ రాదు అని అంటె, అవన్నీ ఒప్పుకొంటూ సరే మీ దయ అని ఇచ్చినాము. నేను ప్రభుత్వములో ప్రవేశించి నాను. ఒకసారి కలెక్టర్సు కాన్ఫరెన్సులో ఒక ఐడియా వచ్చేసింది నాకు, కలెక్టర్సును స్ట్రెంగ్థెన్ చేయాలి అని. అంతవరకు ఉంటే బాగుండేది. ఈ జిల్లా పరిషత్తుల వ్యవహారము వచ్చిన తరువాత ఒక కమిటీ పెట్టారు. ఆ కమిటీలో వెంటనే డెవలప్మెంటు బోర్డు పెట్టాలని అన్నారు. అది కేవలము అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ కమిటి చెప్పినదానికి విరుద్ధము. సరే ఏదో ఒక డిసిప్లిన్‌కు ఒప్పు కొన్నాము. ఆ బోర్డు ఏకు మేకు అయింది. ఆ జిల్లా పరిషత్తు చంపేసింది. ఒక్కొక్కసారి ఏమవుతుందంటె ఒక వైపున ఓవర్‌గ్రోత్ ఏదైతే ఉన్నదో అది బేసిక్‌గా వచ్చేసింది. తినేసింది. ఆ రకంగా అంచరియొక్క అవిశ్వాసానికి గురి అయినాము. సరే, నేను బయటికి వచ్చేశాను. ముఖ్యమంత్రిగారికి కొద్దిగా సమయము ఇచ్చి చాంట్లో ఏమి ఉన్నాయో దానిని మళ్లీ కొద్దిగా ఈ మంత్రి వర్గముముందు పెట్టమని ఏమి చెప్పాను చాటల్లో? పోనీ అవన్నీ మరచి పోదాము. ఇప్పుడైనా మనకు ఆర్థిక వనరులు బాగా ఉండాలి. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిగారు అలోచించమని కోరుతున్నాను. అసలు మన రిసోర్సస్‌ను తీసుకురావడానికి మన గవర్నమెంటులో డిపార్టుమెంటు ఒకటే. ఎవరికి వారు వసూలు చేయాలి. ఫారెస్టు వారిది ఫారెస్టువారు, ఇంకొకరిది వారు. అసలు దీనిమీద కంట్రోలు ప్లానింగు ఏది? రిసోర్సస్ ప్లాన్ ఏది? ఏ రకముగా మనము రిసోర్సస్ ఎక్కువ చేయగలుగుతాము? అందుకనే ఏ రివిన్యూబోర్డు అయితే కంట్రావర్సీలే పడిందో ఆ రివిన్యూబోర్డు, దాని నుంచి అడ్మినిస్ట్రేషన్ తీసిపారేయాలి. You call it a board of State Revenue వాళ్ళకు ఇవ్వండి. ఈ ల్యాండ్ రివిన్యూ, ఎక్సైజు రివిన్యూ, సేల్స్ టాక్సు, తరువాత ఫారెస్టుది వాళ్ళకు ఇవ్వండి, మోటారు వెహికల్స్‌ది వాళ్ళకు ఇవ్వండి; మేజర్ టాక్సస్ అవన్నీ వాళ్ళకు అప్పజెప్పండి. మీరు రివిన్యూస్ ప్లాన్ చేయండి, మాకు

ఇదిగో సెక్సటో ఫైవ్ ఇయర్స్‌లోనో, సెవన్ ఇయర్స్‌లోనో రివిమ్యూస్ ఈ విధంగా గ్రో కావాలి, ఈ సేవింగ్స్ ఈవిధంగా రావాలి, సిమూజేషన్‌లో మీరు ఎక్స్‌పర్ట్సుగా తయారుకండి You have a Board of experts. You call it a Board for State Revenues వెనుకరోజులలో అప్పుడు ట్రిబ్యూనల్ వాళ్ళు ఉన్నప్పుడు, ల్యాండ్ రివిన్యూ ఒకటవ మేజర్ ఐటం గనుక వాళ్లు రివిన్యూబోర్డు అన్నారు. ఇంసిడెంటల్‌గా ఏమైంది అంటే రివిన్యూ ఐటం పోయింది. అడ్మినిస్ట్రేషన్, పోస్టింగ్సు, ట్రాన్స్‌ఫర్స్, ఎస్టాబ్లిష్‌మెంట్, డిసిప్లనరి యాక్షన్ వీటిలోటి ఎ పెట్టినారు. ఎవరికూడా ఈ స్టేట్ రివిన్యూ ఎట్లా పెంచాలి. దానిని ఏ మార్గమున ఎక్కడనుంచి తీసుకురావాలి అనే ఆలోచనలేదు. స్టేట్ సర్వీసెస్ జీతాలు పెంచాలని వాళ్ళు అడుగుతువున్నారు. వాళ్ళు స్ట్రయిక్ చేస్తున్నారు ఒక మంత్రిగారు ఏమి చేశారు అంటే ఈ గామదోగులు, పాపము, వాళ్ళు ఏదో మొత్తుకొంటున్నారు. తెలంగాణాలో పన్నులు వసూలు చేస్తేనే జీతమువస్తుంది. ఆంధ్రలో పన్నులు వసూలుచేయక పోయినా జీతము వస్తుంది. ఇక్కడ డబ్బు వసూలు చేస్తేనే విడికి వస్తుంది. ఇక్కడ డబ్బు వసూలులేదు, స్ట్రయిక్ ఉన్నది, జీతమురాము. డి. ఎ. వస్తువ్వది. వాళ్లు మొత్తుకొంటున్నారు. మధ్యలో ఒక మంత్రిగారు, ఒక శాసనసభ్యుడు. వారిద్దరు ఎట్లా ఈ స్ట్రయిక్ చిల్చాలి, ఏవిధంగా చేస్తే అవుతుంది, ఏమి యంత్రం వేస్తే అవుతుంది అని పోయినారు, మాట్లాడినారు. వారు చాలా సానుభూతితో పరిశీలిస్తామని అన్నారు. మీరు సమ్మె విరమించుకొంటె చేస్తామని అన్నారు. ఈయన తెలివి తేటలు చూడండి, పెద్ద ఉత్తరము కూడా వ్రాశారు వారికి. సరే మంచిది కదా అని ఆ విధంగా ఒక ప్రకటన చేయమని వాళ్లువచ్చారు. ఇంకొక మంత్రి అంటారు, అసలు చేయవలసిన మంత్రి, ఆయన ఎవరు ఇవ్వడానికి అని. అంటే నిన్న రాత్రి వాళ్ళు సమ్మెను కొనసాగించాలని నిర్ణయము చేసుకొన్నారు, ఏమిటి ఇది నాకు అర్థం కాలేదు. ఎందుకు ఆ శాసనసభ్యుడిని ఉపయోగించుకోవాలి, ఎందుకు బహిరంగంగా పెట్టవకూడదు అని, నాకు ఒక కథ జ్ఞాపకము వచ్చింది. కొత్తగా కోడలు వచ్చింది. రోజూ బిచ్చగాడు అమ్మా బియ్యము పెట్టుమని ఒక అరగంట అరిస్తే గాని వచ్చిపెట్టేదికాదు అంతకుముందు. ఈ కొత్తగావచ్చిన కోడలు బిచ్చగాడు అడగగానే గుప్పెడుబియ్యము తీసుకొనివచ్చి పెట్టింది. అప్పుడు బిచ్చగాడు ఆ బియ్యము తీసుకొని ఆకోడలును ఆశీర్వదించాడు 'అమ్మా నీకు ఎక్కువ బిడ్డలు కలగనీ, మీరు చల్లగా బ్రతుకుదురుగాక' అని, ఆరోజులలో ఎక్కువమంది బిడ్డలు కావాలని కోరుకొనేవారు. ఆ బిచ్చగానికి అత్త ఎదురైంది. అప్పుడు ఆ బిచ్చగాడు అంటాడు ఆమెతో "అమ్మా నీకు ఎంతమంచి కోడలు దొరికింది, నేను అడిగిన వెంటనే గుప్పెడు బియ్యం పెట్టింది" అని, ఆమెను లక్ష్మి సరస్వతీ అని పొగిడాడు. అప్పుడు ఆ అత్త వెంటనే వాడిని ఇంటికి తీసుకువచ్చి కోడలును పిలిపించి కోడలుకు ఒక చెంపదెబ్బ కొట్టింది కొట్ట వీడి దగ్గరనుంచి ఈ బియ్యము లాగుకొనింది, లాగుకొని కోడలును తిడుతుంది—"దొంగముండా నీవు నిన్నగాక మొన్న వచ్చినావు, ఈ అధికారము నీకు ఎక్కడనుంచి వచ్చింది"

అని, వేసినా వేయకపోయినా అధికారం నాది; నీవు ఎవరతావు, నిన్నకామొన్న వచ్చావు అనుకున్నా, కాదన్నా—అనవలసింది నేను—అన్నదట. కథ నాకు జ్ఞాపకం వచ్చింది. ఈ తెలంగాణా మంత్రిగారు ప్రయత్నం చేశారు ఆయన బ్రతకాలికదా లేకపోతే వీరంతా ఆయన కొంపముంచేస్తారు. అందుచేత ఆయన తగదో చేశాడు. ఆ మంత్రి "ఆయన ఎవ్వరు చేయటానికి" అన్నాడు. ఈ విధముగా పోస్టే అసలు అడ్మినిస్ట్రేషను నడుస్తుందా? మళ్ళీ వారు సమ్మె చేస్తున్నారు అసలు మనం ఎందుకు వీటిలో చేయి పెట్టాలి? పదన్నా మంచి పోయటానికి చేయి పెట్టాలి. అది ఉద్యోగస్థులమీద వదలిపెడితే వారు చేస్తారు దా డైరక్ట్ కాంటాక్ట్—అన్నీ మనవద్దకు రావాలి, మార్కెట్ కమిటీలో నామినేషన్స్ నేను చేయాలి. పర్మిట్ నేను యివ్వాలి—యీ పద్ధతి మంచిది కాదు. నాకు బాగా జ్ఞాపకం. 1959 నుండి ఉన్నాను. వెల్లోడి క్రింద ఒక సివిల్ సర్వెంట్ క్రింద నేను పనిచేశాను. But I never fell unhappy I have worked under eminent people—Sri B. Ramakrishna Rao Sarjiva Reddy, Mr K. Brahmananda Reddy I rank him also is an eminent man. ఏదైనా పిటిషన్ వస్తే—దానికి మనం ఆర్డర్ వేయకూడదు ఎందుకంటే సెక్రటరీ మినిస్టర్ వేరు కాదు. Please examine and put up immediately within 24 hours. అని వ్రాయాలి. అతడు మెరిట్స్ అటు యిటు యిస్తారు: రికమెండేషన్స్ వ్రాస్తారు. మే ఎగ్రీ—బట్ ఎగ్రీడ్—అని మంత్రిగారు సంతకం పెట్టాలి. Supposing he disagrees with the Secretary. He should not say on that: 'I have disagreed with the Secretary, he has done like that.' Call the Secretary, sit with him discuss. Either the Minister must be convinced or the Secretary must be convinced. There is no difference between the Secretary and the Government. That is the basic rule in administration. హాస్పటల్‌లో ఆపరేషన్ అవుతుంది. ఇక్కడ దరఖాస్తు ఇవ్వగానే ఆపరేషన్ చేస్తే అని ఇస్తారు. ఏమి ఇది?

శ్రీ జి. వెంకటరెడ్డి:—కాగితం ఇచ్చినతర్వాత 24 గంటల లోపల పైల్ పుటప్ చేసి చేయాలిగాని—పైల్ వ్రాసిన తర్వాత ప్లీజ్ ఎగ్జామిన్, పుట్ అప్ ఇమీడియట్‌లీ—అని అన్న తర్వాతకూడ సంవత్సరాల తరబడి పైల్స్ పెట్టుకొంటే—ఇక ఎడ్మినిస్ట్రేషన్ ఎక్కడ ఉంది?

శ్రీ వి. బి. రాజు:—వెంకటరెడ్డిగారు యువకులు: కొత్తగా వచ్చారు నా దగ్గర తప్పులువుంటే నన్ను కట్ చెయ్యి; నన్ను పంపించు; కాని నా తప్పులు వెతకటంవల్ల నీవు ప్రజలకు ఏమి లాభం చేస్తావు? నేను వారిశ్చంద్రుడనని, పెద్దమనిషి అని చెప్పుకోవటంలేదు. If I do not commit mistakes, I am Tirupathi Venkateswara. He is Stona, he does not commit mistakes. But the difference between a wise man and an unwise man does not repeat mi takes. I may commit new mistakes. I am conscious of mistakes. You take in that spirit. These are leading to a dangerous situation.

I may say something about how things are being stayed and how administration is interfered with. ముఖ్యమంత్రిగారు—మేము

గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు చాలా దురదృష్టకరంగా ఎలక్ట్రిసిటీ విషయంలో, చరిత్రగ విషయాలలో తెలంగాణా పెనుబండి ఉన్నందువల్ల తెలంగాణాకు కష్టాలు ఇవ్వటం జరిగింది. ఎలక్ట్రిసిటీ ప్రోగ్రామాలకు ఇవ్వాలి అని జిల్లా పరిషత్‌లను లిస్టులు ఇవ్వమని అడిగితే, వారు ఫలానా గ్రామాలకు ఇవ్వాలని వాని-అవి రీజినల్ కమిటీ దగ్గరకు వస్తే, వారు ముఖ్యమంత్రి గవర్నమెంట్‌కు పంపిస్తే-by calling the Electricity Board Secretary" remove those villages and put A, B, C, villages." అని ఫోన్ చేస్తే ఎట్లా? మనము మంత్రి అయినా, చక్రపాణి పనికి అలవాటు అయితే ఎట్లా? This is not our work. I am making a serious allegation let it be enquired into. In one zilla parishad, there was a move for censure. ఒక ఎం. ఎల్. ఏను పాడు చేస్తే. అతడు మన వెంట ఉంటే లాభం లేదు. I said: 'No' This is development. Let us make a constructive approach. You strengthen the M. L. A. and develop him and keep him with you. He is a strength to you. But if this Government gives a benefit to a particular man to the extent of 'X' the succeeding politician comes and it will be 'X+1". When all of us have become victims of this procedure, than there is no democracy. ఎడ్మినిస్ట్రేషన్‌లో దయచేసి ఇంటర్ ఫియర్ కాకుండా ఉండండి.

This administration and society have to survive inspite of us. Otherwise this administration is going to collapse. మీరు ఇంత ఇంటర్ ఫియర్ అయితే ఎట్లా? నీవు ఎక్సైజ్ బకాయిలు అతడు నావాడని ఆపితే ఎట్లా? Can you rely upon your Secretary, can you rely upon the head of the department. ఒక వేళ వారు పొరపాటు చేస్తే వారి గొంతు కోయగలము సెక్రటరీ ధర్మం ఏమిటంటే—మంత్రి పొరపాటు ఆర్డర్ వేసినా వేయవచ్చును. ఎందుకంటే మనకు అనుభవం లేకపోవచ్చును. మనపైన పుల్స్ ఉన్నవి. It is the duty of the Secretary to point out to the Minister: "This order is wrong." Supposing that Minister says: "No, I won't abide your advice". It is the duty of the Secretary to take it to the Chief Minister. If the Chief Minister and the Secretary should differ, it is in the best interest of the Government to take it to the Cabinet. ఈ రకంగా మనకు ఓర్పు కావాలి. అంతేగాని, వాడు నీ వాడా, నా వాడా అనే ఆలోచన మంచిది కాదు. అటు కూర్చుంటే నేను బ్రహ్మానందరెడ్డి మనిషిని; ఇటు కూర్చుంటే నేను బ్రహ్మానందరెడ్డి విరోధిని. నేను రేపు మళ్లీ అటు కూర్చుంటానేమో, లేక ఆయన యిక్కడకు వస్తాడేమో. మీకు డబ్బు ఖర్చు పెట్టటం కూడా చేతకాదు. మనకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్సు డెవలప్‌మెంట్‌లో పబ్లిక్ హెల్తు డిపార్టుమెంట్‌కు 69-70 సంవత్సరంలో 8 కోట్ల 77 లక్షలు మనం బడ్జెట్‌లో ప్రొవైడ్ చేశాము. పబ్లిక్ హెల్తు డిపార్టుమెంట్‌లో డెవలప్ మెంట్‌లో ఖర్చు పెట్టినది రివైజ్డు ఎస్టిమేట్స్ 5.11 కోట్లు. ఒక పబ్లిక్ హెల్తులోనే డెవలప్ మెంట్‌లో 3 కోట్ల 66 లక్షలు సర్‌ప్లస్ కాబోతున్నది. ఎందుకంటె డిపార్టుమెంట్ వారు తాము ఖర్చు పెట్టలేమని అన్నారు. అట్లా ఇచ్చిన డబ్బు కూడ

పెద్దభాగం దేనికోసం ఇచ్చారు? For strengthening of basic health facilities at primary health centres, a provision has been made for Rs. 1.15 crores. ఇందులో ఒక కోటి 15 లక్షలు ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో మెడికల్ ఫెసిలిటీస్ డెవలప్ చేయటానికి ఇస్తే వీరు 7 లక్షలు ఖర్చు పెట్టారు. ఇది పోతే—రెండవవైపు పోలీసు ఖర్చు పెరిగిపోతున్నది; 68 కన్నా ఇప్పటికి పోలీసుకు 9 కోట్లు ఎక్కువ అయినది. మన రాష్ట్రం ఏర్పడినపుడు పోలీసుఖర్చు 4 కోట్ల 60 లక్షలు. ఇపుడు బడ్జెట్ ప్రపోజల్స్‌లో ఇందుకొరకు ఉన్నది 13 కోట్ల 51 లక్షలు. ఈ విధంగా వాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగిపోతున్నది. ఇది పోలీసు స్టేటా? నీవు వెల్‌ఫేర్ డిపార్టుమెంట్స్‌లో ఖర్చు పెట్టలేవు. నీవు గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుండి డబ్బు కావాలి అంటే — అసలు నీ దగ్గర ఖర్చుపెట్టే ఇమాజినేషన్ ఉన్నదా? డ్రయిప్ ఉన్నదా? Has your administration that power and drive? Have you made the administration responsible that if they don't spend they would be hanged? 'Hanged' means not physieal. Where is your hand? On the police or the administration? నాకు తెలుసు. ముఖ్యమంత్రిగారికి టైమ్ లేదు. It is a record. He sees every day on an average about 200 people. Can he have time? Why should you make people come to you and look to you? Where is your big army of 28 Ministers? What are they doing? Where is your big army of administration? Why not the Secretaries to Government and the Heads of departments give them interview. These are psychophants; these are political pairavikars, boot leggers all waiting at your doors. These are not the people So, there must be a respectable distance even between a wife and husband also. మీ దగ్గరకు ఎందుకు రావాలి? మీ దగ్గరకు వచ్చే వారందరూ కూడ—

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—వారు ముఖ్యమంత్రిగారి ఇంటికి వెళ్లే వారందరూ కూడ బూట్ లెగ్గర్స్ అని అంటున్నారు. వారు కూడ ఒకానొకప్పుడు ముఖ్యమంత్రిగారి ఇంటి చుట్టూ తిరిగినటువంటివారే. వారు కూడ బూట్ లెగ్గర్స్‌లోకి వస్తారా?

Sri V. B. Raju :—I am sorry, Sir. I never said about that. I withdraw if I said. I never meant that. I withdraw it, if it meant that. My spirit is not that.

శ్రీ కె. ప్రభాకరరావు :— చీఫ్ మినిస్టర్ యింటికి వెళ్ళేవారంతా బూట్ లెగ్గర్స్ అని అంటున్నారు. ఒకానొకప్పుడు వారు కూడా కొన్నాళ్ళు చీఫ్ మినిస్టర్ యింటి చుట్టూ తిరిగినవారే. వారు కూడ బూట్ లెగ్గర్స్‌లోకి వస్తారు.

Sri V. B Raju :— What I wanted to make out was that the Chief Minister was overpowered. The Chief Minister has no time. I never meant anything beyond that. I am very sorry if it is understood in some other way by the members. ఆ ప్రవాహంలో వచ్చి వుంటుంది. అడ్మినిస్ట్రేషన్ మార్పులలో నేను ఒకటి చెపుతున్నాను. ఆర్థిక మంత్రిగారితో కూడ, ఒక సాంప్రదాయం ఏర్పడ్డది మనకు.

ఒక గౌరవ సభ్యుడు :—వి. బి. రాజుగారు ఎలక్ట్రిఫికేషన్ కొరకు చెప్పారు కాబినెట్ యొక్క మంత్రిగాని, ప్రభుత్వం గాని జిల్లా పరిషత్ గురించి ప్రకారంగా అలాట్ మెంట్ చేయాలని నిర్ణయం తరువాత, ఎన్ని జిల్లా పరిషత్‌లు, తమకు సంబంధించిన సమితి అధ్యక్షులు, ఎమ్. ఎల్. ఏ స్ ను గాని కన్సల్ట్ చేసి వాళ్లు లిస్టు పంపారు. చయచేసి చెపుతారా !

(శ్రీ వి. బి. రాజు :—సమయం లేదు. రీజనల్ కమిటీలో మాట్లాడుదాము. ఇప్పుడు ఎన్ని రాజకీయాలు ఉదయించాడి, పైట వాతావరణం ఏమైనా ఉండనీయండి. మనమీద ఒక ధర్మం యున్నది. ఈ దేశంలో వచ్చే అలజడులు అన్ని అసంతృప్తి వల్ల వస్తున్నాయి. రాజకీయ అసంతృప్తి అనండి, ఆర్థిక అసంతృప్తి అనండి. ఇక్కడ డిస్‌పారిటీస్ ఉన్నాయని ఒప్పుకున్నాము. కోస్టల్ ఏరియా రాయలసీమకు డిస్‌పారిటీ యున్నది. ఆ రెండు ఏరియాస్ తెలంగాణ మధ్య డిస్‌పారిటీ యున్నదని ఒప్పుకున్నాము. ఆ డిస్‌పారిటీస్ తీసివేయడం కోసం ఏదైనా టైమ్ లిమిట్ పెడదాము. 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు ఆ డిస్‌పారిటీస్ తీసివేయడానికి టైమ్ పెడదాము. 31 మార్చి 1969 నాటికి ఒక్క రూరల్ ఎలక్ట్రిఫికేషన్ తీసుకుందాము. అక్కడ 28.1 పర్సంట్ విలేజెస్ అయితే యిక్కడ 17.4 పర్సంట్ అయింది. Development is two ways : One is vertical development and the other is horizontal development. వర్టికల్ డెవలప్‌మెంట్ ఏమిటి ? నా పరిస్థితి క్రిందటి సంవత్సరం కన్న ఎంత బాగుందో నేను ఆలోచించుకుంటాను. నేను వృద్ధి పొందానా, లేదా ? అని. హారిజంటల్ డెవలప్‌మెంట్ ఏమిటంటే నా ప్రక్క యింటివాడికన్న నేను ఎంత బాగుపడ్డాను. వారికన్న తక్కువ ఉన్నాను గదా? ఎంత దూరం వాడికి నాకు మధ్య తారతమ్యం తగ్గింది అని. తెలంగాణాలో 15 సంవత్సరాల ఉన్న పరిస్థితి కన్న చాల మెరుగు పరిస్థితి వచ్చినది. అందులో ఏమి అభ్యంతరం లేదు. నిజాం పరిపాలన క్రింద ఉన్న పరిస్థితి కంటె మెరుగు వచ్చింది. కాని తక్కిన ప్రాంతాలతో పోల్చుకొన్నప్పుడు ఎడం ఎక్కువ అవుతున్నది. మన దేశం కూడ యిట్లాగే యున్నది. బ్రిటిష్‌వారిక్రింద ఉన్నప్పుడు కన్న యిప్పుడు బాగు పడ్డాము. కాని యితర దేశాలతో పోల్చుకున్నప్పుడు, అమెరికాతో పోల్చుకున్నప్పుడు వారు యింకా ఎక్కువ దూరం పోయినారు. ఈ గాప్ పెరుగుతున్నది. ఇరిగేషన్ సంగతి, వాటర్ సంగతి చూడండి. ఆంధ్ర ఏరియా 48.9 ఉంది. రాయలసీమ 20.2 ఉంది. తెలంగాణాలో కొద్దిగా మెరుగుగా ఉన్నది. 21.3 ఉన్నది. ఈ గాప్ పూడాలి. మెరక తగ్గితే పల్లం పూడుతుంది. అడ్వాన్స్‌డ్‌గా కొన్ని రంగాలలో ఒక ఏరియా ముందుకు పోయినప్పుడు దానిని కొద్దిగా అరికట్టి యిక్కడ కాస్త ఎక్కువ శ్రద్ధ చేయాలి. దానికోసం ప్రయత్నం ఏమిటి ? మా యొక్క సహకారం ఏమి కోరుతారు ? ఎడ్యుకేషన్ యింత అభివృద్ధి అయింది. స్కూల్ గోయింగ్ చిల్డ్రన్స్ అయితే ఒక్కటే చూడమని చెపుతున్నాను. ఎడ్యుకేషన్‌లో చాల వెనకపడ్డ ఏరియా. ఆంధ్ర ఏరియాలో enrolment of primary school children between 6 and 11 years of age-89.5 ఆకాంక్ష ఉన్నది, పంపిస్తున్నాను, పంపించగలుగుతున్నారు. తెలిం

గాణలో 54.5 ఉన్నది. ఇది ఎంత తక్కువ యున్నది. కు ఎగర్స్ 66-67 వి. All India average of enrolment of school-going children between 6 and 11 years of age is 78 %. తెలంగాణలో 54.5 ఉన్నది. ఎడ్యుకేషన్ మంత్రిగారు ఈ గాప్‌ను ఎట్లా పూర్తి చేయగలుగుతారు? అందుకనే ప్లానింగ్ కమిటీ పెట్టారు. డెవలప్‌మెంటు కమిటీ పెట్టారు. మినిస్టీరియల్ కమిటీ పెట్టారు. ప్లానింగ్ కమిషన్ మెంబర్ కూడ వస్తున్నారు. అసెంబ్లీ ముందర చెప్పండి. ఈ తారతమ్యం పోవడానికి యిన్ని సంవత్సరాలు పడుతుంది. 10 సంవత్సరాలా, 12 సంవత్సరాలా? రాజకీయాలు ప్రక్కన పెట్టి మాట్లాడుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ సమగ్రంగా ఉండనుకుంటూ. వీళ్లందరు కలిసిమెలిసి ఉంటారని అనుకుంటూనే మాట్లాడండి. మీకేమి భయం ఉన్నది. రేపు దిగిపోతుందేమో, ఎల్లుండి దిగిపోతుందేమో, యిది యింకా నిలుస్తుందా? రాజు, రామచంద్రారెడ్డి కూడ ఒపీనియన్ పోల్ ఉంటే ఉంటుందా? వీళ్ళు సెపరేటిస్టు అయిపోయినారా....

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అయిపోయినారా అని మీరే క్వశ్చన్ చేశారు, దానికి మీరే జవాబు చెప్పండి.

(శ్రీ వి. బి. రాజు :—ఆ విషయం అంతా గవర్నర్ అడ్రస్ మీదనే చెప్పాను. అవి ఏవో ఉన్నాయి. (Interruption) వాటి సంగతి ఉండనీయండి. ఈ రీజినల్ గాప్స్ పోవాలి. ముఖ్యమంత్రిగారిని నేను సవినయంగా ప్రార్థిస్తున్నాను. Make an actually inspiring. If you want to call it a law and order problem, the respect I have got for Sri Brahmanada Reddy's intellegience and assimilation of things. వారు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ అంటే నేను ఎట్లా అనుకొనేది చెప్పండి.

(శ్రీ జి. లచ్చన్న :—డిస్‌పారిటీ అనేది జోనల్ బేస్ మీదనే ఉండాలని రాజుగారి ఉద్దేశ్యమా? డిస్ట్రిక్ట్‌వైజ్ వస్తే న్యాయం జరుగుతుందని ఉద్దేశ్యమా?

(శ్రీ వి. బి. రాజు :—నా అభిప్రాయంలో బౌన్ లేదు. నా దృష్టిలో ఏమీ లేదు. ఎక్కడ మానవులుంటే వాళ్ళు. I have no rigid barriers in my view. It is only a term which we are using for convenience. మన కన్‌వీనియన్స్ కోసం రాయలసీమ, తెలంగాణ అని ఉపయోగిస్తున్నాము. వారు నాకన్నా ఇంకా ఎక్కువ ముందుకు పోవలసి యుండె, It is not only regional disparity.

(శ్రీ జి. లచ్చన్న :—డిస్ట్రిక్ట్ వైజ్ డిస్‌పారిటీస్‌ను కాల్‌క్యులేట్ చేయడం వల్ల ఎక్కువ న్యాయం ప్రజలకు కలుగుతుందని అంగీకరిస్తారా?

(శ్రీ వి. బి. రాజు :—తప్పకుండా. Districtwise disparity యే కాదు, విలేజ్‌వైజ్ డిస్‌పారిటి కాదు. అక్కడితో ఆగదు. చివరకు స్వతంత్ర పార్టీ గాని, యు. డి. ఎఫ్. గాని, టి. ఎఫ్. గాని ఎవరైనా గాని క్లాస్ డిస్‌పారిటీ పోనిది మన సమాజం ఉండదు. రీజినల్ డిస్‌పారిటీ అనేది—It is a a very small matter. బ్రహ్మానందరెడ్డిగారు చాల చులకనగా, మామూలుగా

చేయగలిగే విషయం. Ultimately we are going to face a big problem on class disparities. అదిమనముందరయున్నది. అది ఎట్లా పరిష్కరించగలుగుతారో చెప్పలేము. శ్రీకాకుళంజిల్లాలో వెనకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విషయంలో శ్రద్ధ ఉండవలసిన అవసరం ఉన్నది. శ్రీకాకుళంలో కాకేసు కనుక మెడక్‌లో కాలేదు. శ్రీకాకుళం అయినతరువాత మెడక్‌లో అవుతుంది అంటే ఎట్లా? ప్రత్యక్షంగా కళ్లముందర ఒక సమస్య ఉన్నప్పుడు దానిని అధిగమించి తరువాత దీనిని తీసుకోవాలి. సిద్ధాంతరీత్యా తప్పకుండా ఒప్పుకున్నాము.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—గత నాలుగైదు రోజుల చర్చలలో చాల మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. మంచి మంచి సలహాలు యిచ్చారు. ఆఖరున రాజుగారు మాట్లాడుతారు, చాల మంచి సలహాలు వస్తాయని నేను ఆశించాను. ఇందులో మామూలుగా విన్నదానికంటె క్రొత్తగా నాకేమీ వినబడ లేదు. బడ్జెట్ ప్రతిపాదనలు ఏ విధంగా ఉన్నాయో చూసి వాటిపై సలహాలు వస్తాయి అనుకొంటే అటువంటిది ఏమీ రాలేదు బొంబాయి కాంగ్రెసుకు ఆయన వెళ్లారు, నేను వెళ్లాను. భావాలలో ఎవరికి ఏమీ లేదు. ఈ నాడు దేశంలో ఉండే పరిస్థితులు అందరికి తెలిసినవే. ఆ పరిస్థితులను అధిగమించి ఎవరు చెప్పినా, ప్రైవేట్ పాంట్ వారికి ఏ విధంగా ప్రజాస్వామ్యయుత రాజ్యాన్ని సృష్టించాలని మేము కూడా కృషి చేస్తున్న విషయాన్ని, అందుకు అనుకొన్న విధంగానే ఈబడ్జెట్‌లో ఉండే ప్రతిపాదనలు వారుగమనించిఉంటే బాగాఉండేది. సోషలిజమని, యింకొక యిజమని మాటలు చెప్పిందుపలన, బడ్జెట్‌లో అటు వంటి ప్రతిపాదనలు లేవని ఎవరయినా అనుకుంటే అది పొరబాటు. సామ్యవాదమని, లేదా యింకా కొన్ని మాటలు చెప్పినందువలన ఎవరయినా తృప్తి పడదలచుకుంటే ఎవరయినాసరే పెద్దగా చెప్పవచ్చు. ఆచరణలో చేసి చూపించాలని మా ఉద్దేశం. ఈ బడ్జెట్‌లో ఎన్ని విషయాలు యిమడ్చడం జరిగిందో మరొకసారి చూడండి. మన ఆర్థిక పరిస్థితిని, యథార్థ విషయాలను దృష్టిలో పెట్టుకుని గౌరవసభ్యులు చేసే సూచనలను, సలహాలను దృష్టిలోకి తీసుకుని, అవసరమైన మార్పులు తేవాలని నేను ఆశించాను. ఇవాళ మనం దేశంలోని యితర ప్రాంతాలకంటె అనేక విషయాలలో ముందుకుపోయే విధంగా ప్రయత్నించాలనే అశకూడా వున్నది. అందుకు కావలసిన వనరులు కల్పించాలని, మన తరువాత తరానికి అవసరమైన అవకాశాలను కల్పించగలమనే ఆశ నాకు వున్నది. పెద్ద ఎత్తున వ్యవసాయానికి సంబంధించి, విద్యకు సంబంధించి, వెనుక బడివున్న ప్రాంతాలలోను, నదులువున్న ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి ఎక్కువగా సరఫరా చేయించాలని మేము కూడా అనుకుంటున్నాం. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని, మన ఆర్థిక వనరులను కూడా దృష్టిలో వుంచుకోకుండా మాట్లాడడం వలన లాభంలేదు. మనం సమకూర్చుకోవలసిన వనరులనుగురించి కూడా ఆలోచించుకోవాలి. కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చే వనరులను సేకరించుకోవాలి. లేదా, యీనాడు నేషనలైజ్ అయిన బ్యాంకులనుంచి వచ్చే ఆదాయాన్ని — ఏ విధంగా మనకు వుండే ఆర్థిక వనరుల వాస్తవాన్ని దృష్టిలో వుంచుకుని, పెద్ద

మార్పులు తేవాలి? అనే వుద్దేశంతోనే యీ బడ్జెట్‌లో ప్రతిపాదనలు జరిగాయి. ఈనాడు వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టాలని మేము చెప్పడం తప్పంటారా? లేదా కొండజాతివారికి వచ్చే నాలుగు సంవత్సరాలలో పదికోట్ల రూపాయిలు ఖర్చుపెట్టాలనీ, ఇప్పుడు రెండు కోట్లు యిస్తున్నామనీ అనడం తప్పు అంటారా? అది సామ్యవాదం కాదా? హరిజనులకు యింపకుముందు యిచ్చే 40 కోట్లను 45 కోట్లు యీ సంవత్సరం చేయడం ఏ గణకు తీసుకువెళ్ళడం? స్లమ్ క్లియరెన్స్ కొరకు మొట్టమొదటగా, యీ సంవత్సరం మునిసిపాలిటీస్‌కు 27 లక్షలు బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదా?

అలాగే పోయిన సంవత్సరానికి, యీ సంవత్సరానికి డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ఎంత ఎక్కువ కేటాయించామో ఒక్కసారి చూడండి. అలాగే లాండ్ రిఫార్మ్స్ అమలుజరపడంలేదనే వాదన వింటున్నాం. అభూముల కొరకు 50 లక్షల ప్రొవిజన్ వున్నది. బంజరుభూములను పంపకం చేస్తున్న విషయం వాస్తవంకాదా? 27 లక్షల ఎకరాలభూమి వారికి మనం పంచి పెట్టలేదా? ఇదేకాదు, యివన్నీ మన ఆర్థిక గణకులను దృష్టిలో పెట్టుకుని మనం చేస్తున్నంటూ వెడుతున్నాం. నిన్న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రవేశపెట్టారు. మనకు యింకా అనుకూలంగా కొంత వస్తుందనుకుంటున్నాం. సభ్యులను యథార్థ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, సరియైన దృష్టితో ఆలోచించి, అర్థం చేసుకోవలసినదిగా వినయపూర్వకంగా కోరుతున్నాను, నాలుగవ ప్రణాళిక తుది స్వరూపాన్నిగురించి కూడా బడ్జెట్ స్పీచ్‌లో నేను చెప్పాను. 49 కోట్లు యిస్తున్నామని కేంద్రప్రభుత్వం చెబితే—మన రాష్ట్రంలో పరిస్థితులు మెరుగు కావడానికి, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావడానికి, ఈ సమస్యలనన్నింటినీ ఎదుర్కొనడానికి 830 కోట్ల ప్రణాళిక కావాలని, వారు చెప్పినదానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనాటికీ ఒప్పుకోలేదు. వారు గత సంవత్సరం 43 కోట్లు ఇచ్చినా, మనం అనుకున్న ప్రకారంగా 83 కోట్ల ప్రణాళిక మనం అమలుజరుపుకున్నాం. ఈ సంవత్సరంకూడా అదేవిధంగా అమలుజరుపుకుంటాము, కేంద్రప్రభుత్వం కూడా తప్పకుండా సహకరిస్తుందని ఆశిస్తున్నాము. వారు యిప్పటికి సహాయం బాగానేచేశారు. పెద్ద ఎత్తున వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అనుకున్నప్పుడు దాని ప్రభావం మన ఆర్థిక పరిస్థితిమీద ఏ విధంగా వుంటుందో గౌరవనీయులైన సభ్యులందరికీ తెలుసు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, మన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుని, అవసరమైన సవరింపులు చేసుకుంటూ ముందుకు పోవాలని అనుకుంటున్నాం. ఈ సంవత్సరం మనం 83 కోట్ల ప్రణాళిక పెట్టుకున్నాం. గత సంవత్సరంవలెనే కేంద్ర ప్రభుత్వంయొక్క సహకారం, సహాయం యీ సంవత్సరం కూడా వుంటాయని ఆశిస్తున్నాము. ఫిఫ్త్ ఫినాన్స్ కమిషన్ వస్తుందని, దానివలన యీ యిబ్బందులు, యీ గ్యాప్ తొలగడానికి అవకాశముంటుందని ఆశిస్తున్నాము. 339 కోట్లు డివాల్యూషన్ ఆఫ్ టాక్సెస్ వలన, మొత్తం (గ్రాంట్స్ అండర్ ఆర్టికల్ 275 (1) కలుపుకుని) వచ్చాయి.

ఇంకా ఎక్స్‌పెండిచర్ డిసైడ్ చెయ్యలేదు. దానివలన పదికోట్లు వస్తుందనుకుంటున్నాము. రాజుగారు చెప్పారు—అప్పటి పరిస్థితినిబట్టి అట్లా తెచ్చాము. మన ఆర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకుని కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పడంకూడా జరిగినది. వాటిన్నింటినీ షెడ్యూల్ చేసుకపోతే మన ఆర్థిక స్థితి ఖరీంచలేదు, కేంద్ర ప్రభుత్వానికి తప్పకుండా రీషెడ్యూల్ చేయమని చెప్పాము. అదికూడా త్వరలోనే పర్చాటు అవుతుందని మనవిజేస్తున్నాను. ఆ విధంగా రీషెడ్యూల్ చేస్తే యీనాడు ఎక్సయిజ్ డ్యూటీనుంచి వచ్చే మన వాటా డిసైడ్ చేస్తే, యితరత్రా అదనంగా కొంతవస్తే యీ గాప్ కొంత తగ్గుతుందని అనుకుంటున్నాము. వీటిని తగ్గించడానికి వీలులేదని కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నాము. నా బడ్జెట్ స్పీచ్‌లో నేను ఇంకొక విషయంకూడా చెప్పాను. రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పదేపదే ఒక విషయాన్ని చెబుతున్నది. దేశంలోవుండే ఆదాయాన్ని చూడండి; అభివృద్ధి అయిన ప్రాంతాల ఆదాయాన్ని చూడండి; వెనుకబడిన ప్రాంతాల పరిస్థితిని చూడండి; వాటినికూడా ఆ స్థాయికి తేవడానికి ప్రయత్నించకపోయినట్లయితే ప్లేస్లేదు అని చెబుతున్నాము. మనం తప్పకుండా అందుకు ప్రయత్నించవలసిన అవసరమున్నదని పదేపదే చెబుతున్నాము. మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఏమిచెప్పినా మేము యీ విధంగానే పోతాం అని చెప్పినట్లుగా ఒక మిత్రులు చెప్పారు. మద్రాసు ప్రభుత్వంవారు యీనాడు చెప్పారు; మన రాష్ట్ర ప్రభుత్వం యీ విషయమై ఎప్పటినుండో కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నారని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆచరణలో కృషి చేసుకుంటూ వెడుతున్నారని నేను గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, మన వ్యవసాయ రంగములో యీ సంవత్సరం కొన్ని ఇబ్బందులవలన, కొంత ప్రొడక్షన్ దెబ్బతిన్నదని నేను యథార్థాన్ని చెప్పాను. మూడుసార్లు సైక్లోన్ రావడంవలన—ఎప్పుడూ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా సైక్లోన్స్ రావడంవలన, విపరీతమైన నష్టం వచ్చింది. ఎంతో బాధలకు గురియైనారు, కొన్ని వేల కోట్ల నష్టం జరిగింది. ఇళ్ళు పడిపోయినవి; అరటి, కొబ్బరి మొదలైన తోటలన్నీ పాడైపోయినవి. వీటన్నింటినీ రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికిచెప్పి, సకాలంలో సహాయం అందించినది. దాదాపు 88 కోట్ల రూపాయిలు యీ సంవత్సరం సైక్లోన్ రిలీఫ్ క్రింద యివ్వడం జరిగింది. దానినంతా ఆయా ప్రాంతాలలో ఖర్చుపెట్టడం జరిగింది. కేంద్రప్రభుత్వం మన రాష్ట్రం విషయంలో తక్కిన రాష్ట్రాలకువలెగాకుండా, చిన్నచూపు చూసినా రనడం సరికాదు. తప్పకుండా సహాయం చేశారు. వారికి మా కృతజ్ఞత.

శ్రీ జి. లచ్చన్న :—కంపారిటివ్ స్టేట్‌మెంట్ యివ్వండి.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అదికూడా ఇస్తాను. ఏమైనా, యీనాడు మన ఆర్థిక వనరులను దృష్టిలో వుంచుకుని, కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పి, ప్రత్యేక సహాయం చేయవలసినదిగా కోరడం జరిగింది మన ఆర్థిక వనరులను కూడా అభివృద్ధి చేసుకొనడానికి ప్రయత్నించవలసి వున్నది. ఈ విషయాలను క్లియర్‌గా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. ఏదో తొందరపడి చేయాలని

కాదు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగాను, అన్ని విషయాలను దృష్టిలో వుంచుకుని, దూరదృష్టితో చేయాలని మన అవసరాలను దృష్టిలో పుంచుకుని చూసినట్లయితే కొత్త పన్నులు వేయక తప్పదని కూడా చెప్పాను. అభివృద్ధి కార్యక్రమాలను మనం సాధించుకొనవలయునని అనుకున్నప్పుడు పన్నులకూడా కొంత వేయవలసిన అవసరం ఏర్పడుతుంది. పన్నులు వేయడానికి భయపడడం లేదు; కాని ఎందుకు వేస్తున్నాము; ఎందుకు వెయ్యాలి; మనం చేయదలచుకున్న పనులు ఏమిటి? మన అవసరాలు ఏమిటి? అందులోనూ మన తక్షణ అవసరాలేమిటి? ఈ విషయాలన్నీ కూడా మనం పుణ్ణంగా దృష్టిలో వుంచుకొనవలసిన అవసరమున్నదని నేను ప్రత్యేకంగా గౌరవసభ్యులకు వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. రాయలసీమ డెవలపుమెంటుబోర్డు వేయడం, వారుప్రత్యేకంగా రాయలసీమ అభివృద్ధినిగురించి ఆలోచించడం జరుగుతున్నది. రాయలసీమలో డెవలప్‌మెంట్‌బోర్డు పెట్టారు కాబట్టి ఇతరప్రాంతాలలోకూడా పెట్టాలనే వాదన ఒకటివింటున్నాము. గౌరవసభ్యులకు తెలియనిదిగాదు, రాయలసీమ ప్రత్యేకత గురించి యిక్కడ పదే పదే వచ్చింది. ఎప్పుడైనా కరువువచ్చే ప్రాంతాలకూ రాయలసీమకూ చాలా వ్యత్యాసం ఉన్నది. రాయలసీమ కరువులకు ఒక చరిత్రఉన్నది. నాలుగైదు సంవత్సరాలకు ఒకసారిమాత్రం పంటవచ్చే పరిస్థితులలో అక్కడ ఏదైనా ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు అక్కడి సభ్యులను సమాలోచనచేసి చేయాలి. నామకార్థంగా బోర్డుయిచ్చారు, స్టాట్యూటరీ పవర్స్‌యివ్వలేదు, నిధులుయివ్వలేదనే వాదనకూడా వస్తోంది. స్టాట్యూటరీబోర్డు అయినా, కాకపోయినా రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డువారుకూర్చుని, సబ్‌కమిటీలుగాకూడ ఫారమయి, ప్రతిజిల్లాకూవెళ్ళి సంప్రదింపులుచేసి ఒక సమగ్రమైన రిపోర్టు తయారుచేస్తున్నారు. నాలుగవ పంచవర్షప్రణాళికలో 150 కోట్లు కావాలంటున్నారు. రాయలసీమలోని బాధలన్నీ పోవాలంటే దాదాపు ఐదారువందల కోట్ల రూపాయలు కావాలని యిక్కడ అందరికీతెలుసు. కాని వుండే ఆర్థిక వనరులను దృష్టిలోపెట్టుకొని చేయవలసివుంటుంది. రాష్ట్ర ఆర్థికవనరులేకాకుండా, నేషనలైజుడు బ్యాంకుల నుంచి యితరసంస్థలనుంచి వనరులకోసం చూస్తున్నారు. ఆవిధంగా ముందుకు పోవలసివుంటుంది.

(శ్రీ) పి. సుబ్బయ్య: —రాయలసీమ డెవలప్‌మెంటుబోర్డు రిపోర్టురావడమే కానీ ఆర్డినరీ అలాట్‌మెంటు కాక, ఎడిషనల్‌గా ఎడ్‌హాక్ బేసిక్‌మీదకాని, వాంచూకమిటీ రిపోర్టుప్రకారం 10-15 పర్సంటు యిచ్చేపద్ధతిగానీ లేకపోతే ప్రత్యేకమైన దృష్టితో ఎలాట్‌మెంట్ లేదుకదా, రిపోర్టుచూచి సంతోషపడమంటారా?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి: —అధికారు, మాఉద్దేశం. వారుకూడా యథార్థాన్ని దృష్టిలోపెట్టుకొని చెప్పాలని అనుకుంటున్నాను. ఈనాడువున్న వనరులు దృష్టిలోలేకుండా కావాలన్న ఆర్థికవనరులన్నీ కలిగించగలుగుతామా?

కాని, యితర సంవత్సరాలకూ ఈనాటి బడ్జట్‌కూ ప్రత్యేకత ఉన్నదా లేదా? మన ఆర్థికవ్యవస్థ వ్యవసాయంపై అధారపడివున్నమాట వాస్తవం. రాష్ట్రాన్ని త్వరగా యిండస్ట్రీయలైజ్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం ప్రభుత్వానికికూడా ఉన్నది. యిండస్ట్రీయలిస్టులను ఎట్రాక్ట్ చేయడానికి ఎన్నో రాయితీలు యిచ్చాము. అక్కడక్కడ వస్తున్నారు. కాని, అనుకొన్నంతగా ముందుకు పోవడంలేదు. కేంద్రప్రభుత్వంనుంచి మనకు రావలసిన సెంట్రలు సెక్టార్ యిండస్ట్రీలుకూడా మనకురావడంలేదని కేంద్రప్రభుత్వానికి చెప్పవలసివుంది. జింక్ స్మెల్టరు ప్లాంటు, కేబిల్ ఫ్యాక్టరీ రాయగుండంలో కోల్ బేస్డ్ ఫర్టిలైజరు ఫ్యాక్టరీ మనరాష్ట్రంలో పెట్టడానికి ఒప్పుకొన్నారు. ఇవియిచ్చినా, మనకు రావలసినవాటా మనకురాలేదు. ఈఅన్యాయం ఎప్పటికైనా కేంద్రప్రభుత్వం తొలగించాలని మనప్రభుత్వంయొక్క ఉద్దేశం. మనరాష్ట్రంలో మూడుప్రాంతాలలోకూడా యింకా షుగరుఫ్యాక్టరీలు పెట్టాలని కేంద్రప్రభుత్వానికి రిక్వెస్టు చేయడంజరిగింది. పెద్ద పెద్ద పరిశ్రమలు కేవలం ఒకటి రెండు చోట్లనే వుండడం మంచిదికాదు, యితరప్రాంతాలపకూడా విస్తరింపచేయాలనేవాదన కూడా వింటున్నాము. పెద్ద పెద్ద పరిశ్రమలు పెట్టాలంటే యిండస్ట్రీయల్ కాంప్లెక్సు లేనిది అక్కడకు పొమ్మనలేపోరు. అందువల్ల ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారు కొన్ని కొన్ని ప్రోగ్రామ్సు తయారుచేస్తున్నారు. ఇతర ప్రాంతాలలో ఇండస్ట్రీయల్ కాంప్లెక్సు డెవలప్ చేస్తేగాని, బేస్ డెవలపుచేస్తేగాని ఎట్రాక్టు చేయడానికిలేదు. దానికోసం ప్రత్యేకమైన పథకాలువేసి ప్రయత్నంచేస్తున్నారు. అగ్నిగుండాలలోవుండే కాపర్, రామాలకోట, వజ్రకరూర్—కడపలోఉండే యాజ్బెస్టాస్ యివన్నీ కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున చేస్తామని చెప్పారు. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుగురించి కొంత క్రిటిసిజం వస్తోంది. ఏమైనా కొద్దికాలంలోనే ఎన్నిట్రాక్టర్సు ఎక్స్‌పోర్టు చేశారో, ఎన్ని రిగ్సు ఎక్స్‌పోర్టు చేశారో, ఏమి ఏమి పనిచేస్తున్నారనే విషయమైకూడా గౌరవసభ్యులకు యిచ్చాము. ఇబ్బందులున్నమాటవాస్తవం. రేట్సు పెరిగినందువల్ల రైతులకు భారమవుతుందనే వాదన వింటున్నాము. యాక్సువల్స్ దృష్టిలో పెట్టుకొని రేట్స్ ఫిక్సుచేయడం జరుగుతూనుంటుంది. ఇది ముందు ప్రభుత్వస్థాయిలో పున్నప్పుడు సబ్సిడీయిచ్చేవారు. మనదేశంలో తయారయ్యే రిగ్సుకాక, యితరదేశాలనుంచికూడా తెస్తున్నాము. ఈనాడు మంచినీటికి యిబ్బందిపడే ప్రాంతాలలో ఈరిగ్సువల్ల ఎంతోపని జరుగుతోంది. రిక్లమేషను కోసం బుల్‌డోజర్సు పనిచేస్తున్నాయి. సబుసాయిల్ వాటర్ కోసం ప్రతి జిల్లాలోకూడా జియొలాజికల్ సర్వే చేయించాలి. వెనుకబడ్డప్రాంతాలలో కొన్నిజిల్లాలలో అప్పుడే సర్వేకూడా సమాప్తమవుతోంది. అనంతపురంజిల్లా, చిత్తూరుజిల్లా, మహబూబునగర్ జిల్లా—సర్వే జరుగుతున్నది. ఇంకా పెద్దెత్తున చేయడానికి మాఉద్దేశంకూడా. దానికికూడా పథకాలు రూపొందించి చేస్తున్నాము. ఇరిగేషనువిషయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఈసంవత్సరం ఎడమకాలవక్రింద 78 మైళ్ళవరకూ, కుడికాలవక్రింద 56 మైళ్ళ వరకూ నీరువదలడం జరిగింది. గతసంవత్సరం పదికొట్లుకాక ఈసంవత్సరం

కూడా పదికోట్లు కేటాయించడం జరిగింది. పోచంపాడు ప్రాజెక్టుకు గతంలో ఒక కోటితో పాటు మరో కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈసంవత్సరంకూడా 6 కోట్లు కేటాయించడం జరిగింది. కేంద్రప్రభుత్వంనుంచికూడా యింకావస్తుందని ఆశిస్తున్నాము. ఫైనాన్స్ కమీషను రిపోర్టుప్రకారం కేంద్రప్రభుత్వంనుండి రావలసినది వస్తే దానికి యివ్వాలనే మాఉద్దేశం. నాగార్జునసాగరు ఎడమకాలవక్రింద రెండున్నరలక్షల ఎకరాలకు నీరిస్తే కుడికాలవక్రింద ఐదున్నరలక్షల ఎకరాలకు నీరిచ్చారని కొందరుసభ్యులుచెప్పారు అది పక్షపాతంకాదు. ఎడమకాలవ క్రింద లోకలైజేషను విధానంవేరు, కుడకాలవ క్రింద లోకలైజేషను విధానం వేరు. ఎడమకాలవ క్రింద అంతా వెట్, కుడికాలవ క్రింద 1/3 వెట్, 2/3 డ్రై ఉన్నది. క్రిందటి సంవత్సరం ఎడమకాలవకు ఎక్కువ కేటాయించడం జరిగింది. తెలంగాణా ప్రాంతానికి రావలసిన నీరు ఏపరిస్థితులలోకూడా యీ ప్రభుత్వము తగ్గించదని నేను మనవిచేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టుకు వరల్డు బ్యాంకు సహాయం గురించి యీవేళ ఉదయమే చెప్పారు. అది మనం అడిగింది కాదు, కేంద్రప్రభుత్వం నుంచి వచ్చి చూచారు. వారు ఆ ప్రాజెక్టుకు లోను యిస్తే సంతోషమే. లేకపోతే మనమే యీ బాధ్యత తీసుకొని నాలుగవ ప్రణాళికాకాలానికి చేయాలని చూస్తున్నాము. ప్రభుత్వము దీనికి కమిట్ అయివున్నది. వంశధార గురించి అచ్చన్నగారు పదే పదే చెబుతూ వుండడం జరిగింది. ఈ ప్రభుత్వం చేసిన ప్రయత్నం వారికి కూడా తెలియనిది కాదు. వారుకూడా— మీడియం యిరిగేషను మంత్రిగా వున్నప్పుడు కె. ఎల్. రావుగారితో చర్చించామన్నారు. అక్కడనుంచి క్లియరెన్సు వస్తే యిది మొదలుపెట్టాలని అనుకొంటున్నాము. బడ్జటులో ప్రొవిజను పెట్టితే తప్ప మార్గం ఏమీలేదంటున్నాడు. అది పొరపాటు. క్లియరెన్సు రాగానే వంశధారప్రాజెక్టు పని ప్రభుత్వం ప్రారంభం చేస్తుంది. కేవలం బడ్జెటు ప్రొవిజను లేనందువల్ల వారావిధంగా ఆలోచించడం మంచిది కాదు.

శ్రీ జి. లచ్చన్న:— సెంట్రలు వాటరు పవరు కమీషనువారు యిప్పటవలసిన క్లియరెన్సున్నకూ, తరువాత కేంద్రప్రభుత్వము సెక్సెంట్ ఫైనాన్షియల్ యియర్‌లో ఎక్జిక్యూషనుకు తీసుకోవలసినది అని యిచ్చే ప్రొజిషనుకు డిఫరెన్సు ఉన్నదని నా మనవి. ఇప్పుడు టెక్నికల్ క్లియరెన్సు అడిగారు, అది వారు యిచ్చారు, యివ్వవచ్చు. కాని ఎక్జిక్యూషనుకు తీసుకోడానికి ప్రభుత్వం ఎలాటి మెంటు లేనిదే సెంట్రలుగవర్నమెంటు అంగీకరిస్తుందా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ఇటువంటివి నేను చాలా చూచాను, వారికి కూడా తెలుసు. బడ్జటులో లేకపోయినా సప్లిమెంటరీ గ్రాంట్సు తెచ్చుకొంటే యిబ్బంది లేదు.

శ్రీ జి. లచ్చన్న:— 70 నవంబరులోనో 71 లోనో సప్లిమెంటరీ బడ్జటు వస్తుంది. అంటే యీ సంవత్సరంలో యిది ఎక్జిక్యూషను కాదన్నమాట.

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి:— అంత నిరాశ పడాల్సిన అవసరం లేదు. ఖచ్చితంగా వచ్చే సంవత్సరం ఏప్రిలులో దీనిని మొదలు పెట్టడానికి మేము నమ్మకంగా ఉన్నాము.

(శ్రీ) జి. లచ్చన్న:— ఏప్రిల్ 1 తరువాత ప్రారంభిస్తామని ఏమన్నా చెప్పగలరా?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి:— వచ్చే సంవత్సరంతో నష్టపోకుండా చేర్చగలమనే మా ఉద్దేశం.

(శ్రీ) జి. లచ్చన్న:— గవర్నమెంటులోకి రాకముందు నుంచీ— ఈ సంవత్సరాల నుంచీ కూడా యీ ఉద్దేశం ఉన్నది. ఉద్దేశం లేకపోయినా, మరి ఏప్రిల్ తరువాత ఎక్జిక్యూషనులోకి తీసుకొంటామని ఏమన్నా చెప్పగలరా?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి:— రాష్ట్రప్రభుత్వం ఉద్దేశం యిప్పుడే కాదు, యింతకుముందు కూడా చెప్పాము. ఈసారి చెక్కులకే క్లియరెన్సు యిస్తుందని నమ్మకం, వచ్చే సంవత్సరంలో దీనిని మొదలుపెట్టాలని మా ఉద్దేశం. లచ్చన్నగారు పెద్దలు, సీనియరు ఎంతో పెద్దవారు. వారిదగ్గర అంతే వారికి ఎప్పుడూ ఉద్రేకమే. వారు అనవలసిన మాటలు కావు కాని పోరాటపు ఉద్రేకంలో ఆవిధంగా అనడం బాధగా ఉంది. పంజాబులో బడ్జెట్‌లో ప్రోవిజను పెట్టలేదని కోయంబత్తూరు నోట్సు వస్తే పెడతారా అనడం ఉద్రేకమైతే ఫరవాలేదుకాని ఆవిధంగా వారు మాట్లాడి ఉండకూడదు. పంజాబు ప్రొవిజను వచ్చే సంవత్సరం మొదలుపెట్టాలనే ఉద్దేశం. తుంగభద్ర హైలెవెలు ఛానెలుకు ఈ సంవత్సరం 2 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అది 4వ ప్రణాళికకు అంతానికి ఐపోతుంది. ఈ సంవత్సరము కొంతభాగం ఖర్చుపెట్టి మిగతాది కెనాల్సుకు ఇవ్వాలని చూస్తున్నాం. తుఫానులు వచ్చినా, వరదలు వచ్చినా, డ్రయినేజి విషయం ఆలోచించడం లేదని దూరదృష్టితో వ్యవహరించడం లేదని కొందరు సభ్యులు చెప్పారు. మిశ్రా కమిటీ సిఫార్సులు గురించి చెప్పారు. గత సంవత్సరం కేంద్రప్రభుత్వం ఇచ్చిన 8 కోట్లు దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరము 5-6 కోట్లు ప్రభుత్వం ఇందులో పెట్టింది. డ్రయినేజి వర్కు బాగా జరుగుతోంది. మూడు నాలుగు సంవత్సరాలలో డ్రయినేజి పనులు పూర్తి అవుతాయని అనుకుంటున్నాము. దూరదృష్టితో చేసిన కార్యం అవునో కాదో ఆలోచించండి. మీడియం, మైనరు ఇరిగేషను పనులు గురించి కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నది. ఇరిగేషను సంబంధించి రివర్ వాటర్ డిస్‌ప్యూట్ మనకు ఉంది. ఇతర రాష్ట్రాలవారు ఇంగ్లండుకు ఇతర దేశాలకు ఇంజనీర్లను పంపారు. మన ప్రభుత్వం ఏమీ చేయకుండాలేదనే పద్ధతిలో పెద్దలు రామచంద్రారెడ్డిగారు అన్నారు. మన వాదానికి సంబంధించి, మన కైట్స్‌కు సంబంధించి, ఎంతవరకు చేయాలో అంతవరకు చేస్తున్నాము. పెద్ద ఇంజనీర్లను పెట్టడం జరిగింది. మనం పెట్టుకున్న దువ్వూరి నరసరాజు చనిపోయారు. వారు చాలా గొప్పవారు. వారు ఉండడంవల్ల లాభం కలుగుతుంది అనుకున్నాము. మన రాష్ట్రప్రభుత్వ హక్కులను కాపాడడానికి ఏ చర్యలు తీసుకోవాలో తీసుకుని ట్రిబ్యునల్ ముందు మనకు న్యాయం జరగడానికి తన

కృషి చేస్తాము. ఎలక్ట్రిసిటీ విషయంలో పోయిన సంవత్సరం మనం అనుకున్న గ్రామాలలో కొన్ని స్పిల్ ఓవర్ అవుతాయి. అవికాక ఈ సంవత్సరం ఈ గ్రామాలకు ఇవ్వాలని మా ఉద్దేశం. ఎగ్రికల్చరు కనెక్షన్లు దాదాపు 1221 వేలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడూ ఇవ్వనంతగా ఇవ్వడం జరిగింది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టిర్బ్యునల్ ముందు కేసు ఏవిధంగా వెర్బిజెంట్ చేసారో—అది పబ్లిక్ డాక్యుమెంట్ అనుకుంటాను—దానిని లైబ్రరీలో పెట్టాలి. తరువాత పంపినవి కూడా లైబ్రరీలో పెట్టాలి. మొదట పంపినవి పెట్టారు.

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—గోపాలకృష్ణయ్యగారు తరువాత అడిగితే ఇస్తాము. ఇరిగేషను పద్దుపై చర్చ వచ్చినప్పుడు ఈ విషయం ప్రత్యేకంగా అడుగవచ్చును.

ఒక గౌరవ సభ్యుడు :—ఏరేరు రిజర్వాయరు గురించి—

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అక్కడ రిపోర్టులోనే చెప్పాను. ఆ ప్రకారం చేసుకోవచ్చును. ఎలక్ట్రిసిటీ విషయంలో రాబోయే గాప్ గురించి చెబుతున్నారు. తొందరగా పూర్తి చేసుకోవాలని రాముగుండం, క్రొత్తగూడెం, సీలేరు నుంచి తెచ్చుకోవాలని శ్రీశైలం ప్రాజెక్టు కుంటుపడకుండా ప్రత్యేకత చూపి చేయకపోతే 1973-74 లో గాప్ వస్తుంది, ప్రభుత్వానికి తెలుసును. ఈ నాటి ఆర్థిక వనరులు దృష్టిలో పెట్టుకుని 8.5 కోట్లు ఇవ్వడం జరిగింది. అదనంగా ఉంటే దృష్టిలో పెట్టుకోవాలని ఉంది. ఎలక్ట్రిసిటీ విషయంలో మినిమం గారంటీ విషయం ఏదే పదే వస్తున్నది. ఇందులో కొన్ని ఇబ్బందులున్నాయి రైతులకు. ఎలక్ట్రిసిటీ మినిస్టర్ గారు, మేమూ కూర్చుని చర్చించి ఏదో విధంగా ఇబ్బందులను తొలగించాలని ఆలోచిస్తున్నాము. కాటిల్, క్రాప్ ఇన్స్యూరెన్సు గురించి ప్రతి సారి చెబుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సూచనలు కేంద్ర ప్రభుత్వానికి చేయడం, వారు మోడల్ బిల్లును మనకు పంపడం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలను వారికి తెలపడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చేయవలసిన బిల్లు. కాటిల్ ఇన్స్యూరెన్సు గురించి కొంత ముందుకు పోయారు. 1965 నుంచి ప్రయత్నం చేసి గుంటూరులో పైలట్ స్కీమును ప్రవేశపెట్టి మురల ఎంపికల్లనో ఆపివేశారు. దానిపై వత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిల్క్ ప్రాజెక్టులు బాగా వస్తున్నాయి. అన్ని ప్రాంతాలలోను అభివృద్ధి చేయడానికి ఆలోచిస్తున్నారు. సివిల్ సప్లయిస్‌కి సంబంధించి ఈ సంవత్సరం రాష్ట్ర రెండు జోన్లు చేయడం చేయడం జరిగింది. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు తప్ప మిగతావి వేరే జోను చేయడం జరిగింది. ఆ రెండు జిల్లాలను ప్రత్యేకంగా ఎందుకు పెడుతున్నారనే వాదన వస్తున్నది. మనకు తెలుసు. ఎన్నో సార్లు విన్నాం. మనకు డెఫిసిట్ పాకెట్స్ ఉన్నాయి. మనం ఇతర రాష్ట్రాలకు బియ్యం పంపవలసిన బాధ్యత ఉంది మన రాష్ట్రంలోని పట్టణాలకు ఇతర వెనుకబడిన ప్రాంతాలకు

ఆహోర కొరత లేకుండా చేయవలసిన అవసరం ఉన్నప్పుడు కొంత ప్రొక్యూర్ చేయవలసిన అవసరం ఉంది. మిల్లర్సు కూడా పోయిన సంవత్సరం 80 పర్సంటు ఐతే ఈ సంవత్సరం 60 పర్సంటు ఇస్తే మిగతాది ఇతర జోన్సులో అమ్ముకోడానికి పర్మిషను ఇవ్వడం జరిగింది. ఈ బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పుడు రెండు జిల్లాలను ప్రత్యేకంగా ఆ విధంగా పెట్టకతప్పదు. నూటికి 60 పర్సంటు ఆ జిల్లాల నుంచే వస్తుంది. అప్పుడే పట్టణాలలో ధరలు పెరిగిపోతున్నాయి. ఆ విషయమై సివిల్ సప్లయిస్ మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినది. ఇబ్బంది కలిగితే బాధ్యత వహించి స్టాక్స్ సప్లయి చేయడమే కాకుండా ధరలు తగ్గించడానికి కూడా ప్రయత్నం చేస్తామని ఫెయిర్ ప్రయిజ్ షాపులకు సరఫరా చేస్తున్నామని చెప్పడం జరిగింది. బంజరు భూముల డిస్ట్రిబ్యూషను గురించి పదేపదే వస్తున్నది. ఉగాది లోపల క్రాష్ ప్రోగ్రాం పెట్టి ముగించాలనే ఉద్దేశంతో చేసాము. కమిటీలు వేసారు కాని ఎక్కడా కన్వీన్ చేయడం లేదని అన్నారు. ఈ క్రాష్ ప్రోగ్రాం వచ్చిన తరువాత అంతకుముందు పంచిన 17 లక్షల ఎకరాలు కాక 2.7 లక్షల ఎకరాలు పంచడం జరిగింది. ఈ విషయాన్ని నిన్ననే జిల్లా కలెక్టర్లను కాంట్రాక్ట్ చేస్తే మెదక్, హైదరాబాదు, మహబూబ్ నగర్ లలో కమిటీలు కన్వీన్ అవుతాయని చెబుతున్నారు. ఎక్కడైనా కాకపోతే కలెక్టర్లకు చెప్పి కమిటీలు కన్వీన్ అయేట్లు ఏర్పాట్లు చేయబడతాయి. లాండ్ రివెన్యూకి సంబంధించి ఇంతవరకు ఇస్తామన్నా అమలు చేయడం లేదనే వాదన వస్తున్నది. రిమిషను సాధారణంగా జమాబందీల తరువాత ఇస్తారు. ఈ మధ్య అక్కడక్కడ బోర్డు వారు.....

(శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి):—కమిటీలు నడుస్తున్నాయి అన్నారు. ముఖ్యమంత్రిగారు అందుకు శీఘ్రంగా ఉత్తరువులు జారీ చేస్తాము అన్నారు. జారీ చేసారా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఉత్తరువులు నాకు సంబంధించినంతవరకు నేను వేయడం జరిగింది.

(శ్రీ జి. లచ్చన్న:—వారికి సంబంధించినంతవరకు వేసామంటే ఎవరికి సంబంధం లేకుండా ఉంటాయో చెలవిస్తారా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—జారీ చేస్తారా అంటే జారీ చేయడం విషయంలో ఉన్న అనుమానంవల్లనే ఆ రకంగా చెప్పాను.

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—ఉత్తరువులు వేస్తే ఈ వేళ పోకున్నా కొద్ది రోజులలోనైనా పోతాయి. ఇది ఎఫెక్టివ్‌గా చేయాలనే ఉద్దేశం. సహకార సంఘాలలో చిన్న వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో కోఆపరేటివ్ ఆక్టును సవరించి—ఏమైనా ఉంటే తరువాత అడగండి.

(శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:—ఎఫ్. ఎల్. సొసైటీలకు ప్రతి సంవత్సరం లీజ్ ఇచ్చి వారిని బాధ పెడుతున్నారు. దాని బదులు వారికి పట్టాలు ఎందుకు ఇవ్వకూడదు?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—తమరి సలహాలను తరువాత ఆలోచిస్తాము. బంజరు భూముల పంపకానికి కొంత బలం ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో సహకార ఆక్టును సవరించాలని, అందులో పెద్ద మార్పులను తేవాలని అనుకుంటున్నాము. సెలక్ట్ కమిటీకి పోయింది. ఆ బిల్లు శాసన సభ ముందుకు వస్తుంది, రూ. 10 లు క్రింద పన్ను మినహాయింపు గురించి అది ఎవరికి ఉపయోగం లేకుండా ఉందనే వాదన ఉంది. అది వాస్తవం కాదు. దానివల్ల 14,92,871 మంది రైతులకు లాభం కలిగింది రూ. 47676వ5 ప్రభుత్వానికి తక్కువ వచ్చింది ఆదాయం. వాస్తవాన్ని తెలుసుకోకుండా చెప్పడం వ్యాయం కాదు. జాయింటు పట్టాలు మొదలైన ఇబ్బందులున్నాయి. జాయింటుపట్టాలున్నవారికి స్టేటుమెంటు ఇస్తే కన్సెషను ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారు. ఇటువంటి లోపాలు ఎక్కడైనా ఉంటే సవరించుకోడానికి వీలుంటుంది. సైక్లోన్, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఇంకా రెమిషన్ ఇవ్వలేదని చెప్పారు. అది వాస్తవముకాదు. జమాబందీఅయిన తరువాత రెమిషన్ పూర్తిగా యిస్తారు కాబట్టి పెండింగులో స్టే చేసి కలెక్టు చేయవద్దని కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాము. నిరంజనరావుగారు, రామనాథంగారు చెప్పినట్లు కృష్ణాజిల్లాలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సముద్ర ప్రాంతము, దానితరువాత వున్న ప్రాంతము, ఇంకొక ప్రాంతము అని 3 జోన్స్‌గా చేశాము. అవనిగడ్డ, బందరు, కైకలూరు మొదటి క్లాసిఫికేషనులో లేవు, అని మా దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్లకు అధికారాలు యివ్వడము జరిగింది. వారు ఏ పరిస్థితులలో చేశారో తెలియదు కాని కలెక్టర్లకు వారి భావాలు తెలిపి న్యాయము కలిగే విధంగా చేయాలని చెప్పదలచుకొన్నాను. సహకార సంఘాలు 40 కోట్ల వరకు పార్టు టరమ్ లోన్ యివ్వవలసివుంటే 18 కోట్లు యిచ్చినది అని చెప్పారు. సహకార సంఘాలు యిచ్చే అప్పులు చూస్తే సంవత్సరము, సంవత్సరము పెరుగుతున్నవి కాని తగ్గడము లేదు. 1969-70 లో మొత్తము లాండ్ మార్టుగేజి బ్యాంక్సు అడ్వాన్స్ చేసిన లోన్సు 11 కోట్ల 15 లక్షలు. 68-69 లో 1730 లక్షలు. 67-68 లో 1100 లక్షలు, 1965-66 లో 1100 లక్షలు. 62-63 లో 322లక్షలు 63-64 లో 403 లక్షలు, 64-65 లో 405 లక్షలు. 1938 నుంచి చూస్తే ప్రతి సంవత్సరము పెరుగుతోంది. పార్టు టరమ్స్ లోన్సు కూడ అంతే. మనము పెట్టిన టార్గెట్సుని రీచ్ కావడములేదు. అంటే పోయిన సంవత్సరము వచ్చిన సైక్లోన్ వల్ల డ్రాట్ వల్ల ఓవర్ డ్యూస్ వచ్చి రిజర్వ్ బ్యాంకువారు యిచ్చిన లిమిట్స్‌ని మనము పూర్తిచేసుకొనలేకుండాపోతున్నాము. గత 2, 3 సంవత్సరాల క్రితము ఎక్యుములేట్ అయిన ఓవర్ డ్యూస్‌ని బాగానే తగ్గించాము. ఈ రెండు సంవత్సరాలలో ఓవర్ డ్యూస్ ఎక్కువ కావడము వల్ల మనము అనుకొన్న టార్గెట్సుని రీచ్ కాలేకపోతున్నాము. ఓవర్ డ్యూస్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రైతులకు అప్పు యివ్వడానికి అవకాశము ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యముతో జాతీయము చేయబడిన బ్యాంకులు క్రెడిట్ సొసైటీల ద్వారా అప్పులు యిప్పించే పథకాన్ని రిజర్వు బ్యాంకువారు సూచించారు. మన ప్రభుత్వము దానికి

ఒప్పుకొన్నది. అప్పుడే కొన్నిజిల్లాలలో కొన్ని పొసై టీలకు అప్పగించడం జరిగింది. లోన్సు యిచ్చే సందర్భములో బినామీ ట్రాన్సాక్షన్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి చెక్స్ యివ్వాలనే నిబంధన యిచ్చారు. ఈ ఆదేశమును కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ 1967 లోనే యిచ్చారు కాని 3, 4 జిల్లాలలోనే ఆచరణలో పెట్టడం జరిగింది. మిగిలినవారు అమలుపెట్టలేదు. మిగతా బ్యాంకులు అదే విధంగా ఆచరణలో పెట్టడానికి మనము అమెండ్ చేస్తున్న బిల్లులో ఒక క్లాజును పెట్టాము. ప్రతి బ్యాంకు ఇదే విధంగా యివ్వాలని పెట్టాము. షెడ్యూల్డు కేస్ట్స్, షెడ్యూల్ ట్రైబ్స్, వెనుకబడినవారికి హౌస్ సైట్స్ కోసం ఒక కోటి రూపాయలు కేటాయించాము. దానికి వచ్చే యిబ్బందులను అధిగమించి చేస్తాము. మంచినీటి కోసము ఎంత ప్రయత్నం చేసినా ప్రయోజనము లేని ప్రాంతాలు కొన్నిచున్నవి, కొన్నిచోట్ల బ్లాకిష్ వాటరు, కొన్నిచోట్ల ఫ్లోరిన్ కంటెంట్ వున్న వాటరు వుంది. అటువంటి ప్రాంతాలలో ప్రత్యేక సౌకర్యము కల్పించాలని కొంత అదనముగా ఖర్చు పెట్టాలని అనుకొంటున్నాము. హేండ్‌లూమ్ రిబేటు గురించి మనవి చేశారు. రిబేటు యివ్వవలసినదే. యివ్వడము లేదన్నారు. ఈ సంవత్సరము 80 లక్షల ప్రొవిజను వుంది. వారికి యివ్వవలసిన బకాయిలు తీర్చడానికి 45, 50 లక్షలు మొత్తము 70, 75 లక్షల వరకు అడ్జస్టు చేస్తున్నాము. వచ్చే సంవత్సరము బడ్జెటులో 80 లక్షల ప్రొవిజనువుంది. ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇము స్యను పరిష్కరించడానికి ప్రయత్నము చేయవలసివుంటుంది. ఎన్ని ఇబ్బందులున్నా హేండ్‌లూమ్ వీవర్స్‌కి రిబేటు యివ్వాలనే ఉద్దేశ్యముతోనే ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. మునిసిపాలిటీలకు నిధులు లేవు. మనము ఏదైనా గ్రాంటు యిస్తే దానిని జీతాలు యివ్వడానికి ఉపయోగిస్తున్నారు. మంచి కార్యక్రమాలు చేయడానికి వీలులేని పరిస్థితులలో వున్నారనే విషయం చెప్పారు. ఆర్థిక వనరులు సేకరించుకొనుటలో మునిసిపాటీలకు కొన్ని యిబ్బందులున్నవి. వారికి యివ్వవలసిన బాకీలు ప్రభుత్వం నుంచి పోలేదని వినవస్తోంది. 27 లక్షలు అదనముగా వెహిక్యులర్ టాక్సు నుంచి యిచ్చినది కూడ చాలదని అంటున్నారు. ఈ విషయాలన్నీ సమగ్రముగా ఆలోచించడానికి ఒక కమిటీని వేస్తే బాగుంటుందని అనుకొంటున్నాము. జూనియర్ కాలేజీలు పెట్టి గ్రామాలలో వున్న వారికి కూడ కాలేజి విద్యా వసతులను కల్పించాము. అక్కడక్కడ చిన్న సమస్యలున్నా ఆంధ్రప్రాంతములో జూనియర్ కాలేజీలు పని చేస్తున్నవి. తెలంగాణాలో కూడ పనిచేయడం ప్రారంభించినవి. 50 వేల డొనేషను లేకుండా కొన్నిచోట్ల పక్షపాతము చూపిస్తున్నారు అంటున్నారు. ఎవరైనా డొనేషన్స్ యిస్తామని వస్తే వాటికి తప్పకుండా స్వీకరించవలసినదే. పూర్తిగా వెనుకపడిన ప్రాంతాలలో మనము ప్రత్యేకముగా యివ్వవచ్చును కాని వేరు ఉద్దేశ్యముతో కాదు. కాలేజీలు పెట్టిన ప్రాంతాలలో స్టాఫ్‌ని వేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో కూడ స్టాఫ్ పోస్టింగ్స్ జరిగినవి. పని చేయడము మొదలుపెడుతున్నవి. టీచర్సు స్కేల్సు గురించి పదే పదే వస్తున్నది. దానిని గురించి ఇవాళో, రేపో చెబుతామని విద్యాశాఖ మంత్రిగారు చెప్పారు ప్రైవేటు కాలేజీలలో పనిచేసి రిటైర్ అయిన కొందరికి పెన్షన్ యివ్వలేదు. వారికి కూడా

పెన్షను వసతి కల్పించాలని చెప్పారు. అది ప్రభుత్వ ఆలోచనలో వుంది. సేల్సు టాక్సు ఎక్జంప్షన్ లిమిట్‌ని పెంచాలని సలహాలు వస్తున్నాయి. దానిని కూడ ప్రభుత్వము ఆలోచిస్తుంది. 1961 లో డా॥ లోకనాథన్ గారిని ఆహ్వానించి సేల్సు టాక్సు స్ట్రక్చర్‌ని రెవ్యూ చేయించాము. మరొకసారి పెద్దలు ఎవరినైనా ఆహ్వానించి రెవ్యూ చేయించి సలహాలు తీసుకొని మార్పుచేస్తే బాగుంటుందని అనుకొంటున్నాము.

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా ! సలహా సంఘాలు వేయడము వగైరా దానితో నిమిత్తము లేకుండానే మినిమమ్ టరన్ ఓవర్ లిమిట్‌ని పెంచే విషయములో నిర్ణయము తీసుకొంటారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— అది కూడ ఆలోచనలో వుంది. పీస్ మీల్‌గా కాకుండా సమగ్రముగా చేస్తే బాగుంటుందని ఉద్దేశ్యము.

శ్రీ కె. గోవిందరావు:— ముఖ్యమంత్రిగారు అంగీకరించి అమలుజరుగ కుండా వుండిపోయినవాటిలో ఇది ఒకటి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— పాత విషయము బాగా జ్ఞాపకము లేదు. కాని 40 వేల వరకు వారు యిచ్చిన టరన్ ఓవర్ తీసుకొంటున్నాము కదా. 10 వేల వరకు ఎగ్జమ్ప్షన్, 40 వేల వరకు పెద్ద తనిఖీలు లేకుండా తీసుకొంటున్నాము కదా.

శ్రీ కె. గోవిందరావు:— టాక్సుబుల్ లిమిట్ 10 వేలు. ఎగ్జమ్ప్షను లిమిట్ 15 వేలో, 20 వేలో చేద్దామని అడ్వైజరీ కమిటీలో చెబుతున్నారుకదా.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— అది అంత పెద్ద విషయము కాదు. రెండవది చాల మంచిది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మొదటిది చేయరాదూ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చేసి వున్నది చూడండి.

శ్రీ జి. లచ్చన్న:—ముఖ్యమంత్రిగారు చెబుతున్నదాన్నిబట్టిచూస్తే ఎగ్జంప్షన్ 10 వేలకు వుంటుంది. 40 వేల వరకు ఏ లెక్క యిస్తే దానినే అంగీకరించే పద్ధతి అంటే దొంగతనముగా బ్రతకండి కాని మేము లిమిట్‌ని పెంచము అనా వారి ఉద్దేశ్యము.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—అది మా ఉద్దేశ్యము కాదు. కాని ఎక్స్‌పర్టు ఒపీనియన్ తీసుకొని చేయాలని ఆలోచన.

శ్రీ కె. గోవిందరావు:— 5 రెట్లు ధరలు పెరిగిన తరువాత ఎక్స్‌పర్టు ఒపీనియన్ తీసుకొని చేస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— దీని ఒక్క విషయమే కాదు. మొత్తము టాక్స్ స్ట్రక్చరు గురించి సలహా తీసుకొని చేయాలని ఉద్దేశ్యము. అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఆక్టులో కొన్నిఅమెండ్ మెంట్స్ తీసుకొనివస్తే బాగుంటుందని సలహా వచ్చినది. 1, 2 అమెండ్ మెంట్స్ తీసుకొనిరావాలనే ప్రభుత్వ ఉద్దేశ్యము.

వైస్‌ఛాన్సలర్‌ని ఎక్స్‌అఫీషియోగా చైర్మన్‌చేయడంమంచిదా, ఇతర యూనివర్సిటీలలో మాదిరి చేయుట మంచిదా అనేది ఆలోచనలో వుంది ఆంధ్ర యూనివర్సిటీకి డెఫిసిట్ వున్న 56 లక్షలను యివ్వాలని యం. ఆర్. అప్పారావు గారు చెప్పారు రిజర్వ్ ఫండ్ పెడితే బాగుంటుందేమోయని ఎప్పుడైన కబ్బందులు వచ్చినప్పుడు ఆ రిజర్వ్ ఫండు నుంచి యిచ్చి వారి యిబ్బందులను పరిష్కరించడానికి అవకాశము వుంటుందని సలహా యిచ్చారు. యూనివర్సిటీకి సహకారం చేయడానికి వారి సలహాలను దృష్టిలో వుంచుకొంటాము. సభ్యులు చెప్పిన అభిప్రాయాలన్నీ నా సమాధానములో వచ్చినవి అనుకొంటాను. ఏమైనా ప్రత్యేకముగా వుంటే వారి వారి డిమాండ్సులో వస్తాయి ఆర్థిక వనరులను పెంచుకొనడానికి యువతరానికి ఉపయోగపడే విధంగా చేసుకొనడానికి సలహాలు యివ్వాలని గౌరవ సభ్యులను కోరుతూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న :—Backward Classes కు ఇచ్చే ప్రివిలేజీస్ ఎకడమిక్ సంవత్సరంనుండి అమలుపెడతామని ప్రభుత్వం ఎస్యూరెన్సు ఇవ్వగలరా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—నేను వివరించాను. వారు రాష్ట్రం అంతా తిరగటం ముగించారు. రిపోర్టు తయారుచేస్తున్నారు. May ఆఖరులోపు ఇవ్వాలని వారు అనుకొంటున్నారు. పీలైతే యింకా తొందరగా ఇవ్వవలసిందని చైర్మన్‌గారికిచెప్పాము. ఆరిపోర్టు వచ్చినతరువాత ఆలోచించి చర్యతీసుకుంటాము.

(శ్రీ) జి. లచ్చన్న :—గత 7 సంవత్సరాలనుండి చేస్తున్న వాగ్దానాలు 70—71 ఎకడమికు సంవత్సరంనుండిఅయినా అమలుచేస్తారా ? జూన్‌నుండి అమలులోకివస్తుందా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—జూన్‌నుండి అమలులోకివస్తుంది.

(శ్రీ) ఎస్. వేమయ్య :—బంజరు భూములపంపకం ఉగాదిలోగ అవుతుందని చెబుకున్నారు. అది సాధ్యంఅవుతుందా ? నిమేద జాబితావుంది. ఉదాహరణకు ఫారెస్టుభూములున్నాయి. వాటిగురించి నిర్దిష్టంగా ఏమీ చెప్పలేదు. కమిటీలు నామకః వున్నాయి కాని పనిచేయటంలేదు.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి:— బంజరుభూమివరకు క్రాష్‌ప్రోగ్రాంక్రింద వుంది. అది చాలావరకు జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. ప్రభాకరరావు:—ఖ్యారేజి ఫౌండేషన్ స్టోన్ విషయం ఎ. సి. సుబ్బారెడ్డిగారి సమయంనుండి వస్తున్నది. ప్రధానమంత్రిగారు వచ్చివేయాలంటే ఆవిడ వచ్చేపరిస్థితిలోలేదు. అందుచేత చెద్దరైతుచేతనే ఎందుకువేయించకూడదు ?

Sri K. Brahmananda Reddy :—On April 11th the foundation will be laid.

(శ్రీ) జి. వెంకటరెడ్డి :—నాగార్జునసాగర్ కెనాల్స్‌కు 10 కోట్ల 20 లక్షలు ఎలాట్ చేశారు. Right Canal కుఎంత? Left Canal కుఎంత? బాకువర్డ్ రీజియన్‌కు 15 కోట్లు ఎలాట్ చేశారు. తెలంగాణాకు ఎంత, రాయలసీమకుఎంత, other backward areas కు ఎంత?

డా. టి. వి. యస్. చలపతిరావు: —బడ్జెట్‌గురించి నేను చెప్పాను. అతుల్ బాయ్ రికమెండేషన్స్ వున్నాయి. డిమాండు వారిగా స్పిల్టుచేసి ప్రెజంట్ చేయటానికి వీలుఅవుతుందాఅని, ఎకౌంట్స్‌కాలం ఒకప్రక్క left నరివైజ్డు ఎస్టిమేట్స్‌ఇస్తే ఆడిట్ రిపోర్టుకూడా ఆఫర్ చేసుకోటానికి వీలుంటుందని చెప్పాను. దానికి సమాధానంరాలేదు.

(శ్రీ) జి. శివయ్య :—రాయలసీమ డెవలప్‌మెంటుకు 176 లక్షలు కావాలని డెవలప్‌మెంట్‌బోర్డు ప్రభుత్వాన్ని అడిగింది. కాని దానికి ఏమీ ప్రొవిజన్ చూపలేదు, దానిగురించిచెబుతారా?

(శ్రీ) డి. రామనాధం: —తుఫానువల్ల వచ్చిననష్టంగురించి మంత్రిగారు చెబుతూ జూన్ విషయం కలెక్టరుగారికి వదిలామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కలెక్షన్ కొద్ది ఎకరాలుమాత్రమే పరిమితం చేయబడ్డాయి నట్టంతో నిమిత్తంలేదని చెప్పటంజరిగింది. కరణాలఅంచనాలమీద లంచాలు ఇచ్చేపరిస్థితులురావటం....

Sri K. Brahmananda Reddy: That is not correct Sir.

(శ్రీ) బి. నిరంజనరావు :—జూన్ 1, 2, 3 చేయటమేతప్పు సర్వనాశనం అయితే మీరు చేయటంమాని కలెక్టరును చేయమంటున్నారు. మీరే పూర్తి రెమిషన్ ఇప్పించండి.

(శ్రీ) వై. వెంకట్రావు :—గుంటూరుజిల్లాఅంతా మొన్నదెబ్బతిన్నది.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— జె. వి. నరసింగరావుగారు ఆదిలాబాదులో కూడా తుఫాను వచ్చిందంటున్నారు,

(శ్రీ) వై. వెంకట్రావు :—కనీసం ఈ సంవత్సరం అయినా land revenue abolish చేయించలేరా?

(శ్రీ) టి. ఎన్. మూర్తి :—మావరంగల్లుజిల్లాలో 3 సంవత్సరాలనుండి ప్రాగటానికి నీరులేదు. మానేరు ప్రాజెక్టుకలుపుతామని అన్నారు. కానిదానికి సున్నచుట్టారు. అక్కడనీరు సప్లయిచేయించి మమ్మల్ని బ్రతకమంటారా లేక వరంగల్లు విడిచివెళ్ళమంటారా?

(శ్రీ) ఆర్. మహానంద :—నాగార్జునసాగర్ 56 మైలువరకు 3½ కోట్లు 76 మైలువరకు 1 కోట్లచిల్లర ఇచ్చారు. కమిట్‌అయినబిల్స్ 2 కోట్లుఉన్నాయి ప్రత్యేకమైనగ్రాంటు ఇవ్వకపోతే దమ్మిడిఉండదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆదిలాబాదులో వచ్చినతుఫాను లాంటిది అనుకొంటున్నారా లేక గుంటూరులో తుఫాను వచ్చిందని ముఖ్యమంత్రిగారికి జ్ఞాపకంవున్నదా?

(శ్రీ) పి. సుబ్బయ్య :—రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు వేశారు. రిపోర్టులు తయారు అవుతున్నాయి కాని వార్షిక్ ఎలాట్‌మెంట్ జరగ, పాపులేషన్ బేసిస్ తీసికోలేదు. ఎడ్‌హాక్ బేసిస్ తీసికోలేదు. వారు ఇంటి ప్రకారం వెనుకబడిన ప్రాంతాలను 10% over and above ఇవ్వలేదు. అవేవీ లేకుండా రిపోర్టులలో satisfy కావాలని ప్రభుత్వం అనుకొంటున్నదా?

ఒక గౌ. సభ్యుడు :—నాగార్జునసాగర్ కైట్ కెనాల్ పోను అవుతున్న ఏరియాలు include చేయకుండా గుంటూరు జిల్లాలో పశ్చిమాదు ఏరియాలో మల్లాయిపాలెం, చిలకలూరిపేటకు గుంటూరు ఛానల్ 4, 5 సంవత్సరాలక్రితం ప్రారంభించారు. దానికి నామమాత్రం ఎలాట్‌మెంట్ చూపిస్తున్నారు. దానికి ఎక్కువ ఎలాట్‌మెంట్ ఇవ్వాలని చెప్పాను. దానికి సమాధానం రాలేదు.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—ఎక్సైజ్ డ్యూటీవల్ల ప్రతి జిల్లాలో 2 కోట్లు వస్తే 22 కోట్ల విషయం చెప్పలేదు. తెలంగాణా ఫ్లడ్స్‌లో 800 మంది పిల్లలు చనిపోయారు. వారి families కు సహాయంచేసే విషయం చెప్పలేదు. హరిజనులను హోటల్స్‌లోకి రానీయక బయట కూర్చోపెడుతున్నారు,

(శ్రీ) మహమ్మద్ రజబలి (ఖమ్మం) :—నాగార్జునసాగర్ ఎడమ కాలువ రెండు జిల్లాలనుండి ప్రవహిస్తున్నది. ఆ ప్రాంతాల్లో ప్రాజెక్టు ఏరియాలో కొన్ని గ్రామాలను మినహాయించాలని వుంది. ఖమ్మం జిల్లాలో 500 పైన గ్రామాలను మినహాయించారు. నల్గొండలో 200 గ్రామాలు మినహాయించబడ్డాయి. అక్కడ సాగుచేస్తున్న వారి విషయం ఆల్టర్నేటివ్‌గా ఏమి ఆలోచించారు? సాగుచేస్తున్న వారిని బేదఖలు చేయటానికి ఆలోచిస్తున్నారా? చంద్రగిరి ప్రాజెక్టు విషయంలో సైట్ విషయం ఆలోచిస్తున్నారు. దానికి ప్రభుత్వం ఏమీ సమాధానం చెప్పటంలేదు. యీ ఐదారు భూముల పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో నాగార్జునసాగరు ఎడమకాలవ ఈ రెండు జిల్లాలనుంచి ప్రవహిస్తోంది. ఆ ప్రాంతంలో కొన్ని గ్రామాలు మినహాయించాలనే ప్రతిపాదన అందులో ఉంది. కాబట్టి ఒక ఖమ్మం జిల్లాలోనే 200 గ్రామాలు ఆయకట్టులోంచి మినహాయించబడుతున్నవి. అదేవిధంగా నల్లగొండలో 200 గ్రామాలు మినహాయించబడుతున్నవి. అయినప్పుడు యీ ప్రాజక్టు ఎఫెక్టెడ్ ప్రాంతంలో మినహాయించబడే ప్రాంతాలకు ఆల్టర్‌నేటివ్‌గా ఏమయినా ఇవ్వడానికి ఆలోచిస్తున్నారా? చంద్రగిరి ప్రాజక్టు సైటు విషయంలో తాత్కాలం చేస్తున్నారు.

(శ్రీ) కె. సి. రంగయ్యశెట్టి :—బేరియం కెమికల్ ఫ్యాక్టరీ కట్టడానికి అలక్ష్యం చేస్తున్నారు. తుంగభద్ర హై లెవలు కెనాలుకు 200 కోట్లు కాంక్షను చేశామన్నారు. దాని ప్రైమ్ ఎంత సెకండ్ స్టేజ్ ఎంత? రాయలసీమలో వెనుకబడ్డ ప్రాంతాలకు 17 కోట్లు అన్నారు రాయలసీమకు ఎంత? సర్కారుకు ఎంత? తెలంగాణకు ఎంత?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—వెంకటరెడ్డిగారు రైట్ లెఫ్ట్ కెనాల్సుకు యీ సంవత్సరం ప్రొవిజను ఎంత అన్నారు. దాదాపు సమానంగా ఉంటుంది. బాక్‌వర్డు ఏరియాస్‌కు 15 కోట్లు అన్నారు. అది తేల్చలేదన్నారు. అది ఇంకా ఫిక్సు చేయలేదు. ఇంకా స్టైము పడుతుంది. చలపతిరావుగారు బడ్జెటు ప్రజెంటేషను గురించి పాత పద్ధతులే చాలవరకు అవలంబిస్తున్నారన్నారు. కొంతవరకు మార్చినాము. వచ్చే సంవత్సరం ఇంకా మార్చడానికి ప్రయత్నిస్తాము. పూల సుబ్బయ్యగారు, శివయ్యగారు 167 కోట్లు రాయలసీమ డెవలప్ మెంటుకు ఇవ్వలేదంటున్నారు, మనకి రావలసిన కోటాదంకె ప్రత్యేకంగా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము. మూర్తిగారు వరంగల్ మునిసిపల్ వాటర్ సప్లయి గురించి చెప్పారు. ఆది మానేరునుంచి తేవాలనే ప్రపోజలు ఉంది. మానేరు ఇంకా ఇన్ వెస్టిగేషను స్టేజిలో ఉంది. దానిని పోచంపాడులో ఒక భాగంగా చేయాలి. అది ఇన్ వెస్టిగేషను స్టేజిలో ఉంది.

(శ్రీ) బి. నరసింహారెడ్డి :—వరంగల్ విషయంలో మీరు చెప్పింది కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లుగా ఉంది. నీరు ఇప్పుడు అక్కడ దొరకడంలేదు. నేను మంచినీరు ఆందోళన ప్రదర్శనమును లీడ్ చేశాను. కలక్టరు దగ్గరకు పోయాము.

(శ్రీ) కె విజయభాస్కర రెడ్డి :—నరశింహారెడ్డిగారు మానేరు గురించి అడిగారు. అది ఇంకా ఇన్ వెస్టుగేషను స్టేజిలో ఉంది. మంచినీరుకు పోయిన సంవత్సరం సమ్మరులో ఏ విధంగా చేశామో అలాగే మంచినీటికి ఇబ్బందివస్తే వరంగల్ మునిసిపాలిటి బాధ్యత తీసుకుని తప్పకుండా చేస్తుంది. రజాకార్లుగారు చెప్పింది నాగార్జునసాగరు కాలవలక్రింద మునిగిపోయినవి కొన్ని ఎస్టైను చేయడం లేదన్నారు. ఆ విషయం ఎగ్జామిన్ చేయిస్తాను. ఈశ్వరీబాయిగారు ప్రతిరోజు చెబుతున్నారు. శాసనాల ప్రకారం చేస్తామని హోమ్ మినిస్టరుగారు కూడ చెప్పారు.

DEMAND No. XII JAILS — Rs. 1,16,77,000
Demand No XIII—Police—Rs. 13,62,72.700

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :— I beg to move "That the Government be granted a sum not exceeding Rs. 1,16,77,000 under Demand No. XII --Jails."

Mr. Deputy Speaker :—Motion moved.

The Minister for Home (Sri J. Vengala Rao).— I beg to move "That the Government granted a sum not exceeding Rs. 13,62,72,700 under demand No. XIII Police."

Mr. Deputy Speaker :—Motion moved.

DEMAND No. XII JAILS — Rs. 1,16,77,000

Sri G. Latchanna :—Sir, I move :
Sri T. C. Rajan
Sri D. Venkatesan
Sri K. Krishnamurthy
To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

To criticise the Government for not providing vehicle to open air Jail at Anantapur.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri Kaza Ramanatham: —Sir, I move :

Sri D. Pandurang a Reddy

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

జైళ్లను కట్టుదిట్టముగా జాగ్రత్తగా వుంచలేనందుకు నిరసనగా.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri R. Satyanarayana Raju :—Sir, I move:

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

Sri N. Raghava Reddy

Sri U. Malsoor

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

రాష్ట్రంలోని తాలూకా జైళ్లలో, సరియైన వసతులను ఖైదీలకేర్పర్చక, తక్కువ రేషన్ యిస్తూ, అనారోగ్యమునకు గురిచేయుచున్న ఖైదీల బాధలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి, నివారించుటకై.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri R. Satyanarayana Raju : —Sir, I move :

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

Sri N. Raghava Reddy

Sri U. Malsoor

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

నక్సలైట్ ఖైదీలను, రాజకీయ ఖైదీలుగా వరిగణించి, వారికి ప్రత్యేక సదుపాయములు కల్గించవలయునని కోరుటకై.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Smt. J. Eshwari Bai :—Sir, I move:

Sri G. Sivaiah

Sri Bhoom Rao

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

Failure to provide better amenities to the prisoners both political and criminals.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri G. Satyanarayana Rao: —Sir, I move :

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

for not providing proper amenities to the Jailors.

Mr. Deputy Chairman:—Cut motion moved.

Sri R. Mahananda:—Sir, I move·

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

Government failed to frame Rules and Regulations to govern the services of the teachers working in Senior certified schools, even though they are in service from last 6 or 7 years and atleast not adopted the Andhra Pradesh Educational Rules.

Mr. Deputy Speaker: —Cut motion moved.

Sri R. Mahananda:—Sir, I move:

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

Government failed to provide necessary amenities in jails.

Mr· Depnty Speaker:—Cut motion moved.

Sri G. Sivaiah:—Sir, I move:

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

As the jail authorities are not giving food rations to all prisioners in most of the jails in the State, as provided under rules and giving less rations and not properly cooked food.

Sri G, Sivaiah:—Sir, I move:

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

As the jail staff at the District jail, Chittoor did not attend the under treat prisoner by name Sri K. Krishna Reddy, who was sick on 15-2-70 from 10 p.m on 15-2-70 till 11 a.m. on 16-2-70, inspite of repeated demands from the prisioner.

Sri G. Sivaiah:—Sir, I move.

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

The District Jail at Chittoor is not well maintained and blankets given to prisioners containing a lot of worms etc.

Mr. Deputy Speaker:— Cut motion moved:

Sri T. C. Rajan:—Sir, I move:

Sri D. Venkatesam

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

To criticise the Government for not improving the facilities for prisioners in the State

Sri T. C. Rajan:—Sir, I move;

Sri D· Venkatesam

Sri K. Krishna Murthy

To reduce the allotment of Rs. 1,16,77,000 for Jails by Rs. 100

To criticise the Government for its failure in improving standards in their staff.

Mr. Deputy Speaker :—Cut motion moved.

DEMAND NO. XIII–Police.—Rs. 13,62,72,700

Sri G. Latchanna :—Sir, I move :

Sri T. C. Rajan

Sri M. Ch. Nagaiah

Sri K. Krishna murthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for its failure for not keeping Law nd Order in the State.

Sri G. Latchanna :—Sir, I move :

Sri T. C. Rajan

Sri M. Ch. Nagaiah

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,162,72,700 for Police by Rs. 100

To criticise the Government for its failure in arresting the thefts not only in two cities but throughout the State.

Sri G. Latchanna :— Sir, I move :

Sri T. C. Rajan

Sri M. Ch. Nagaiah

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for its failure in not improving the living conditions of low paid police staff in the State.

Sri G. Latchanna :—Sir, I move :

Sri T. C. Rajan

Sri Y. Venkat Rao

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for not providing better facilitie for the families of police personnel in the State.

Sri G. Latchanna :—Sir, I move :

Sri T. C. Rajan

Sri Y. Venkat Rao

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for its failure in providing financial help to the families of displaced constables in the State.

Sri G. Latchanna:—Sir, I move:

Sri T. C. Rajan

Sri Y. Vehkat Rao

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for its failure in providing better houses for police personnel in the State.

Sri G. Latchanna:—Sir, I move:

Sri T. C. Rajan

Sri Y. Venkat Rao

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for not increasing the daily allowance for the constables when they are sent out from stations on duty.

Sri G. Latchanna ;—Sir, I move:

Sri T. C. Rajan

Sri Y. Venkat Rao

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for not having proper check up over the constables in the State.

Sri G. Latchanna:—Sir, I move:

Sri T. C. Rajan

Sri M. Ch. Nagaiah

Sri K. Krishnamurthy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for failure in not increasing the standards of Police personnel in the State.

Mr. Deputy Speaker :—Cut motions moved.

Sri K. Ramanadham :—Sir, I move:

Sri D. Panduranga Reddy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

కృష్ణా జిల్లా ముదినేపల్లిలో లోగడ నుండి వున్న పోలీసు స్టేషను తీసి వేయుట వల్ల ప్రజలకు యిబ్బందిగా వున్నందున తిరిగి దానిని నెలకొల్పమని

ప్రభుత్వమునకు విజ్ఞప్తులు వచ్చినా వెలక్కొచ్చుటలో జాప్యం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

Mr. Deputy Speaker:—Cut motion moved.

Sri Kaza Ramanatham :—Sir, I move:

Sri D. Panduranga Reddy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాష్ట్రములో శాంతి భద్రతలను పట్టి పట్టనుగా వాపాడలేనందువల్ల

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri C. Janga Reddy :—

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

తాలూక ప్రాంతముల యందు యుండు పోలీసు కేంద్రములవారు సన్న లైట్ను యితర అలువాద శాంతి భద్రతలు సక్రమముగా చూచుకోనందుకు నిరసనగా

Smt. J. Eswari Bai :—Sir, I move :

Sri G. Sivaiah

Sri R. Bhoom Rao

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

Failure to maintain Law and Order in most parts of the State.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri B. V. Ramanayya :—Sir, I move ;

Smt. J. Eshwari Bai

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

To criticise the Government for not providing adequate security for scheduled castes and other weaker sections.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Smt. J. Eshwari Bai :—Sir, I move ;

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

For causing death of over three hundred innocent people of Telangana by opening fire without provocation.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri R. Satyanarayana Raju :—Sir, I move ;

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

Sri N. Raghava Reddy

Sri U. Malsoor

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాష్ట్రములో, నక్సలైట్లనే మిషతో, అమాయకులను కూడ లాకపులలో (పోలీసు) నెలల కొలది వుంచి బాదిస్తున్న వైఖరిని నిరసించుటకు.

Sri R. Satyanarayana Raju:—Sir, I move;

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

Sri U. Malsoor

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాష్ట్రం మొత్తంపై, పోలీసు వున్నతోద్యోగులపై సంవత్సరముల తరబడి యాంటి కరప్షన్ వారి వద్ద పెండింగ్‌లో నున్న కేసులను పరిష్కరించి, శిక్షించనందులకై ఖండించుటకు

Mr. Deputy Speaker :—Cut motions moved.

Sri R. Satyanarayana Raju :—Sir, I move;

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాయలసీమ జిల్లాల్లోను, యితర రాష్ట్రాల్లోను, బెంగుళూరులోని పి. టి. సి. చిట్ ఫండ్ కంపెనీ ముఖ్య పట్టణాల్లో కాళహస్తి, మదనపల్లి తాడిపత్రి, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాలోని గూడూరు పట్టణాలలో అనేకుల నుండి వేలాది డబ్బులు వసూలు చేసి, ఆఫీసులు ఎత్తి మోసగించినట్లు ఫిర్యాదులు పంపియున్నా పోలీసు శాఖ ఏ చర్య తీసుకొనక, వారిని కాపాడుతున్నందుకు ఖండించుటకై

Mr. Deputy Speaker:—Cut motion moved.

Sri R. Satyanarayana Raju :—Sir, I move;

Sri P. Seshavatharam

Sri Md. Rajab Ali

Sri U Malsoor

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాష్ట్ర వున్నత న్యాయ స్థానము, తరిమెల నాగిరెడ్డిలాంటి డిటెన్యూలను విడుదల చేసినా, ప్రభుత్వం వారిని, మరో 80 మందిపై కుట్ర కేసులు బనాయించుతూన్న దారుణ దమననీతిని ఖండించుటకై, తక్షణమే కేసులను వుపసంహరించుకొని విడుదల చేయమని కోరుటకై.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri R. Satyana ayana Raju:- Sir, I move:

Sri P. Seshavatharam

Sri Md. Rajab A'i

To reduce the allotment of Rs. 13 62,72 700 for Police by Rs. 100

చిత్తూరు జిల్లా, శ్రీ కాళహస్తి తాలూకాలో స్టేషన్ హవుస్ ఆఫీసరుగా ప్రమోషను చేయబడిన వ్యక్తిపై అనేక, ఆరోపణలుండియు, ఆ తాలూకాలో ప్రభుత్వ భూములు, పల్లకూలలో సాగుచేయుచుండియు. దాదాపు 10 సంవ్సరాలుగా యీ పట్టణంలోనే వుంటున్నా ఆతనిని అక్కడే వుంచిన ప్రభుత్వ పాలిక పై ఖరిని విమర్శించుటకు.

Mr Deputy Speaker :—Cut motion moved.

Sri Y. Venkat Rao :—Sir, I move:

Sri M. Ch. Nagaiah

To reduce the allotmeat of Rs. 13,62,72,700 for Police by Rs. 100

For failure to maintain Law and Order situation in the State.

Mr. Deputy Speaker : - Cut motion moved.

Sri M. Ch. Nagaiah :—Sir, I move :

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

రాష్ట్రములో పోలీసువారికి సరి అయిన జీతములు యిచ్చే విషయం పెంచనందున అవినీతికి తోడ్పడుటకు గరి అగుచున్నారని తెలిసి ప్రభుత్వము అమలు చేయుటలో విఫలమైనందున ప్రభుత్వమును విమర్శించుట.

Mr. Deputy Speaker : —Cut motion moved.

Sri G. Satyanarayana Rao :—Sir, I move :

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

For not providing proper facilities to the police by vehicles and with other amenities.

Mr. Deputy Speaker : - Cut motion moved.

Sri R. Mahananda:—Sir, I move:

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

Government failed to enhance D. A. and T. A. to Police constables & Head Constables and also rent free quarters and also failed to supply cycles.

Mr. Deputy Speaker :—Cut motion moved.

Sri R. Mahananda : —Sir, I move:

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

Government failed to locate a Police Station at Mundlanoor, Darsi Taluk, Ongole District even though there are Government buildings.

Mr. Deputy Speaker:—Cut motion moved.

Sri R. Satyanarayana Raju :—Sir, I move:

Sri B. Narasimha Reddy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

నక్సలైట్ల నాయకులు, నాగిరెడ్డి వర్గ రాలను హై కోర్టు ఎదురల చేసి నప్పటికి వారిపై కుట్ర కేసును బనాయించినందుకు నిరసనగా—

Sri R. Satyanarayana Raju:—Sir, I move.

Sri B. Narasimha Reddy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

నక్సలైట్ల సమస్యను రాజకీయంగా పరిష్కరించే బదులు పోలీసు బలంపై ఆధారపడి నిరపరాధుల్ని విచ్చల విడిగా కాల్చిచంపే హత్యాకాండను కొనసాగిస్తున్నందుకు—

Sri R. Satyanarayana Raju :—Sir, I move.

Sri B. Narasimha Reddy

To reduce the allotment of Rs. 13,62,72,700 for Police by Rs. 100

సరస్వత్ర నిరసించబడి అపఖ్యాతిపాలైన పి. డి. ఆక్ట్ను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మారుస్తున్నందుకు నిరసనగా —

Mr. Deputy Speaker :—Cut motions moved.

Mr. Deputy Speaker:—Now the House stands adjourned to meet again at 4 p. m. today.

(The House then adjourned till Four of the Clock)

(The House reassembled at Four of the Clock)

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### BHARGAVA COMMITTEE ON TELANGANA SURPLUSES

261—

* 44 (1764) Q.–Sarvasri P.O. Satyanarayana Raju, S. Vemayya, Poola Subbaiah and Dr. T.V.S. Chalapathi Rao :– Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government is in receipt of a copy of the report of the Bhargava Committee on Telangana Surpluses ; and

(b) if so, whether a copy of it would be placed on the table of the House ?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir.

(b) Copy has already been placed on the Table of the House.

ఈ ప్రశ్న, ఇది రాకమునుపు వేసినటువంటి ప్రశ్న.

Copies have been distributed and the Assembly is likely to debate on some evening as the Leaders may fix some time.

Sri V. B. Raju :—I would like to remind the hon. Chief Minister one thing. I put a question whether this Government has been consulted by the Government of India in the determination of terms of reference to the Committee and the Chief Minister promised to answer after verifying the records.

Sri K. Brahmananda Reddy :—No, Sir. As you know, in the determination of terms of reference we were not consulted. But subsequently the Chairman of the Regional Committee made some representation and that was taken into account.

Sri V. B. Raju :—Did the Government at least after the announcement request the Government of India to amend the terms of reference suitably?

Sri K. Brahmananda Reddy :—There was no need for this Government to make any representation. So far as Bhargava Committee Report is concerned, this Government has absolutely no say.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు ఏమైనా గవర్నమెంటు మార్చమని అన్నదా?

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి :—అది కాదండి, రీజినల్ కమిటీ వైస్ చైర్మన్ స్టేట్ అమెండ్మెంట్ ప్రపోజ్ చేసినారని మటుకు తెలుస్తుంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అంటె, వారు కోరిన మార్పు చేర్చారన్నమాట, దాని అర్థంబట్టి.

Sri K. Brahmananda Reddy :—That was taken into account. వారు ఏమి మార్పుచేశారో నేను ఇప్పుడు చెప్పలేను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు వారు ఏమికోరారు. అది ఏవిధంగా.....

Sri K. Brahmananda Reddy :—The debate will come.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డిబేట్‌కు మాకు ఇన్‌ఫర్మేషన్ కావాలండీ.

Sri K. Brahmananda Reddy :-I have no information about it

Sri N. Ramachandra Reddy :—Before the debate is taken up, it is better if the correspondence of the Regional Committee with the Prime Minister, the Union Home Minister, etc. is supplied so that it will facilitate discussion.

Sri K. Brahmananda Reddy :-I do not know about the Regional Committee affair. What they said, I do not know.

Sri N. Ramachandra Reddy :-whether there was any variation in the terms of reference also will be known if the correspondence is placed on the Table of the House.

Sri K. Brahmananda Reddy :—I do not know; I am not aware of the correspondence which the Chairman of the Regional Committee had with the Bhargava Committee.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇప్పుడు రీజినల్ కమిటీ వారు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు కొంత మార్పు చేయవలసిందనో, సవరించవలసిందనో వ్రాసినమీదట, మన గవర్నమెంటుకు ఏదైనా అక్కడ హోంమినిస్టర్లు నుంచి రెఫరెన్సు వచ్చిందా? వస్తే, ఆ రెఫరెన్సుమీద మన గవర్నమెంటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాసిందా?

Sri K. Brahmananda Reddy:—Just now I am not able to answer. I think, I will be able to answer during the discussion.

Sri A. Madhava Rao :—Has the Government considered this Bhargava Committee Report, and if so what is the view of the Government, and whether this Government is going to accept Bhargava Committee Report or Kumar Lalit Report ?

Sri K Brahmananda Reddi :—There is no Kumar Lalit Report; there was a report ; so far as the Bhargava Committee Report is concerned as such, it is not yet considered by the Government.

Sri V.B. Raju :—I would like to know whether there was any resolution of the Regional Committee which must have been sent to the Government of the State, that the terms of reference of Bhargava Committee should include all the decisions , agreements, understandings, etc., arrived at between leaders of this region and Andhra area? Is not the Chief Minister aware of it ?

Sri K. Brahmananda Reddi :—Some correspondence would have come, but that also was considered by the Bhargava Committee Report.

Sri V.B. Raju :—The hon. Chief Minister said that it was a matter between the Regional Committee and the Government of India ; in fact it is not so. I want to know whether the Regional Committee has not sent any resolution on this matter through the Government of Andhra Pradesh which resolution included that the terms of reference shall include all decisions, agreements, etc.,

Sri K. Brahmananda Reddi :-As I said, I do not know if there was any communication ; I cannot just now off-hand answer; but, so far as

the constitution of the Bhargava Committee. or the terms of reference, or its report, is concerned, this Government has absolutely no knowledge.

డాక్టర్ టి వి ఎస్. చలపతిరావు:—అధ్యక్షా, గవర్నమెంటు వారే ఈ కమిటీని అపాయింట్ చేశారని అన్నారు. మరి ఈ కమిటీవారి దెగ్గర మన స్టేట్ ప్రభుత్వంవారు సాక్ష్యము ఇచ్చారా లేదా? ఎందుకన్నానంటే పేజీ 83 గవర్నరు అడ్రెసులో మూడవ ప్లాన్ పీరియడ్‌కే 34 లక్షలు అక్యూమిలేట్ అయిందని అందులో గవర్నమెంటువారే చెప్పారన్నమాట. దానిని బేజు చేసుకోడానికి భార్గవా కమిటీ యెదుట, ఇంకా ఇతర సందర్భాలలో గవర్నమెంటువారు సాక్ష్యము ఇచ్చారా లేదా?

Sri K. Brahmananda Reddi:—No, Sir. Neither the Goverernment as a whole or any individual Member of the Ministry also-none of them have done anything excepting that Bhargva Committee came and asked some information, etc. or records, etc. of the departments, and they were given.

Sri P. Narsing Rao:—Under what statute this Committee has been appoined and is the Government of India competent to appoint such committee?

Sri K. Brahmananda Reddi:—I am told, Sir, that the Government of India is fully competent to appoint a Committee of this kind.

Sri P. Narsing Rao:—For any Government, either the State Government or the Central Government, whatever Committee or Commission is to be appointed, it should be on the basis of some statute. Uunder what statute and under what authority this Commission was appointed?

Sri K. Brahmananda Reddi:—This commission was appointed under the powers which the Government of India has got under the Constitution, etc.

(శ్రీ) కె. అంజనరెడ్డి (హిందూపూర్):—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 8 ముఖ్యమంత్రులు పాలించారు. దానిలో ఎవరెవరు ఎంతెంత ఖర్చు పెట్టారు, తెలంగాణా డెవలప్మెంటు కోసం. ఆ ఫిగర్సు ఇస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—అది భార్గవా కమిటీలోనే ఉన్నదండి. ఏ సంవత్సరంలో ఎంత ఖర్చు పెట్టినారు అనేది దానిలో చివర ఎనెక్సేలోచూస్తే మీకు తెలుస్తుంది. నాకు సంబంధించినంతవరకు, నేను ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ఈ రోజువరకు సుమారు 80 కోట్లు రూపాయలు అకనంగా ఖర్చుపెట్టినాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు ఈ భార్గవా కమిటీని ఏ స్టాచూచ్ క్రింద వేశారంటే చెప్పలేదు. అది వేసేముందు మన ఆంధ్ర నాయకులు అంతా సెంట్రల్ గవర్నమెంటువద్దకు వెళ్ళి ఇందిరాగాంధిగారిని, సెంట్రల్ గవర్నమెంటును ఇంటర్ వీన్ కమ్మని కోరారా? కోరితే, దానిమీద వారు ఒక నిర్ణయము చేశారా? అసలు మీకు హక్కే లేదని ఎవరైనా చెప్పారా? ఆ విషయము ప్రభుత్వానికేమైనా తెలుసునా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—యిప్పుడు అంటున్నారుగాని, యింతవరకు అక్కడ వచ్చిన ఏ నాయకులుగాని అనలేదు ఇది క్వశ్చన్‌చేస్తూ. మాకు వేసిన

విపరీతంగా పెరిగిపోయినవి. రంగులు, రసాయనాలు ధరలు విపరీతంగా పెరిగి పోయినవి. మాస్టర్ వీవర్స్‌వద్ద డబ్బు లేదు. చేనేత సహకార సంఘాలు సహాయం చేయడం లేదు. చేనేత పారిశ్రామికులంతా యీనాడు బజారున పడ్డారు. లక్షాలాది జనాభా యీ విధంగా బజారున పడిన తరువాత గాని, ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చిన తరువాత గాని మేము గుర్తించము అనే ప్రభుత్వ విధానం సరియైనది కాదు. మేము పది లక్షల రూపాయిలు అప్పు యిచ్చామని శాసన మండలిలో, మధ్యవెట్టే విధంగా మంత్రిగారు స్టేట్‌మెంట్ చేశారు. ఎప్పుడు యిచ్చారు? అక్టోబరులో యిచ్చారు. అక్టోబరు ఎనిమిదవ తేదీన జి. ఓ. పాస్ చేసి యిచ్చారు. ఆషాఢ మాసంలో, మాంద్యంవస్తే, ఆ మాసంలో సహాయపడవలసినదని ప్రభుత్వాన్ని అడిగితే రిబేటుగా యివ్వవలసిన డబ్బును ముందుగా యిచ్చి వడ్డీ వసూలు చేశారు. అప్పుడే దానిని తిరిగి యిచ్చి వేశాము. ఫిబవరి పదవ తేదీన అయిదు లక్షల రూపాయిలు తిరిగి యిచ్చి వేశాము. తక్కిన అయిదు లక్షల రూపాయిలూ—ఆంధ్ర చేనేత సహకార సంఘానికి యివ్వవలసిన రిబేటు క్రింద ఎడ్జస్టు చేయవలసినదిగా చెప్పాను. అయితే కొన్ని లక్షల రూపాయిలు మేము డిపోస్ పెట్టడానికి సహాయం చేస్తున్నామన్నారు. ఇది శుద్ధ అబద్ధం. అబద్ధం అనేమాట వాడవచ్చునా? పార్లమెంటరీ అవుతుందా? కాదంటే, అది సత్యదూరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఎక్కడ? ఏ పరిస్థితులలో విక్రయ సంఘాలను పెట్టడానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నది? ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పవలసినదిగా కోరుతున్నాను. 280 లక్షల రూపాయిలకు గ్యారంటీ యిచ్చాను రిజర్వ్ బ్యాంకు వారికి. అందువల్ల సహాయానికి లోటులేదని చెప్పవచ్చు; అయితే ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మంజూరు అయిన ఋణం ఎంత? 69 లక్షలు మాత్రం మంజూరు అయినది. అయితే స్టేట్ కో-ఆపరేటివ్స్ నుంచి, జిల్లా పరిషత్తులనుంచి యీ ఋణం ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు చేరుతున్నదా? చేరితే ఎంతవరకు చేరుతున్నది? ఆ వివరాలు లేవు. రిజర్వ్ బ్యాంకుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్యారంటీ యిచ్చినప్పటికీ 15 కోట్ల రూపాయలకంటే మించి రైతులకు ఎందుకని ఋణాలు యివ్వలేకపోతున్నారు? మన రాష్ట్రంలో వున్న దాదాపు యీ 80 బ్యాంక్సులో 18 బ్యాంక్సు ఓవర్‌డ్యూ కావడంవలన రిజర్వ్ బ్యాంకు నుండి పరపతి తెచ్చుకునే పరిస్థితి లేక యీ విధమైన దుస్థితి ఏర్పడింది. అందువలన, చేనేత పరిశ్రమకు సంబంధించి గ్యారంటీ యిచ్చాము అని అంటే దానివలన ఏమిటి సంతృప్తి? ఈ 48 లక్షల రూపాయిలైనా ప్రాథమిక చేనేత సహకార సంఘాలు పుపయోగించుకుంటున్నాయా? అంటే—మొన్ననే యీ విషయమై చాలా మంది చెప్పారు. 78 లక్షలు 69 మార్చి 31 నాటికి యివ్వాలని చెప్పారు; యీ సంవత్సరం పడగలకూపఖ్యాలకూ యిచ్చిన రిబేట్ 24 లక్షలు అని చెప్పారు. మొత్తం 102 లక్షల రూపాయిలు యీనాటికి ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెప్పిన రిబేటు క్రింద యివ్వవలసినది వున్నది. కాని, ప్రభుత్వం చారు యీనాడు రిలీజ్ చేసిన మొత్తం 12.15 లక్షలు. ఇందులో ఏదయినా తేడా

వుంటే, మీరు ఏ శిక్ష వేసినా అనుభవిస్తాను. అంటెలిగారడితో, కానూన్‌ను మళ్ళపరచాలనుకోవడం, దేశాన్ని మళ్ళపరచాలనుకోవడం, తద్వారా ఏదో ప్రయోజనాన్ని సాధించుకోవాలనుకోవడం ప్రభుత్వానికి సరియైన విధానం కాదు. ఏ ప్రభుత్వానికీ యిది సరియైన నిర్ణయం కాలేదని మనవి చేస్తున్నాను అందుచేత, రెండు మూడు నెలలుగా చేతకొలది చేసిన పరిశ్రమలు నిరుపయోగమై, లక్షలాది మగ్గాలపై బట్ట నిలబడిపోయి వారు దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు. కాని, ప్రభుత్వం మాత్రం ఎంతమాత్రమూ సానుభూతితో యీ విషయాన్ని ఆలోచించడానికి ప్రయత్నించకపోవడం మాత్రం చాలా దురదృష్టకరమైన విషయం. గత సంవత్సరం ఎక్కడనో, ఏజెన్సీ ప్రాంతంలో, అక్కడ వున్న 50 వేల మంది ట్రైబల్స్, వారిలో అసంతృప్తి ఏర్పడగా ఫలితంగా, అక్కడ నక్సలైట్స్‌లో చేరితే ఇప్పుడు 50 లక్షలు, 70 కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రకటిస్తున్నారు —ఎవరయితే ఆక్రమాలకు, అన్యాయాలకూ, దౌర్జన్యాలకూ దిగుతారో అప్పుడు గాని వారి విషయం ఆలోచించని విధంగా యీ ప్రభుత్వం ప్రవర్తించడం, ఎవరయితే కష్టాలపడుతూ, నానా రకాలైన యిబ్బందులు పడుతూ, ప్రజాస్వామిక పద్ధతులద్వారా తమ కష్టాలను, నష్టాలను గూర్చి చెప్పుకోవాలని ప్రయత్నిస్తారో, వాటి పరిష్కారానికి ప్రయత్నించవలసినదిగా కోరుకుంటూ వుంటారో వారి విషయం మాత్రం యీ ప్రభుత్వం పట్టించుకోదని తెలిసిపోతున్నది. ప్రభుత్వం గనుక యిదే వైఖరిలో గనుక కొనసాగించినట్లయితే యీ దేశంలో ప్రజాస్వామ్యానికే తప్పని సరిగా ప్రమాదం వస్తుందని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఆర్. మహానంద ;—అధ్యక్షా, ఇప్పుడే కోటయ్యగారు చెప్పారు.—ఇప్పుడు మన రాష్ట్రంలో దాదాపుగా 2' కోట్ల రూపాయలు ఖరీదు చేసే బట్ట నిలబడిపోయింది. దీనివలన, యీ పరిశ్రమపై ఆధారపడి వున్న అనేక లక్షల మంది చేనేత పారిశ్రామికులు—వారు అనేక కులాలకు సంబంధించినవారు—వారికి యింకొక పనిచేతకాదు. యీ పని చేసుకొని బ్రతకడానికి వీలులేక పోతున్నది. అందువలన, వారు అనేక కష్టాలకు లోను కావడం జరుగుతున్నది ఇందులో అనేకమంది చనిపోవడం కూడా జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో తుఫాను రావడం, గందరగోళం జరగడం, దీనితో బ్రతుకు మరీ దుర్భరమైనది. ప్రభుత్వం వారికి నూలు సప్లయ్ చేయడం గాని, మగ్గాలు యివ్వడంగాని, ఇతరత్రా ఎటువంటి సహాయం చేయకపోవడం వలన, వారి పరిస్థితి దుర్భరమై పోయినది. ఈ పరిస్థితులలో 15, 20 రోజుల నుంచి యీ నూలు ధరలు పది, పదిహేను పర్సెంటు వరకూ పెరిగినవి. అసలు, మిల్లుకు—యీ చేనేత పారిశ్రామికులకు సంబంధించి ప్రభుత్వం పక్షపాతంతో ప్రవర్తించడం వలన వారి పరిస్థితి మొదటినుండి నికృష్టంగానే వున్నది. ఇప్పుడు ప్రత్యేకంగా ఏర్పడిన యీ పరిస్థితులలో వారిబ్రతుకు మరీ దుర్భరమైనది. వారు చాలా బాధపడుతున్నారు. ఇంక, బ్యాంకుల నుండి యిస్తున్నామన్నారు. కాని బ్యాంకుల నుండి, వారికి రావలసిన దానిలో నుండి నాలుగోవంతు కూడా వారి చేతికి రక్కడం లేదు. ఈనాడు 20 కోట్ల ఖరీదుగల బట్ట నిలబడిపోయింది. దీనిని ప్రభుత్వమైనా

భరీము చేసే పరిస్థితి ఏర్పాటు చేయాలి. చేనేత పరిశ్రమకు సంబంధించి, దానికి ఎంత ప్రాముఖ్యం యివ్వాలని గాంధీ గారు చెప్పారో మనకు తెలుసు. కాంగ్రెసు ప్రభుత్వమే యీ విధంగా ఈ పరిశ్రమను చూడడం చాలా దురదృష్ట కరమైన విషయం. అందువలన నేను మనవి చేసేదేమిటంటే—వెంటనే వారికి యివ్వవలసిన రేటును యివ్వండి, రెండవది, నిలువున్న ఒట్టను ప్రభుత్వమే కొని యితర రాష్ట్రాలకు యితర దేశాలకు ఎగుమతి చేయడానికి సత్వర చర్యలు తీసు కోవాలి. అటువంటి సదుపాయం కలిగించవలసిన అవసరం ఎంతయినా ఉన్నది అక్కడ చాలా విపరీతమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. మంత్రి గారికి కూడా తెలుసు. ఈసందర్భంలో ప్రభుత్వం ముందుకువచ్చి. చాలా వుదారంగా వ్యవహరించవలసిన అవసరం ఉన్నదని, యీ విషయాన్ని చాలా తీవ్రంగా ఆలో చించాలని కోరుతున్నాను.

(శ్రీ సి. వి. కె రావు :—అధ్యక్షా ఇది మన రాష్ట్రంలో కొండ జాతులకు సంబంధించిన నిరుద్యోగ సమస్య. కొండజాతుల వారికి యీనాడు తిండిలేక ఈ నాడు మలమల మాడిపోయే పరిస్థితి వున్నదో ఆదే విధంగా తమంతట తాము పని చేసి, అమ్మకంచేసుకొనే 30 లక్షల చేనేత పారిశ్రామికులకు యీనాడు తిండిలేని దుస్థితి ఉన్నదంటే దీనికి ప్రభుత్వ పరిపాలనా విధానమే కారణమని స్పష్టం చేస్తు న్నాను. వారు తయారుచేసిన సరుకు 20 జిల్లాలోనూ లెక్కచేసుకొంటే 20 కోట్ల రూపాయలది ఉన్నదికదా. ఈనాడు ఆ సరుకును విడుదల చేయడానికి ప్రభుత్వం తగిన కార్యక్రమాలు వేయాలి. లేకపోతే వారు నిరుద్యోగులై బెగర్సువలె అయిపోయే పరిస్థితి వున్నదని చేనేత పారిశ్రామిక నాయకుడు ప్రగడ కోటయ్యగారు చెబుతున్నారు. పైస్థాయిలో ఉన్న చేనేత పారిశ్రామికులను యిటువంటి దుస్థితికి, దుర్దశకు యీ ప్రభుత్వమే తెచ్చిపెట్టింది యీ మూడు సంవత్సరాలనుంచీ. ఈ శాసనసభలో పదేపదే చేనేత పారిశ్రామిక ప్రతినిధులు ఎలుగెత్తి చెబుతున్నప్పటికి కూడా ప్రభుత్వం తమకు కాదన్నట్లు ప్రవర్తిస్తోందంటే యిది చాలా దురదృష్టకరమైన విషయం. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసు కొని, యీ కార్మికుల యొక్క 20 కోట్ల రూపాయల విలువగల దుస్తులను వెంటనే యితర ప్రాంతాలకు ఎగుమతి చేయించి, వీరికి పనిపాటలు కల్పించాలని కోరుతున్నాను.

చేనేత సహకార చక్కెర ఫ్యాక్టరీల మంత్రి (శ్రీ ఎ. భగవంతరావు) :—అధ్యక్షా, నేను యీ స్టేటుమెంటు చదవడానికి బదులు నోటు తెలుగులో చెబు తాను. ముందుగా 'it is a case of much a do about nothing' అని మనవి చేస్తున్నాను. చేనేత పరిశ్రమకు సంబంధించినంతవరకూ సహకారరంగం మాస్టర్ వీవర్స్ రంగం అని రెండు వున్నాయని ప్రగడ కోటయ్యగారికి, ఇతర మిత్రులకూ కూడా తెలుసు సహకార రంగానికి సంబంధించిన కార్యక్రమాల మీదనే ప్రభుత్వానికి సంబంధం వుందనే విషయం వారికి కూడా తెలుసు మాస్టర్సు వీవర్సుకు సంబంధించిన కార్యక్రమాలకుగానీ, వారు చేసే ప్రొడక్షనుగాని, ఉత్పత్తి అయిన సరుకు అమ్మకం చేయడంలో గాని ప్రభుత్వానికి ఏమి సంబంధం.

లేదనే విషయం వారు తృణీకరించకూడదు, గమనంలో పెట్టుకోవాలి. సహకార రంగంలో అన్యాయాలు జరుగుతున్నాయనీ, సహకార రంగం సరిగా పని చేయడం లేదనీ—మాస్టరు వీవర్సును గురించి చెబుతున్నప్పుడు ప్రగడ కోటయ్య గారు దానికి అడ్డం వచ్చిన సంగతి కూడా బాహాటంగా తెలిసినదే సహకార రంగానికి సంబంధించినంతవరకూ ఒక కోటి 80 లక్షలు మాత్రమే స్టాక్స్ ఉన్నాయనే విషయాన్ని.....

(శ్రీ) ప్రగడ కోటయ్య :—గవర్నమెంటుకు రాష్ట్రంలో వున్న చేనేత పారిశ్రామికులపట్ల బాధ్యత లేదనా ? సహకార రంగంలో వున్న పారిశ్రామికుల విషయమే ప్రభుత్వం ఆలోచిస్తుంది, బయటా వారి విషయం ఆలోచించేదనా ?

(శ్రీ) ఎ. భగవంతరావు :—కోటయ్యగారు ఆలోచించడం లేదు—యిరవరకు.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—ఇప్పుడు వారి సంగతి కావలసియున్నది.

(శ్రీ) ఎ. భగవంతరావు :—కోటయ్యగారు చెప్పేది.... ఆ చెప్పినమాటలు .....

(శ్రీ) ప్రగడ కోటయ్య :—చాలా అపార్థం కల్పించే మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో సహకార రంగానికి మాత్రమే పరిమితం కాలేదు. ఈవేళ చేనేత సహకార సంఘాలలో పనిచేస్తున్నవి 50 వేల మగ్గాలకంటే లేవు. 4 లక్షల 50 వేల మగ్గాలు బయట పని చేస్తున్నవి. He owes a duty to all handloom weavers whether they are in the Co-operatives or outside the Co-operatives

(శ్రీ) ఎ. భగవంతరావు :—జనరల్‌గా వున్న పరిస్థితి గురించి ప్రభుత్వానికి సంబంధం లేదనే మాట అక్కరలేదు. మాస్టర్ వీవర్స్ నాకు ఒక మెమొరాండం యిచ్చారు. ఏ వేళ తీరిక మీతో డిస్కస్ చేస్తానని వారికి నేను ఒక నోటీసుకూడా పంపించాను. వారు కేటగారికల్‌గా ఆ మెమొరాండంలో ప్రగడ కోటయ్య గారి అబ్జర్వేషన్సు ఏవిటో చెప్పారు.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—అలాంటి వారందరికీ—వారు వారి మిత్రుల దగ్గరకు వెళ్ళి ప్రాయించుకొంటూ ఉంటారు.

(శ్రీ) ఎ. భగవంతరావు :—అటువంటివి వారు మాట్లాడడం మంచిదికాదు. నాయకుడుగా చెప్పవలసిన మాటకాదు అది.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—నేను అడిగేది ఏమిటి ? వారుచెప్పేదిఏమిటి ? How you are going to assist and help to release the stocks ? That is a duty of the Government. Government owes to them.

(శ్రీ) ఎ. భగవంతరావు :—గవర్నమెంటు సెక్టారు వారికితెలుసు. గవర్నమెంటు కార్యక్రమం, చేస్తున్న పని తెలిసి కూడా వారు మిస్‌లీడ్ చేయడం మంచిది కాదు. ప్రభుత్వం కో—ఆపరేటివ్ రంగంలో వున్న పరిస్థితివి గమ

నించుకుంటూ పోవలసివున్నది. మాస్టర్ వీవర్స్ కార్యక్రమం మన ఆంధ్రలో లేదు.

Sri Pragada Kotaiah :—This is a very serious situation where the Government will have to step in and help the handloom weavers all over the State. You can frustrate the mass weavers or other weavers.

(శ్రీ) ఎ. భగవంతరావు :—నేను చేయడంలేదు, ప్రభుత్వానికి అట్లా చేయవలసిన అవసరంకూడా లేదు. ఉన్న పరిస్థితి చెబుతున్నాను, అంతే

(శ్రీ) ఆర్. మహానంద :—అధ్యక్షా, వారి అభ్యంతరాలు తగువుపడ్చి అసలు సమస్య పోయింది.

(శ్రీ) ఎ. భగవంతరావు :—స్టాక్సుగురించి నేను కోఆపరేటివు రంగములో వున్నదానిని గురించి చెప్పాను. మాస్టరు వీవర్సు రంగంలో వున్న స్టాక్సుకు సంబంధించిన లెక్కలు లేవు. నేను చెప్పవలసిన అవసరం లేదు. కోటయ్యగారు చెప్పిన అంకెలు తప్పో రైటో నేను చెప్పటానికి సిద్ధంగా లేను. యారన్ రేట్సు పెరిగాయన్నారు. చదువుతాను—వదిపౌనుల బండిలు 20 రూపాయలు. సికింద్రాబాదు యారన్ మార్కెటులో వున్న రేటు యిది. 88-7-5-26 డిసెంబరు 69 నాటికి 84 రూపాయలు.

| | | |
|---|---|---|
| 40 count | 41 | December, 1969 |
| | 47 | at present |
| 60 count | 58 | December 1969 |
| | 61 | at present |
| 80 count | 94 | December 1969 |
| | 100 | at present |
| 100 count | 110 | December 1969 |
| | 121 | at present |

Therefore, the increase in rates in most of the counts of yarn is marginal.

Sri P. Kotaiah :—If we are increasing from the month of November—if you kindly give those figures I can prove that. ధరలు సంవత్సరం పొడుగునా సర్వ సాధారణంగా ఒకేవిధంగా వుంటాయి. పెరగడం ఎప్పుడు ప్రారంభమైంది? వారు ఫిబ్రవరి ఫస్ట్‌నుంచి యిస్తున్నారు. నవంబరు ఫస్ట్‌నుంచి తీసుకుంటే ఆధరలు ఎట్లా పెరిగాయో నాదగ్గర స్టేటుమెంట్సు వున్నాయి. నేను అది ప్రూవ్ చేయగలను. 40 నంబరు 50 రూపాయల వరకూ వెళ్ళింది. వారు 47 రూపాయలు చెబుతున్నారు. 80 వ నంబరు 104.75 రూపాయలవరకూ వెళ్ళింది. 100 నంబరు 138 రూపాయలకు పైగా వెళ్ళింది ఇది 25-2-70 నాటి పరిస్థితి. చీరాల విషయం....

(శ్రీ) ఎ. భగవంతరావు :—చీరాల నవంబరు 69 లో 20 కౌంటు 32 రూపాయలు వున్నది. ఇప్పుడు 35 రూపాయలు. 26 క్రింద 32 క్రింద నేమ్ రేట్సు. 40 వ నంబరు నవంబరు 69 లో 41 రూ. లు, యిప్పుడు 47 రూ. లు. 60 కౌంట్సు నవంబరు 69 లో 58 రూ. లు, యిప్పుడు 61 రూ లు. 80 వ నంబరు నవంబరు 69 లో 84 రూపాయలు, యిప్పుడు 90 రూపాయలు. 100 నంబరు యిప్పుడు

115 రూపాయలు. అందువల్ల పెరగలేదని కాదు. పెర డాటా అవకాశముంది. 12-2-70 న నేను ఒక సమావేశం కాల్‌ఫర్ చేసినప్పుడు వారు ప్రధానమంత్రిగారి పెట్టిన రిప్రజెంటేషను ఆ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. రేట్లు పెరుగుతున్నాయనే విషయంకూడా అడుగడం జరిగింది. Immediately I directed the Special Secretary, Industries to contact them. He did it. He verified it. As a result of which, yarn..... దేశంలో మార్కెట్‌లో వున్న కాటన్ ధర పెరిగిపోయింది కాబట్టి యార్న్ ధర కూడా పెరిగింది. ఇప్పుడు కొంత కాటన్ ఇంపోర్టు చేసుకోబోతున్నాము, దాని వల్ల కొంతవరకు తగ్గవచ్చు అని ఎక్స్‌పైల్స్ కమీషనరు సమాధానం చెప్పారు. 28-2-70 న మళ్ళీ డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ ఎక్స్‌పైల్స్ కమీషనరుకు ఒక లెటరు వ్రాశారు. తొందరగానే ధరలు తగ్గవచ్చునని వారి ఇన్‌ఫర్మేషన్. ఇండియా గవర్నమెంటువారు కాటన్ ఇంపోర్టు చేస్తున్నారని అడిగినప్పుడు తరువాత ధరలు తగ్గవచ్చునని ఈవేళ మార్నింగ్ రేడియోలో విన్నాను. కాటన్ ధర తగ్గినప్పుడు యార్న్ ధర తగ్గడం సహజంగా జరిగేదే. ఇది పర్మనెంట్ ఫీచర్ కాదు. యార్న్ ధర కొద్దికాలంలో తగ్గుతుందని చెప్పదలచుకున్నాను. కెమికల్స్ విషయం చెప్పారు. Stocks of Hydro-sulphate and Sodium Nitrate మన వద్ద వున్నాయి మార్కెట్ రేటు రూ. 40 లు. It has gone down to Rupees twenty in open market. ఈ కలరింగ్ డైస్, కెమికల్స్ విషయంలో ప్రత్యేకమయిన పరిస్థితి. మన దేశంలో మన రిక్వైర్‌మెంట్సుకు కావలసినవి దొరకడం లేదు. మన దేశంలో మూడు ఫాక్టరీలున్నాయి. ఇండిజీనియస్ ప్రొడక్షను ఫారన్ ప్రొడక్షనుకంటె క్వాలిటీ తక్కువని వాటిని వాడడంవల్ల ఉత్పత్తి అయే రంగు సరిగా నిలవడంలేదనే విషయం ప్రభుత్వానికి తెలుసును. మిత్రులందరికి తెలుసును. ఈ కలర్స్ ఎట్లా ప్రొడ్యూస్ చేయాలి, సపరేట్ ఫాక్టరీ పెడితే మంచిదా అనేది ప్రభుత్వ ఆలోచనలో ఉన్నసంగతి మిత్రులందరికి తెలిసినసంగతే.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఉన్న బట్టలను విడుదల చేయడానికి ఏంచేయాలో చేస్తున్నారనేదానికి చెప్పలేదు. ప్రధానమైన సమస్య రాష్ట్రంలో బట్టలు నిలబడిపోయాయి. నిరుద్యోగం వచ్చింది. మద్రాసులో ఈ విధంగానే నిలబడిపోయి వుంటే ఇండియా గవర్నమెంటుకు రాస్తే లాల్‌బహదూర్ శాస్త్రిగారు 50-75 పర్సంటు వాల్యూమీద ప్రొక్యూర్ చేయించి ప్రొడ్యూసర్ అమ్ముకునే సహాయం కలుగచేశారు. ఏదైనా ఆ విధంగా సహాయం చేయాలి. ఋణం ఇచ్చి, యితర విధాలుగాను సహాయం చేయాలి. They have to help us. Unless they help us, how can they solve. మూలు ధరలు పెరిగాయనే సంగతి వారికి తోచిన విధంగా వారు అంగీకరించారు. సంతోషం. ఎక్స్‌పైల్ కమీషనరుగారితో మాట్లాడాము అన్నారు. సంతోషం. మాట్లాడినంతమాత్రంచేత ప్రయోజనంలేదు.

శ్రీ బి. నిరంజనరావు :— దక్షిణ రాష్ట్రం. స్టాక్స్ ఎక్కువైపోయిన సంగతి గుర్తించి అవి రిలీజు కావడానికి తరుణోపాయం చూడాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎ. భగవంతరావు :— వీవర్స్, మాస్టర్ వీవర్స్ గురించి నేను చెప్పేది.

Sri P. Kotaiah :—The Government will have to consider about all the producers. He is going against the very fundamentals.

(శ్రీ) ఎ. భగవంతరావు :— క్లాత్ ప్రొడక్షన్, సేల్ అనేది కంట్రోల్డ్ కమోడిటీకాదు. ఫ్రీ మార్కెటు. ప్రభుత్వం రెస్పాన్సిబిలిటి వహించమనడం ఎంతవరకు సబబో చెప్పాలి.

Sri P.Kotaiah :— The Government will have to come in when there is difficulty. In normal times we won't approach. ఫ్రీ మార్కెటు అంటారు, గవర్నమెంటు కు సంబంధంలేదంటారు. It is an irresponsible way of dealing.

Sri A. Bhagavantha Rao :— I take objection to what Mr. Pragada Kotaiah says. I am not irresponsible. The hon. Member, on the other hand is irresponsible making a statement about the Government.

Sri P. Kotaiah :—What about 10 lakhs. ఆ బండారం కాస్త చెప్పాను. అది అక్కడ కౌన్సిలులో అడిగే వారెవ్వరూ లేకపోతే 10 లక్షల లోన్ అన్నారు. అది ఇక్కడ విత్ డ్రా చేసుకున్నారు. Because that loan was already repaid. That was given in October. As far as the rebate is concerned, the Government owes 90 lakhs of rupees. అంకెల గారడీతో జనాన్ని దేశాన్ని ఎంతకాలం మభ్య పెడతారు? The Government as on to-day owes 90 lakhs of rupees. Let them pay it.

Mr Vice Chairman :—Have yon got anything to say regarding unemployment ?

Sri A. Bhagavantha Rao :— Regarding unemployment, there is absolutely no unemployment in the State, so far as handlooms are concerned.

Sri P. Kotaiah :—Let him come to Chirala. I will show how many weavers are unemployed and how many are starving. ఈ విధంగా ఇలా రెస్పాన్సిబుల్ గా మాట్లాడిన తరువాత చెప్పగలిగిందిలేదు. నాతో వస్తే ఎంతమంది తిండి లేకుండా ఉన్నారో చూపించగలను. Let him accompany me.

Sri A. Bhagavantha Rao :— Unemployment with reference to other matters. I know the figures and the state of affairs also.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

### VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XII Jails; Rs. 1,16,77,000

Demand No. XIII Police; Rs. 13,62,72,709

(శ్రీ) ఎమ్ మానిక్‌రావు :—అధ్యక్షా, జైలు డిపార్టుమెంటు గురించి కొన్ని విషయాలు మాట్లాడదలచుకున్నాను. I am condemning actually

this Jail Department and the demand also. I want to put some suggestions to the Minister. ముషీరాబాదులోనిది కాని చంచల్‌గుడాలోనిది కాని రాజమండ్రిలోనిది కాని మన రాష్ట్రంలో ఉన్న సెంట్రల్ జైళ్ళు పరిస్థితి గత 30-40 సంవత్సరాలుగా చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంది. రాజమండ్రి సెంట్రల్ జైలులో కనీసం 50-60 సంవత్సరాల బిల్డింగ్స్ 100 సంవత్సరాల బిల్డింగ్సకూడా ఉన్నాయి. గవర్నమెంటునుంచి వచ్చిన Demand లో వ్రాసారు. It is gratifying to note that despite the financial handicaps and due to low priority to this department has been getting, the Jail Administration with its heavy responsibility of safe custody of offenders, who are dangerous to society.... ఈ శాఖ గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఈ శాఖకు తగిన ఫండ్స్ ఇవ్వడం లేదు. నేను ఈ మధ్యనే జైలులో ఉండి వచ్చినాను. అక్కడ అన్ని రకాల మనుష్యులు జైలులో ఉన్నారు 5-10 సంవత్సరాలు కమిట్ అన వారున్నారు లైఫ్ లాంగ్‌గా ఉన్న వారున్నారు. గవర్నమెంటు 50 లక్షలు డైటింగ్ క్రింద పెట్టారు ఎ క్లాసు ప్రిజనర్‌గా కాక సి క్లాసు ప్రిజనర్‌గా ఉన్నాం. అక్కడ డైట్ ఏ పద్ధతిలో అస్తున్నారంటే పశువులుకూడా తినలేని పద్ధతిలో ఇస్తున్నారు. మొన్న సాంపిల్ తీసుకుని చూపించాను. The Government intentionally want a second class type of quality things to be supplied to the Jail Department. I am talking about the Rajahmundry Jail. ప్రాదుట ఏదో కొంచెం పెడతారు, మరల సాయంత్రం కొంచెం పెడతారు. Highest deaths in Andhra Pradesh occur in Rajahmundry Jail. Why? I request the Minister to note down this. పాపం వారికి అన్నం పెట్టడం లేదు. పెట్టక పెట్టక పెడితే కొంతమంది దానిని తీసుకని పెళ్ళి అన్నం ముద్ద అమ్ముకుంటారు. రాజమండ్రి జైలులో పరిస్థితి ఇది. హైదరాబాదు ఎల్లాలో డైటింగ్‌కు ఎఫ్. సి. ఐ. నుంచి బియ్యం తెప్పిస్తున్నారు. రేషను షాపులో ఇస్తున్న బియ్యం పనికిరాకుండా ఉంది. Worst quality of rice is supplied from the Food Corporation of India. ప్రజలు మొత్తుకుంటున్నారు. బైట ఉన్న రేటుకు ఎఫ్. సి. ఐ. రేటుకు డిఫరెన్సు ఉంది. ఈ కెండర్లలో సెకండ్ క్వాలిటీ తెప్పించే పద్ధతి మార్చి మంచి క్వాలిటీ తెప్పించాలి. సూపర్ వైజరు ఉంది, అనేక సొసైటీలున్నాయి. మంచి రకాలున్నాయి. అక్కడ ఉండే కాన్విక్ట్స్‌కైనా మంచి అన్నం పెట్టకపోతే న్యాయం చేసిన వారంకారని మనవి చేస్తున్నాను. బట్టల విషయం. మంత్రిగారికి ఆవర్ చ్యూనిటీ లేదనుకోండి. నాకు వున్న అనుభవము చెబుతున్నాను. రాజమండ్రి జైలులో వున్న ఖైదీలకు 2 డ్రెస్సులు యిస్తారు. ఆ రెండు డ్రెస్సులు 3, 4 నెలలుకూడ నడవదు ఇంత అధ్వాన్న పరిస్థితులలో జైల్సులో వుండవలసి వస్తున్నది. ఈ రోజున చంచల గూడా కాని, ముషీరాబాద్ జైలును కాని చూడండి. సంవత్సరము బొడుగునా నడవడము లేదు. డయెట్‌కి ఇంత ఖర్చు పెడుతున్నాము, గుడ్డలకోసము యింత ఖర్చు పెడుతున్నాము అని అంటారు కాని వాస్తవములో ఏమి జరుగుతున్నదో తెలుసుకొనరు. ఇదివరకు ఎట్లా జరుగుతున్నదో ఇప్పుడు అంతే జరుగుతున్నది.

మాస్టర్ సెల తరువాత ఈ పోర్టిఫోలియో ఎవరికి వెడుతుందో తెలియదు. ఢిల్లీలో వున్న జైలును 1958 లో కట్టారు. మోడరన్ సిస్టమ్‌లో కట్టారు. అక్కడ డయట్ సిస్టమ్‌కూడా బాగా వుంది. మహారాష్ట్రలో వంటి వుంటి కాని ప్రైసన్ వండించుకొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రైసన్ సరిగా యిచ్చే పరిస్థితులలో లేదు. సాయంత్రము 6 గంటలకు అన్నము వండితే అది మరునాడు ఉదయము 6 గంటలకు ఖైదీలకు యిస్తారు. వాసన వస్తుంది. దానిని ఎవ్వరూ తినలేరు. కాన్‌విక్ట్స్ వంట చేసుకొంటారు. ప్రతి జైలులోను 4, 5 మంది వంట చేసేవారిని పెడితే బాగా వుంటుంది. కాని ఎవరో వంట చేస్తారు, అన్నము ఎట్లా వుంది, స్టయి ఎటా వుంది అనేది ఎవరూ చూడరు జైల్సులో వున్న పద్ధతులను మార్చాలి. జువెనైల్ సర్టిఫైడ్ స్కూల్స్ వున్నవి 8-14 ఏళ్ల పిల్లలు చదువుకొనడానికి ప్రైమరీ స్కూల్స్ వున్నవి. స్కూల్ బిల్డింగు గవర్నమెంటుది లేదు. హైదరాబాదులో 250 మంది పిల్లలు వుంటే 100 మంది చదువుకొంటున్నారు. మిగిలిన పిల్లలు చదువుకొనే అవకాశము లేదు. బిల్డింగ్‌ని ప్రొవైడ్ చేయవలసిన అవసరము వుంది మిడిల్ స్కూల్స్, హైస్కూల్స్ పెడతామని అంటున్నారు. కొంతమంది పిల్లలు ఒయిటకు పోయి చదువుకొంటున్నారు. ఫీజు యిచ్చే అవసరము లేదు. వారికి పుస్తకాలు యివ్వరు నేను జూనియర్ సర్టిఫైడ్ స్కూల్స్ పిల్లలతో మాట్లాడాను. అక్కడ చదవడానికి పుస్తకాలు లేవు. ఆ స్కూల్సులో హిస్టరీ కేసురు ఒక్కరు వుంటారు. 250 ఎంకి ఒక్కరే వుంటారు. దానివల్ల పిల్లలు బాధ పడుతున్నారు. జైలు సూపరింటెండెంటు బాధ పడుతున్నారు. 20 సంవత్సరాల క్రితము కంటె ఇప్పుడు వర్క్ లోడు ఎంత పెరిగినా స్టాఫ్ మాత్రము అదే వుంది. జయిలర్, డెప్యూటీ జయిలర్, సూపరింటెండెంటు 10 రోజులు శలవు పైన పోవాలంటే డెప్యూటీ సూపరింటెండెంటు లేరు. ఆ కేటగరీ లేదు 20 సంవత్సరాలనాటి వున్న స్టాఫ్‌తోనే నడిపించాలి అంటే సాధ్యముకాదు. అందుచేత స్టాఫ్ ఎక్కువ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. జయిలర్ గ్రేడ్ రు. 200-400. పోలీసు డిపార్టుమెంటు డ్యూటీస్, వారి డ్యూటీస్ ఒక్కటే హైదరాబాదు స్టేటులో జైలు అథారిటీస్‌కి, పోలీసు అథారిటీస్‌కి జీతాలు ఒక్కటే వుండేవి. 1958 నుంచి మార్పు అయినవి అని వారు అంటున్నారు. అప్పటికంటె జీతాలు తక్కువ చేశారు అంటున్నారు. జయిలర్ కాని, డెప్యూటీ జయిలర్ కాని ఒక రేపిడో మెయిన్ టెయినే చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కోడర్ సిస్టమ్ మార్చాలి. ఈ పద్ధతివల్ల చాల అన్యాయము జరుగుతోంది. ప్రభుత్వము యిచ్చే డబ్బు వారికి దొరకడము లేదు. అందుకే నేను కోడరు వేరు తెచ్చాను. సెకండ్ గ్రేడ్ క్వాలిటీ మెయిన్ చేస్తున్నారు. అంటే బజారులో రు. 100, 120 లు వుంటే లోయెస్టు గ్రేడ్ quality, lowest rate that man is giving at Rs. 75 towords supply to the Jail. Thereby you can understand what grade the Contractor will supply to the Jail. You got Super Bazar. You call for tenders and supply good food, good cloth and provide good fecilities to the Jail. కో ఆపరేటివ్ సొసైటీలు వున్నవి. ఇక పోలీస్ విషయము చెప్పాలి.

మొన్ననే పి. డి. యాక్టు హాస్ చేశాము. పి. డి యాక్టు సెక్యూరిటీ ఆఫ్ స్టేట్ అన్నాము. ఇవి పరంగా ఉంది. ఎలగిడ లో ... ఎక్సైటిస్ చేసినది పాస్ చేసినది తమరు తెలుసు సెక్యూరిటీ ఆఫ్ ది స్టేటు అన్నారు సెక్యూరిటీ ఆఫ్ ది స్టేటు కాదు. జె. వి నరసింహారావుగారు ఆదిలాబాద్ పోతే రాత్రి రాత్రి 30 మంది అరెస్టు చేస్తారు. వెంకటస్వామిగారు ఖమ్మం పోతే 50, 100 మంది అరెస్టు అవుతారు. అది మీటింగ్ అంటే సెక్యూరిటీ ఆఫ్ది స్టేటు అంటారు. మిస్ యూజ్ చేస్తున్నాము. తెలంగాణా యాక్టివేషన్ కోరకు కాంగ్రెస్ నాన్ సైలెంట్ ఉన్నము అనడానికి అని ఇప్పుడు అంటున్నారు. తిరుపతిలో 10, 200 మంది స్టూడెంట్సుని అరెస్టు చేసి పెట్టుకొన్నారు. ఈ రోజున వారిని ప్రొడ్యూస్ చేయడము లేదని శివయ్యగారు చెప్పిరి బాగా బట్టి తెలుస్తున్నది. హైదరాబాదులో కాలుగైదు రోజుల క్రిందట స్టూడెంట్ లీడర్స్‌ను అరెస్టు చేశారు. జైలులో పెట్టారు కాని యింతవరకు వారిపై కేసు పెట్టలేదు. ప్రతి దానికి P. D. యాక్టు పేరు చెప్పి అరెస్టుచేయటం మంచిపద్ధతి కాదు. మీరు security of State అని అంటే So far what have you done for the security of the State? How many cases you have put against P. D. Act? How many you have proved so far? None. You have failed in the High Court. Intentionally you are doing something to arrest politically. You want to harness the students and the regional people That is why you are using the P. D. Act and with that intention, Mr. Vengala Rao is applying this. పోలీసులు అంటే నాకు లభిమానం వుంది. ప్రజల ప్రొటక్షన్‌కు వారు వున్నారు. కాని పోలీసుల ఔట్‌లుక్‌లో మార్పు తీసుకురాలేదు. బ్రిటిష్ వారి కాలంలో రజాకార్ల కాలంలోవున్న ధోరణే ఈ రోజు వరకు వుంటున్నది. గ్రామాలలోకి, పాలూకాలలోకి వెళ్ళి చూస్తే ఒక్క పోలీసు స్టేషన్‌లో కూడా టైప్‌రైటర్ కాని, పెన్సిలు కాని కన్పించవు. అప్లికేషను ఇవ్వాలంటే నేనే కాగితం తీసుకువెళ్ళారు. పోలీసుస్టేషనుల కండిషన్ ఇంప్రూవ్ చేయాలి. పోలీసు కానిస్టేబుల్‌కు మనం యిస్తున్న స్కేలు రూ. 60-90 లు పే కమీషన్ రిపోర్టు చేసింది రూ. 70-120. హెడ్ కానిస్టేబుల్‌కు మనం ఇస్తున్నది 80-110. పే కమీషన్ రిపోర్టు చేసినది రూ. 90-150 లు. ఈ రోజు కానిస్టేబుల్ ఉద్యోగానికి గ్రాడ్యుయేట్సు వస్తున్నారు. Most backward and minority people are working in this Police Department. వారికి సరైన జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా నిజాయితీగా ఉంటారు? It means Government itself is trying to get something from outside. The Police Constables pay must be increased from 100 to 150 వారికి సరైన జీతాలు, సరైన scales యివ్వకపోతే naturally they have to see some other ways. ఎంతోమంది ఉద్యోగస్తులకు యిండ్లు యిస్తున్నప్పుడు, కాలనీలు కడుతున్నప్పుడు- why not-specifically you give some relief for sub-Inspectors, Head-constables and Canstabies. గోషామహల్ వద్ద వున్న ఇండ్లు ఒక్కొకదిఉంటే నలుగురైదుగురు పిల్లలతో ఎట్లావుంటాను? ఇవన్ని ఆలోచించండి. ఇక — కంట్రోలురూము వుంది. మొదలది Crime branch కోసం కట్టారు. తరువాత

law a d order కోసం ఉందారు. మూడోది లెజిస్లేటర్స్‌ను అరెస్టు చేసి అందులో వుంచుతారు. It is in the worst condition. I want my friends from this side and that side to to go and see the unhygenic condition. You cannot stand for a moment. You are detaining for 24 hours in the Control room. You arrest us and you are going to arrest us in future I am therefore suggesting Mr. Vengal Rao to provide good fecilities. There is only one room of 15'—10'. అక్కడ 10 మంది ఉండటానికి జాగాలేదు, 16 మందిమి కూర్చున్నాము. భోజనం చేయటానికి పోటు సరిపోలేదు. ఈ రోజు హైదరాబాదులో మూస్తే Every place is running a gambling centre. What is the control they are having, I am asking the Home Minister? The peoples working here are not here for any control. Those working in the surroundings of Hyderabad and Secunderabad are not transferred for the last 10 or 15 years. They don't want to go from here. I am bringing to the notice of the Home Minister one particular case. The Circle Inspector of Musheerabad after he worked here for 8 years, he has been transferred to Karimnagar. He some how managed and came again to the same place here. ఎ. సి. సుబ్బారెడ్డిగారు హోమ్ మినిస్టరుగా వున్నప్పుడు ఏమన్నారంటే we will send all officers from here to districts and district officers will come here. అధ్యక్షా, యింకొక విషయం యిక్కడ పోలీస్ స్టేషన్లు అక్షన్ అవుతాయి. ధూల్‌పేట పోలీసు స్టేషను అయితే 5 వేలు, ముషీరాబాదు పోలీసు స్టేషను అయితే 8 వేలు ఇలా ఆక్షన్ మీద ఎగాన్స్‌ఫర్స్ ఇరుకుతూ ఉంటాయి పోలీసు ఆఫీసర్లు ఎక్కడకూ వెళ్ళరు This is the way on which administration is running. They are not leaving these places. Another thing is that in some of the hotels brothel houses are being run. These are run in the Class Hotels in the city. May I know whether the Commissioner of Police and all the Police Officers including the Home Minister are not aware of this. Because, I know some of the important people are interested in these gambling houses in those hotels. I give a challenge even to-day, between 10 P. M. to 7 A. M. If you go to Brindavan Hotel, I will show what is going on in the rooms and what business is going on there. At the most I can say Brindavan is run by some of the Ministers. Some of the people have done this That is why I will give the room number also. I prove it. He is gaining business like that. They are the people of second grade. Some Chenchas are there. They are working under the Ministers and they are getting this benefit. This is going on day and night. Some people are working in this. వెంగళరావు గారి ద్వారా పనులు చేయించుకోవాలంటే ఏపెంట్సు ఉన్నారు, 3 వేలు 4 వేలు ఇస్తే చేస్తారట. నేను వెంగళరావుగారికి చెప్పేది this thing is going on since so many days in the twin cities. Gambling houses are going on and everything is also going on. మీరుపోలీసులను, సి.ఆర్.పి లను పెట్టుకొని తెలంగాణాయాజిటేషనును కంట్రోలు చేస్తామని చెప్పి తెలంగాణా ప్రజలను తుపాకీలతో చంపాలని మీ ఉద్దేశమా? One thing he mentioned is very nice. The agitation for seperate Telangana is started by the students in January 1969 at Khammam.

That is the place of the Home Minister. I am challenging this. At that time he was not the Minister. I am telling that he is the man for starting the Telangana Movement from Khammam and he spread it over every where.

అప్పుడు, 1937 లో వెంగళరావుగారికి బ్రహ్మానందరెడ్డిగారికి చాల ప్రేమ ఉండేది. I will show the paper cutting also even to day. బ్రహ్మానందరెడ్డిగారు అప్పుడు ఎలక్షనులలో 60 లక్షలు తిన్నారు. నేను ప్రూవ్ చేస్తాను లేదు పోతే పొలిటికల్లీ రిజైనుచేస్తారు అన్నారు. ఇవాళ వెంగళరావుగారు భీమవరంలో కొత్త పేపర్లో. He has told. The paper cuttings are withme. I will show. 67లో ఇంత ప్రేమ ఇంత భక్తి ఉన్న వెంగళరావుగారి బ్రహ్మానందరెడ్డికిగారికి ఒక్కసారే ఇపుడు ఇంత ప్రేమ ఎందుకు వచ్చిందో - ఇవాళ రోజు వెంగళరావుగారు ఏకాకి నాయకుడని బ్రహ్మానందరెడ్డి చెప్పుకుంటున్నారు. Because he has to give his support against the Telangana people. మీరు మంత్రులుండి మాకేమీ ఫరవాలేదు. We are not bothered. But one thing I am telling the Home Minister మీరు గుంటూరు రైసుమిల్లులోగాని కాకినాడ రెక్టిఫైడ్ కర్మాగారంలోగాని కర్నూలు జిల్లాపరిషత్తు మీటింగులోగాని మీరు తెలంగాణాప్రజలను వ్యతిరేకంగా అవమానంగా మాట్లాడితే మేము సహించము. We are not going to tolerate this thing. I am telling this Mr. Vengal Rao. If you have got any guts to say anything in public in Telangana. I will take challenge. Come on. మీరు గుంటూరులో రైస్‌మిల్లులో మాట్లాడుకోండి ఫరవాలేదు. If you want only to please your Chief Minister, I have no objection. Mr. Brahmananda Reddy is going to give you a gold medal. It is your matter. It is not our matter. You are not the Home Minister only for Andhra but you are the Home Minister, State. So you cannot speak against the people of Telangana. ఈ రోజు ప్రజలు తెలంగాణాకోసం బాధపడుకుంటే మీరు పడుతూరు? We have lost our buses. We lost some properties. That is the question of Mr. Vengala Rao. ఇవాళ రోజు ఏదో లక్షలు పోతే ప్రపంచం అంతా చెప్పుకుంటున్నారు. ఇంతమంది పిల్లలు చచ్చారు. What is the value of your son? Because, you don't have the value of those lives. You have got only 10 lakhs What is the life of our boys? What is the value of the person? In democracy there is no value for the human beings?

మీకు సుస్థిరమయిన వాల్యూ లేదు. ఈ రోజు పోలీసులను తుపాకులతో పక్కన పెట్టుకుని వెంగళరావుగారు మనముంచా కలిసి ఉందామంటారు ఇంత మంది ప్రాణాలు తిని యీ రోజు కలిసి ఉందామంటే సాధ్యమా? ఎందుకంటే 67 లో యీ వెంగళరావు ఒకతట్టు చెప్పాడు, 68 లో ఒకటి చెప్పాడు, 69 లో ఒకటి చెప్పాడు. 70 లో 71 లో ఏమి చెప్తాడో తెలియదు. What in future he is going to do? But one thing, I am telling As a fundamental right we are the citizens of the State and the Country of India. Whatever we are asking under constitution only. మీకు స్టేట్ మెంటు ఇచ్చారు శాంతంగా సత్యాగ్రహంచేసుకుంటే మాకేమీ అభ్యంతరంలేదని I will give in writing. I will challenge and take procession, from Charminar to Raj Bhavan. I will take one lakh procession. Not a single incident happened. Always this Police that provoked from that side. I told Deputy commissioner, Law and Order. Some people also told. Mr. Vengalarao said that theer should not be one man inside the Gun Park, not even cat or dog. But we entered and achieved it. లేదు వెంగళరావు ఇంటిమీద తెలంగాణా ఫ్లాగు పెట్టగలను — I am prepared also. I am going to do that. You don't know the sentiments of the people as a Home Minister, if you have a responsibility. నేను యీరోజు సత్యాగ్రహంచేస్తే అయిదునిముషాలు కారులోంచి దిగి గొడవ చేశారు. These officers are behaving in such a way that they are not allowing M. L. As. in the Gun Park. They are not allowing even press people to stand. They got new Deputy Commissioner of Headquarters, Mr. Krishnakumar. మహబూబునగరు జిల్లాలో పిల్లలను కొడితే ఇక్కడకు వచ్చారు. To avoid, that man has come from there. వాడు ఎంతమంది పిల్లలను కొడితే అంత అవార్డువస్తుంది. ఎందుకంటే మీకు తెలుసు కల్యాణరావుకు పద్మశ్రీ ఇచ్చారు. మంచిదే. పోయినవాడు ఇంత చేస్తే పద్మశ్రీ ఇచ్చాము. నీకుకూడ చేస్తే నీకుకూడ పద్మశ్రీ ఇస్తామంటారు Is there nobody in the department when so many senior, sincere and honset people are working? I think they are not following the Ministers. నీవు మిన్నిస్టరు చుట్టూ చెంచాలాగ తిరుగుతావు They are doing their own duty? అందుకే వారు అలాగ పడి ఉన్నారు. నేనేమయినా చేస్తాను అంటే వాడికి రోజులుకాదు. గవర్న మెంటుకు

ఇష్టమయితే లా అండ్ ఆర్డరు ఉంటుంది. లేకపోతే లేదు. This is the pattern everywhere. నిన్న గుల్బర్గలో హర్తాళ్లు జరిగింది. ఎంత ప్రాణిని లేవదీసినా ఏమీలేదు. మహారాష్ట్రలో బంద్ అయింది. అక్కడా ఏమీ కాలేదు. ఎందుకంటే పోలీసులకు ఇంటరెస్టు ఉంది. విశాఖపట్టణంలో అంత జరిగినా అక్కడేమీ జరగలేదు. ఎందుకంటే పోలీసులు ఇంటరెస్టెడ్. When we are asking separate Telangana, intensively they are doing so much damage to the public in this democracy. This Government is murdering democracy. There are the charges I am putting.

(Bell)

తరువాత ఇక్కడ పోలీసు వెల్ఫేర్ ఎస్సోసియేషనుంది పోలీసు వుమెన్ వెల్ఫేర్ ఆసోసియేషనుంది. దానికి యన్ టి. రామారావు పదమను బాధను తొమ్మిది లక్షలుంది. దానికి చైర్మన్ ఐ. జి. పి. భార్య, కమిషనరు భార్య యీ పెద్దల భార్యలే ఉన్నారు ఆ ఫండు పోలీసు కాన్స్టేబుల్సు పిల్లలు స్టుడెంట్సు బెనిఫిట్కి ఇవ్వాలి. అందులో కుంభకోణం ఉంది. అది ఎవరికి ఉపయోగపడడంలేదు. ఇది లో క్లాస్ పోలీసు కాన్స్టేబుల్సు ఫండా లేక ఆఫీసరుల భార్యల ఫండా? D. S. P. and other officers have got their association. దానికి గవర్నమెంటు రికగ్నిషను చేసింది There is an application also since so many years from the Sub-Inspectors, Circle Inspectors and other officials to get their association also recognised. Actually there is a G. O. Ms. No. 1145, dated 8th August 1962---Services Association—Instructions issued అంటే కొంతమంది ఆఫీసరుల కిస్తున్నారు కొంతమందికి లేదు. Why this discrimination? ఆ విషయం గవర్నమెంటు ఆలోచించాలి. They are asking the Association to have the Club buildings. యీ రోజు వరంగలునుంచి తాండూరునుంచి యస్. ఐ. వస్తే వానికి టి. ఎ. అయిదు రూపాయలు దొరుకుతుంది. హైదరాబాదులో అయిదు రూపాయలతో ఏమి భోజనం చేస్తాడు? కానిస్టేబులుకు రెండు రూపాయలు రోజుకి ఇస్తారు. దానితోటి వానికేమి భోజనం దొరుకుతుంది? You have intervene from your side. టి. ఎ. నెలకు 31 రూపాయలిస్తున్నారు. 40 సంవత్సరములనుంచి 31 రూ.లు. అది చేంజ్ చేయలేదు. You have to change the pattern and provide with building, recognise that Association also. Some of the officers can go to the Cities from other States and even from districts as a hospital system. It is different if some people are getting officers's Mess Drinking and dancing is different. But others don't have any grievance for it

ఇక స్పోర్ట్స్ విషయం ఉంది. మొదటినుంచి హైదరాబాదులో వాలిబాల్ ఫుట్‌బాల్ మొదలయినవాటిలో ప్రయిజెస్ తెచ్చుకున్నారు. They have got many prizes from All India Matches. There isno encouragement for the boys who are working in the Police Department. రెండు గంటలు ఇక్కడ పనిచేసి సాయంత్రం ప్రాక్టీసు చేయాలంటారు. అన్ని కోట్లు ఖర్చుచేస్తున్నాం.

श्री गंगाधर। निजामाबाद पोलिस मंत्रीजी ने जो डिमांड्स रखें हैं उन का आमोदन करते हुए अपने कुछ विचार आप के सामने रखता हूं। जब हमारे देश को आजादी मिली तो सब लोग यह समझ रहे थे हमारे देश की उन्नति होगी भाईचारगी प्रेम और शांति का वातावरण रहेगा। लेकिन दुर्भाग्य की बात है कि आजादी मिलने के इतने साल बाद भी हम लोगों में काफी गिरावट होगई है मतभेद बढता ही जा रहा है अशांति बढती जारही है। पंचायत राज आने से पहले केवल बडे बडे शहरों में मतभेद रहा करता था। लेकिन पंचायत राज आने के बाद से मतभेद और झगडे गांवों में फैलते और दिन ब दिन बढते जा रहे हैं। पोलिस डिमांड की पुस्तक में बताया गया है कि गुजिश्ता साल खतल और डकेती की वारेदातों में और हर बुराओ में इजाफा ही हुआ है। पहले पोलिस के लिए १२ करोड रुपए रखे गये थे और अब १३ करोड रख गए हैं। इस से कुछ आशा बनती है कि मौजूदा गृहमंत्री के जमाने को अपने जान माल आदर अभिमान की रक्षा मिलेगी और वह अपने काम में अपनी जिम्मेदारी को अच्छी तरह निभाएंगे।

दूसरी बात जैसा कि मानिकराव साहब ने भी अपने भाषण में कहा खास तौर पर तेलंगाना आन्दोलन में पोलिस के अधिकारियों के वेतन पर बहुत पैसा खर्चा किया गया। कोओ भी आंदोलन हो चाहे वह एन.जी.ओज का हो या विद्यथियों का हो या तेलंगाना का हो हम वहुत बडी जिम्मेदारी रखते है। हमारे नेताओं ने देश की आजादी के लिए इतना बडा आंदोलन चलाया लेकिन वह अहिसा और ईमानदारी से काम किए। उस समय कई राजनीतिक दल थे विदेशी सरकार शस्त्रों से लेस थी। इस आंदोलन को खत्म करने के लिए कई लोगों को कैदखानों में डाले गोलियां चलाओं। उन लोगों ने यह सब मुसीवतें झेलीं लेकिन अपने जवान से या क्रमों से कोओ अनुचित काम नहीं किया। इस में शक नहीं कि तेलंगाना का जिस तरह डवलपमेंट होना चाहिए था नहीं हुआ। मगर उस को हासिल करने को क्या यह तरीका है कि बच्चे अपनी तालीम तबाह कर दें। उस के लिए भारत के कलचर और हमारे आंध्र कलचर को ठेस पहुंचाएं। जो तीन करोड लोग भाषा और कलचर के आधार पर संगठित हुए हैं क्या उसको इसी बहाने खत्म कर देना चाहिए। अगर तेलंगाना का डवलपमेंट नहीं हुआ तो १९५६ से जो लोग असेंबली में नुमाइंदगी कर रहे थे या जो तेलंगाना के ओहदेदार थे क्या वह आंखें बन्द किए हुए थे। एक साल से जो इस के लिए जो नाराबाजी की जारही है और वातावरण खराब किया जारहा है क्या इसी से इस का सुधार हो सकता है। हम जो इन हालात में पोलिस पर करोडों रुपया खर्च कर रहे हैं क्या उसी को धचाकर

तेलंगाना की उन्नति पर खर्च नहीं कर सकते। यह दुर्भाग्य की बात है कि नेता ही नहीं जानता भी कुछ जो ग्रामों में रहती है ऐसे ही विचार रखती है किसी को गाली दें या बइज्जती करें तो शाबाशी देते हैं। मैं अपने भाईयों से प्रार्थना करता हूं कि अपनी इस हालत पर विचार करें। केन्द्रीय सरकार ने तेलगाना के डवलपमेंट के लिए कुछ सुझाव रखे हैं उन पर अमल करके आगे बढें तो अच्छा रहेगा। यह कहा गया कि इस आन्दोलन में ३०० बच्चे शहीद हुए क्यों क्या उनसे ब्रह्मनन्द रेड्डी सरकार या होम मंत्री को अदावत या द्वेष था। बदबख्ती की बात है कि कुछ फिरकापसन्द नेताओ ने यह समझा कि अगर आसानी से तेलंगाना बन गया तो हमारी लीडरी चमकेगी। ओहदे मिल जायेंगे। इस से बढकर मैं नहीं समझता कि कोअी मतलब होसकता है। मैं किसी और खयाल से नहीं कह रहा हूं। हमें अपनी गिरी हुअी हालत को सुधारना है तो देखना चाहिए कि हमारे एडमिनिस्ट्रेशन में क्या खराबिया है उन्हें किस तरह दूर किया जासकता है। हमारी हालत तो यह है कि जब कोअी आदमी मुसीबत में सहायता के लिए थान जाता है तो पोलिस वाले उस से भी कुछ न कुछ हासिल करते है और जिसकी शिकायत की जाती है उस से भी वसूल करते हैं। दोनों तरफ अशांति का वातावरण। हमारे ग्रामों में बिजली नही है स्कूल्स नहीं बिलडिंग्स नही सडके नहीं पानी नहीं और कई काम है। इन को पूरक करने के लिए अगर हम ईमानदारी से अपनी कांस्टिट्वेंसी में घूम कर इन को मालूम करें और इन को पूरक करने के लिए सही तरीके से ब्रह्मानन्द रेड्डी साहब या फाइनांस मिनिस्टर साहब के सामने रखें तो क्या वह नहीं करेंगे। मगर हम अलग होने के लिए बहाना ढूंढना चाहते है। सारे भारत देश में तेलंगाना की चर्चा हो रही है। श्रीमती इंद्रागांधी ने भी तेलंगाना के डवलपमेंट के लिए करोडों रुपया देने का वचन दिया है। अगर हम ईमानदारी और सच्चे दिल से काम करें तो क्या डवलपमेंट नहीं कर सकते क्या तेलंगाना के नागरिकों को खिदमत नहीं कर सकते। हमारे बच्चे तालीम के मामले में देश के दूसरे बच्चों से एक साल पीछे रह गए है। क्या वह देश के दूसरे बच्चों से मुकाबला कर सकते हैं। आज कल बच्चों की जो हालत होगई है उस से क्या हम उन से यह उम्मीद रख सकते हैं कि जब वह बडे होकर देश के नेता या अफसर या इंजीनियर या डाक्टर बनेंगे तो क्या वह अपनी जिम्मेदारी को निभा सकेंगे। उन्हें चाहिए कि वह इन बातों को छोड कर अपनी तालीम की ओर ध्यान दें। मैं जो वेंगलराव साहब को मुबारकबाद देता हूं कि वह एडमिनिस्ट्रेशन से दिलचस्पी ले रहे है मुझे विश्वास है कि वह नागरिकों को शांतिपूर्ण जीवन बिताने के लिए वातावरण पैदा करने में अपनी जिम्मेदारी को पूरी तरह से निभाएंगे। इन विचारों के साथ मैं समाप्त करता हूं।

(శ్రీ) ఆర్. మహానంద :—అధ్యక్షా, నిజంగా పోలీసుశాఖగురించి మాట్లాడాలంటే మనం కంబళ్లలో అన్నం తింటున్నట్లు ఉంటుంది. క్రిందినుండి పైవరకు యీ శాఖ కల్మష భూయిష్టంగా ఉంది. ఈ శాఖ రక్షకశాఖాదు; భక్షక శాఖగా తయారైనది. వానిని గురించి మేము ఇక్కడ మాట్లాడితే, మేము బయటకు వెళ్లినతర్వాత మా సంగతి ఏమవుతుందని ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉంది పోలీసువారి ఒ సూత్రం ఉంది. ఆయా ప్రాంతాల్లో కాస్త పలుకుబడి

లవాడు, మంచివాడు, యోగ్యుడుగా ఉన్నాడని తెలిస్తే వాడినిగురించి జనరల్ డైరీలో ప్రతిరోజు ఏదో ఒకటి వ్రాయటం వీడు పోలీసుస్టేషన్‌కు వచ్చాడు; దీని విషయం చెప్పాడు—అని వ్రాస్తూఉంటే—వాడు చేసే అన్యాయాలు అక్రమాలు ప్రభుత్వదృష్టికి వచ్చినపుడు వారు దుర్మార్గులు, తప్పుడువారు అని ముందుగానే చెప్పటానికి ఆ విధంగా వ్రాస్తున్నారు. తెలంగాణాకు సంబంధించినంతవరకు తాము చాలా హుషారుగా చేస్తున్నట్లు హోమ్‌మినిస్టర్ గారు కనబడుతున్నారు. శాసనసభలో హోమ్‌మినిస్టర్ గారు చెప్పే ఉపన్యాసాలు చూస్తుంటే వారిలో హుషారు చాలా ఎక్కువగా కనబడుతున్నది. వారు అదే హుషారుతో మారుమూల ఉన్న పోలీసుస్టేషన్స్‌లో ఏవిధంగా పోలీసువారు వ్యవహరిస్తున్నారని, ఏవిధంగా వారు క్రయిమ్ డిటక్ట్ చేయటానికి ప్రయత్నిస్తున్నారని—గమనిస్తే బాగుంటుంది. పోలీసువారు క్రయిమ్ డిటక్ట్ చేయటానికి, ప్రజలకు న్యాయం కలుగజేయటానికి సరైన పద్ధతులలో నడుస్తున్నారాలేదా. అన్నది మంత్రిగారు గమనించకపోతే—ఇది రామ రాజ్యానికి బదులు రావణ రాజ్యంగా తయారైనదని చెబుతున్నాను. క్రియిమ్స్ ఇష్టంవచ్చినట్లు పెరుగుతున్నవి గత సంవత్సరంలోకంటె యీ సంవత్సరం 15 సెంటర్స్‌లో ఇష్టంవచ్చినట్లు క్రయిమ్స్ పెరిగినవి. నేరాలు పరిశోధన చేయలేకపోవటంలో, డిటక్ట్ చేయలేకపోవటంలో పర్సంటేజ్ పెరిగి పోతున్నది, వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో పెద్దపెద్ద ఆఫిసర్స్‌ను నేర్చుకోటానికి ఫారెన్‌కంట్రీస్‌కు పంపిస్తున్నారట. చివరకు అడవిశాఖకు సంబంధించిన అధికారిని కూడ పంపించారట. ఇక్కడ అడవులు తగులబడుతుంటే వాటిని ఎట్లా రక్షించాలి అన్నది తెలుసుకొనటానికి—అది నేర్చుకోటానికి పంపించారు. పోలీసుడిపార్ట్‌మెంట్‌లో క్రయిమ్ డిటక్ట్ చేయటానికి కొత్త టెక్నిక్ నేర్చుకోటానికి యువకులను ఇతర దేశాలకు పంపిస్తే బాగుంటుంది. పోలీసు డిపార్ట్‌మెంట్ పాతపద్ధతులతోపోతే ప్రజలకు న్యాయం జరగదు ఒక కేసు రిపోర్టు కాగానే దానికి ఒక పరిమిత లిమిట్ ఉండాలి. 4, 5 రోజుల్లో డిటెక్ట్ అయ్యేటట్లు చేయాలి. వారికిష్టంవచ్చినట్లు 5 నెలలు, సం. వరకు విచారణ చేయకుండా, వాడికి రక్షణ కలిగించకుండా ఉన్నందువల్ల చాలా అన్యాయం జరుగుతున్నది. అందువల్ల వారు విధిగా కోర్టుకు పోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. పోలీసువారికి ఇష్టమైతే చర్య తీసుకోవటంలేకపోతే దానికిందకు రాదని, దీనిక్రిందకు, రాదని ప్రపోసిచేయటం చేస్తున్నారు. అట్లాంటిది లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి పెద్ద అధికారులు, జిల్లా అధికారులు పోలీసు స్టేషన్స్‌కు సర్‌ప్రయిజ్ విజిట్స్‌చేసి, యీ కేసులు డిటక్ట్ చేయటంలో ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తెలుసుకొని ఆ లోపాలు సరిదిద్దాలని కోరుతున్నాను. అంతా బోర్డర్‌లో ఉన్న పోలీసుస్టేషన్స్‌ను ఏ అధికారి వచ్చి విచారించటం జరగటంలేదు. పెద్ద అధికారులు నెలకు 2, 5 రోజులైనా పోలీసుస్టేషన్స్ విజిట్ చేస్తే—అక్కడ ఉండే అధికారులకు భయం కలుగుతుంది. పెద్ద అధికారి వచ్చి చూస్తాడు అనే ఉద్దేశ్యంతో క్రింది అధికారి అక్కడ జాగ్రత్తగా పనిచేయటానికి అవకాశం ఉంటుంది. ఒక అధికారి 15, 20 సం. లు ఒకేచోటనే ఎందుకు

ఉండాలి? జిల్లాలకు సంబంధించిన ఎస్. పి లను అప్పుడప్పుడు మార్చేపద్ధతి ఎందుకు చేయకూడదు? మీక్రింద కుర్రవాళ్లుఉన్నారు. వారికి ఇక్కడ ట్రెయినింగ్ ఇచ్చి అనుభవం కలిగేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారు తమ స్టేటుమెంట్ ఆఖరులో చెబుతూ—ఎన్నో చిక్కులను బాధలను ఇబ్బందులను అధిగమించి మా శాఖ చాలా బాగా పనిచేశారు—అభినందనీయులు అన్నారు. వారు బాగా పనిచేశారని చెబుతున్నారుకాని వారికి ఇస్తే సదుపాయాలు చూస్తే ఏమీ లేదు. ఎక్కడైనా బావగాని, వంగతోట వద్ద బావ అనకూడదు అనే సామెతగా ఉంది. ఈనాడు పోలీసు కాన్స్టేబుల్‌కు, హెడ్ కానిస్టేబుల్‌కు ఇచ్చే జీతాలు చాలాతక్కువగా ఉన్నవి వారు నెలకు 20 రోజులు టూర్ చేస్తున్నా, వారికి రావలసిన టి. ఎ. లో సగం కోసి ఇస్తున్నారు మా జిల్లాలో టి ఎ. బిల్లుకు సంబంధించిన డబ్బు పోయిన సంవత్సరం గుంటూరు జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారట. ఎందువల్ల? ఇక్కడ ఉన్న టి ఎ బిల్లు కట్ చేసి, మిగిలించి గుంటూరుజిల్లాకు ఇవ్వవలసిన ఆవసరం ఏమి వచ్చింది? వారు నిజంగా తిరుగుతున్నారా, లేదా అన్నది ఇన్స్‌పెక్ట్‌చేసి దొంగ టి ఎ. డ్రా చేసి తీసుకొన్నవారిని శిక్షించటం న్యాయం అవుతుందిగాని, వారిచేత న్యాయంగా పనిచేయించుకొని టి ఎ. ఇవ్వకపోవటం అన్యాయం. చిన్నజీతగాళ్ల పరిస్థితి బాగుపర్చటానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. పోలీసువారిసంగతి యిందాకనే వారుచెప్పారు. పి. యు. సి. చదువుకొనే వారికి టెక్నికల్ ఎడ్యుకేషన్ చదువుకొనే వారికి పోయినసారి 14 వేల రూపాయలు ఖర్చుపెట్టారట. రాష్ట్రంలో ఎంతమంది పోలీసు కాన్స్టేబిల్స్‌గాని మిడిల్ క్లాస్, చిన్నతరగతి ఉద్యోగస్థులుగాని ఉన్నారు, వీరికి ఎంతమందిపిల్లలు ఉన్నారు. వారందరు చదువుకోవలసిన అవసరంలేదా? వీరియొక్క చిన్న జీతంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌గాని, హై ఎడ్యుకేషన్‌గాని ఏవిధంగా చదివించగలరు? 14 వేల రూపాయలు అంటే ఏ ప్రక్కకు వస్తుందో ఆలోచన చేయమని మనవిచేస్తున్నాను దానిని కొంచెం ఎక్కువచేయమని మనవి చేస్తున్నాను. నా కాన్‌స్టిట్యుయన్సీలో లోగడ ముళ్ళమూరు పోలీసుస్టేషన్ ఉన్నది. అక్కడ బ్రహ్మాండమైన బిల్డింగ్సు ఉన్నాయి. దాదాపు లక్ష రూపాయలు ఖరీదు గలిగినటువంటివి. దానిలో కుక్కలు, గాడిదలు పొర్లాడుతూఉన్నాయి. ఆ బిల్డింగ్సు యింక యితరత్రా పనికివచ్చేవికావు. సబ్ యిన్‌స్పెక్టర్ క్వార్టర్సు ఉన్నాయి, లైన్ అయి యున్నది. అలాంటప్పుడు 80 ఊళ్ళకు ఒక పోలీస్ స్టేషన్ పెట్టెబదులు ముళ్లమూరులోకూడ ఒక పోలీసు స్టేషన్ పెడితే బాగుంటుంది. నక్సలైటు ఉద్యమము కావలివరకు వచ్చింది. మాకుకూడ భయంగాయున్నది. ఇక్కడకుకూడ వచ్చినట్లయితే చాలకష్టంగదా? ఇలాంటివిషయంలో కాస్త జాగ్రత్తగా ఆలోచించమని మనవిచేస్తున్నాను. జైళ్ళపరిస్థితులు బాగుపరచాలి. పెద్ద పెద్ద జైళ్ళలో డాక్టర్లులేకుండా యున్నారు. జిల్లాజైలుకు అయినా ఒకడాక్టరుఉండాలి. అక్కడ ఏర్పాటు లేకుండా, అపామాపిగా మందులుయచ్చే ఏర్పాటుచేస్తే చాలచిక్కు ఉంటుంది. కనీసం జిల్లాజైలులోనైనా డాక్టరువుండే ఏర్పాటుచేయించాలి. జైళ్లలో

సర్టిఫైడ్ స్కూల్సులో పనిచేసే ఉపాధ్యాయులువున్నారు. వారు యిదే క్వాలిఫికేషన్‌కలిగి యిదేగ్రేడ్ కలిగి యింతకన్న ఎక్కువగా వర్క్‌ఎస్టాక్టు చేస్తూ విద్యచెపుతూవున్నారు. వారికి మనఎడ్యుకేషన్‌రూల్సు సంబధంలేవు. ఈజీతాలు ఈస్కేల్స్ సంబంధంలేవు, వారికి కన్‌ఫర్‌మేషన్ లేదు. వీరికి యిచ్చేటటువంటి సదుపాయాలన్నీ వారికిలేకుండా చేస్తున్నారు. అంటే మన విద్యాశాఖామాత్యులు ఆపద్దతులువేరు అని అన్నారు. ఆ పద్దతులు ఏమి పద్దతులు. అతను సెకండ్‌గ్రేడ్ పాస్‌అయినాడా లేదా? అదేవిధంగా చదువు చెపుతున్నాడా లేదా? అక్కడ చదువుకొన్నటువంటి పిల్లలలో టరియంటల్ లాంగ్వేజెస్‌లోనే 80 పర్సంటు పాస్ అయ్యారుఅని వారేచెప్పారు. అవుటు సైడ్ ది స్కూల్సుఉండి చదివేవారు సెంట్ పర్సంటు పాస్ అయ్యారని చెప్పారు. గవర్నమెంటు సిలబస్ ప్రకారం చదివేటటువంటివారు 75 పర్సంటు పాస్ అయినారనిచెప్పారు. స్కూల్సులో చదివేటటువంటివారు, కాలేజెస్‌లో చదివేటటువంటివారు యింతపర్సంటేజు ఆఫ్ పాసెస్ వస్తున్నాయా? ఎంతో కష్టపడి, వేరు వేరు ఆలోచనలలో, వేరు వేరు చెడ్డగుణాలలో ఉండేవాళ్లను కూడ తయారుచేసిన వాళ్లకు యిలాంటి రెమ్యూనరేషన్ అయినా చూపించకపోతే చాల అన్యాయంగావుంటుంది. కాబట్టి దియచేసి వారియొక్క పరిస్థితులు బాగుపరచడానికి, మెరుగుపరచడానికి వారికి కూడ మన ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్‌రూల్సు అన్వయించేట్లుచేస్తూ వారికి ప్రత్యేకమైన సదుపాయాలు కలిగించాలని మనవిచేస్తున్నాము. జైళ్లలో పనిచేస్తున్నారు. బాధకలగవచ్చు. యిబ్బంది కలుగవచ్చు, వారి ప్రాణాలకుకూడ అపాయంకలగవచ్చు. ఇవన్నీ గమనించి ప్రత్యేకమైనచర్యలుతీసుకోవాలని, కాన్‌స్టేబుల్స్, తక్కినవారియొక్క జీతాలు, డి. ఎ. ఎక్కువచేయాలని వారికి తపుద్వారా మనవిచేస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। इस डिमांड के बारे में मुझे कुछ अधिक कहना नहीं है क्योंकि घोडा मैदान सामने है वहां परख लिया जाएगा। मै केवल दो तीन बातें कहना चाहता हूं। राजस्व खाते में २३८ करोड ७४ लाख रुपये का खर्च है उस में से १३ करोड ६७ लाख यानी ७ फीसद खर्च दोलिस पर किया जारहा है। जो पिछले वर्ष से ६६ लाख अधिक है। इस का एक कारण मेरी समझ में यह आता है कि आंदोलन को कुचलने के इरादे से यह किया जारहा है। मैं यह स्पष्ट कह देना चाहता हूं कि हिटलर ने भी जर्मनी में इसी तरह जुज को कुचलना चाहता था लेकिन वह अैसा न कर सका। वही हशर इन का भी इन्तेजार कर रहा है। कहा जाता है कि नकसलवादियों के साथ ६३ मुकाबेलों में ८४ नकसलवादी मारे गए और एक पोलिस का आदमी मारा गया। हिंसा पोलिस की तरफ से हुअी है यह स्तष्ट है। क्योंकि यहां इनकाउनटर का लब्ज इस्तेमाल किया गया है। अगर यह इनकाउनटर होता तो ज्यादा से ज्यादा २ नकसलवादी मरते तो एक पोलिस का आदमी मरता लेकिन यहां ८४ नकसलवादी मारे जाते हैं और पोलिस का सिर्फ एक आदमी मर जाता है। इस से पोलिस ने किस तरह गोली लाठी और बन्दोक का दुर्प्योग किया है स्पष्ट होता है। यह कहा गया है कि तेलंगाना में पोलिस ने कई जगह गोली चलाअी। किसी भ सभ्य देश में पोलिस की अैसी कारवाइयों के लिए न्यायिक जांच बिठाअी जाती है। प्रजातं

को विकसित करने के लिए मैं केवल यह मांग करना चाहता हूं कि इन पोलिस वारदातों के बारे में न्यायिक जांच होनी चाहिए।

जहां तक सेक्योरिटी सेकशंस का सवाल है २४२१० आदमियों को इस के तहत रखा गया १९०२२ आदमियों को पाबन्द किया गया। इस बन्ध में भारत सरकार के गृह मंत्री ने लोक सभा में कहा था और समाचारपत्रों में भी आया था कि दफा १०९ वगैरह में आम तौर पर मासूम लोगों को पकड़ा जाता है। मैं समझता हूं जे. व्यंगलराव साहब हैदराबाद शहर में हजामत की पत्ती जेब में रख कर वैसे ही चले जायें या कोअी आदमी लाठी लेकर चला जाए तो पोलिस दफा १९० या १०७ के तहत उनको भी पाबन्द करलेगी।

होम गार्ड पर सरकार ११ लाख रुपये खर्च कर रही है। मैं समझता हूं कि यह फुजल खर्ची है क्योंकि उन का जिस तरह उपयोग होना चाहिए नहीं हो रहा है बल्कि उनका दुर्योग हो रहा है। अगर आप को अधिक आदमियों और ताकत की जरूरत है तो उनको पोलिस में तबदील कर दें। इस से यह फुजल खर्ची भी कम होजाती है।

अखिर में मैं इतना ही कहना चाहता हूं कि यहां अपने ही सूबे के पोलिस वाले को ३ रुपये रोज भत्ता दिया जाता है और सी.पी.पी के आदमी को रोज ७ रुपये भत्ता दिया जाता है। जब वह दोनों आदमी एक ही कार्य करते हैं तो उनके भत्ते में किस तरह फर्क किया जासकता है।

मंत्री महोदय अपने जवाब में इन बातों को स्पष्ट करना चाहें तो करें। मुझे इतना ही कहना है।

(శ్రీ ఎమ్. వెంకటనారాయణ (వలూరు) :—అధ్యక్షా, పోలీసు శాఖ డిమాండ్‌ను, జైలుశాఖ డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఏ రాష్ట్రంలో అయినాసరే శాంతి కావాలంటే, ఈ శాఖకు ఉన్న ప్రత్యేకత ప్రాముఖ్యత యింకో శాఖకు లేదు. ఈ శాఖ బలహీనం అయితే ప్రభుత్వం ఉండదు. ప్రజలు ఉండరు అందుచేత సాధ్యమైనంతవరకు మన బడ్జెట్‌లో దీనికి ఎక్కువ మొత్తం పెట్టినా తప్పులేదని చెప్పేవాళ్లలో నేను ఒకడిని. ఇటీవల1969 ఒనవరి లగాయితు మన రాష్ట్రానికి ఏర్పడినటువంటి ప్రమాదకరమైన పరిస్థితులలో, వివత్కరమైన పరిస్థితులలో ఈ శాఖకు పెట్టాయించిన ధనం ఎంత మాత్రంసరిపోదని మనవిచేస్తున్నాను. పోలీసుశాఖ అనేది ఎంతప్రాధాన్యత వహించింది అంటే—ఎన్.జి.లు సమ్మెచేసినా, కార్మికులు చేసినా, స్టీల్ ప్లాంట్ కావాలని ఆందోళన చేసినా, హిందీ భాషకు వ్యతిరేకంగా ఏ ఉద్యమం.దేశంలో సమాజంలో ఏది ఉత్పత్తిల్లినప్పటికి పోలీసువారు తమయొక్క రక్తాన్ని.స్వేదాన్ని చివరకు ప్రాణాలను కూడ చేకపట్టుకొని పని చేయవలసిన పరిస్థితులలో పోలీసు శాఖ ఉంటుంది. వారికి తగిన జీతభత్యాలు లేవనిచెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఉదాహరణ చెప్పాలంటే—5 రోజులవాడు మేము అసెంబ్లికి వచ్చే

ముందు, ఏలూరు పట్టణంలో ఉన్నటువంటి పోలీసు క్వార్టర్స్‌కు వెళ్లి పరిశీలించి వాళ్ళను కలుసుకొని వచ్చాను. నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు అక్కడఉన్న క్వార్టర్స్ తుఫాను వచ్చి పూర్తిగా పాడైపోతే ఈ నాటివరకు ఉండడానికి వీలు లేనటువంటి పరిస్థితులలో ఉన్నది. వారం పదిరోజులక్రితం వరకు వాటిని బాగుచేసే విషయంలో ఎటువంటి ఆధారాలు కనబడలేదు. దానికి 40 లక్షల రూపాయలు కేటాయించారు. చాల అనతి కాలంలోనే తుఫానుకు నష్టబడిన ఇళ్లకు సౌకర్యం చేస్తామని హోమ్ మంత్రిగారు చెప్పడం మంచిదాపహం. అది బహుశా పని ప్రారంభించివుండదు. లేకపోతే వెంటనే పని ప్రారంభించాలని కోరుతున్నాను. అసలు క్రమశిక్షణ కలిగిన శాఖ యిది. ఒక పోలీసు కాన్‌స్టబుల్‌కు కష్టం కలిగితే సబ్-ఇనస్పెక్టర్‌కు చెప్పుకునే పరిస్థితి లేదు. సబ్-ఇనస్పెక్టరుకు కష్టం కలిగితే సర్కిల్-ఇనస్పెక్టరుకు చెప్పుకునే పరిస్థితి లేదు. పై అధికారులకు ఏమాత్రం కూడా తమ కష్టసుఖాలు చెప్పుకునే పరిస్థితిలేని మూగజీవుల శాఖయిది. అయినప్పటికి కూడా ప్రభుత్వం వారికి కావలసిన సౌకర్యాలన్నీ యివ్వని పరిస్థితిలోవున్నది. ఉదాహరణ చెప్పాలంటే-యీరోజువరకూ కూడా డి.ఎ తో కలిపి జీతం 142 రూపాయలు; జిల్లాలకు బందోబస్తుపనిమీద వెడితే రూ.1.75 డెయిలీ ఎలవెన్స్ యిస్తున్నారని నేను విన్నాను. ఇదే నిజమైతే యిది పరమ అన్యాయం: వారి పాపం మనకు తగులుతుందని మనవిచేస్తున్నాను. వారి జీతం, దినభత్యం యితరభత్యాలను కూడా వెంటనే పెంచాలని కోరుతున్నాను. పెంచకపోతే అటు సంఘానికి, యిటు ప్రభుత్వానికి కూడా నష్టం చేకూర్చే పరిస్థితి వుంటుందని చెప్పడంలో ఎంతమాత్రం కూడా సందేహంలేదు. 1969 జనవరి నుండి ఎర్పడిన విపత్కర పరిస్థితులు, చూరుపడిన పాట్లు, కొంత మంది ప్రాణాలుకూడా కోల్పోవడం యీ విషయాలన్నీ మనకందరికి తెలుసు. రాళ్లురప్పలు తగలడం, ఇల్లుపోయినవారు, కాళ్లుపోయినవారు, చేతులు పోయినవారు యిదంతా మనకు తెలుసు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం పేరుతో ఆమాయకులను రెచ్చగొట్టి 5 మంది ప్రాణాలను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఉద్యమనాయకులు, ఇవాళ ఆంధ్రప్రభకో వచ్చింది విజయమో, వీరస్వర్గమో, అని. నిన్నమొన్నటివరకూ యిటు రాష్ట్రంలోను, అటు కేంద్రంలోను బాధ్యత గలిగిన పదవులను అధిష్టించిన డాక్టర్ చెన్నారెడ్డిగారు అటువంటి స్టేట్‌మెంట్ చేశారు ఇది కాంగ్రెసు ప్రభుత్వంకాబట్టి సరిపోయింది, ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం కాబట్టి సరిపోయింది. ఇంకొక ప్రభుత్వంగనుక ఐనట్లయితే ఆ విధమైన స్టేట్‌మెంట్ చేసినందుకు-అవసరమైతే పోలీసువారినికూడ తిరుగుబాటుచేయమని ప్రోత్సహించారూ అంటే యిది ఎక్కడికి దారితీస్తుందో యిప్పటికయినా ప్రభుత్వం ఆలోచిస్తుందా? నేను పోలీసుశాఖామంత్రిగారు యింతవరకూచేసిన కృషికి అభినందిస్తున్నాను.; నిన్నగాక, మొన్న 25 వ తారీఖున జరిగిన సంఘటనలో ఆఫీసుకుపోయిన అసిస్టెంటు సెక్రటరీ కంటికి దెబ్బతగిలితే,అక్కడికక్కడే పల్లు వూడిపోయినవిఅంటే మమ్ములను కాల్చారు,తుపాకులతోకాల్చారు,లాటీలతో కోట్టారు అనిమొరలికన్నీళ్ళు కార్చినందువలన ప్రయోజనంలేదు;రాళ్లతోను రప్పలతోను వారి యిష్టంవచ్చినట్లుగా, లా అండ్ ఆర్డర్ వారి చేతిలోకి తీసుకుని చేసినట్లయితే యింక శాంతిభద్రతలనేవి

పుండవు. శాంతిభద్రతలు అనేవి లేకపోతే సమాజాని అభు [illegible] లేదు. ఇప్పుడేనామిత్రుడు, గౌరవనీయులైన మాణిక్ రావుగారు చెప్పారు-నా దగ్గర పేపర్ కటింగ్స్ వున్నాయి, వెంగళరావుగారు బ్రహ్మానందరెడ్డిగారిని ఎట్లా ఓట్లారో, ఏ విధంగా కాంపెయిన్ చేశారో నాకు తెలుసు' అన్నారు. బ్రహ్మానందరెడ్డిగారిని తిట్టినవారెవరెవరు ; ప్రశంసించినవారెవరెవరు అనేది మాణిక్ రావుగారు కాస్త గుండెమీద చెయ్యివేసుకుని ఆలోచిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మనం మానవులమా, జడపదార్థాలమా? మనం మానవులము కాబట్టి, రాజకీయంగా చెందినవారం కాదు కాబట్టి, మార్పులను మనం ఆహ్వానం చేసుకోవాలి. మాణిక్ రావుగారు కూడా నిన్నమొన్నటివరకూ బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెసుపార్టీలో వున్నవారే ; ఇవాళ విమర్శిస్తున్నారు. వెంగళరావుగారు ఎప్పుడో ఏదో చేశారని, ఎప్పుడో ఏదో అన్నారని, యివాళ మంత్రిపదవి వచ్చినందువలన బ్రహ్మానందరెడ్డిగారికి జై అంటున్నారని అనడం హాస్యాస్పదం. అది ఏమాత్రంకూడా వాదానికి నిలవని విషయం. ఏ నాయకుడు ఎప్పుడు బ్రహ్మానందరెడ్డిగారిని ఆకాశానికి ఎత్తాడో, ఎవరెవరు ఎప్పుడు తిట్టారో అందరికీ తెలుసు. ఈనాడు టి యు. ఎఫ్. నాయకులు అందరూకూడా అటువంటి వారేనని చెబుతున్నాను. ఇవాళ వెంగళరావుగారు మంత్రిపదవికి అమ్ముడుపోయినారనో, ఇంకొందరు మంత్రిపదవికి అమ్ముడుపోయినారనో అనడం కంటే, మీలో ఎందరు మంత్రులు కావాలనుకున్నారో, ముఖ్యమంత్రిగా కావాలనుకున్నారో, అందుకు ఎటువంటి ప్రయత్నాలు చేశారో కొంచెం ఆత్మపరిశీలన చేసుకోవలసిందిగా చెబుతున్నాను ఆత్మపరిశీలన చేసుకోకుండా పరనింద పూనుకోవడంవలన ప్రయోజనం లేదని చెబుతున్నాను

ఇంక, జైల్స్‌కు సంబంధించి, మాచీలూరు పట్టణానికి దగ్గర ఒక సర్టిఫైడ్ స్కూలు వున్నది. అక్కడ తినడానికి అవసరమైనంత, ఆరోగ్యకరమైన ఆహారం యివ్వడంలేదు. ప్రతి జైలును చూడడానికి, చెక్ చేయడానికి విజిటర్స్ కమిటీ వున్నది. ఆ విజిటర్స్ కమిటీలో—పూర్వం ఎప్పుడైనా జైలుకు వెళ్ళినవారిని, అనుభవం వున్నవారిని, కష్టాలు అనుభవించినవారిని వేస్తే వారికి తెలుస్తుంది, కాని జైలు అంటే తెలియనివారిని విజిటర్స్ కమిటీలో వేయడంవలన వారికి ఆ కష్టాలు తెలియవు. కనీసం జైలు గోడలనుకూడా చూడనివారిని విజిటర్స్ కమిటీలో వేయడం చాలా హాస్యాస్పదంగా వుంటుంది. పూర్వం అనుభవంవున్న మాజీటి వారిని అందులో వేయడంవలన వుపయోగం వుంటుంది. అటువంటివారు అనేకమంది వున్నారు. ఈ సూచనను దృష్టిలోకి తీసుకోవలసినదిగా కోరుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, రాజకీయంగాను, సాంఘికంగాను మనం యిప్పుడు ఒక విపత్కరమైన పరిస్థితిలో వున్నాం. అటువంటి పరిస్థితులలో పోలీసుయొక్క బాధ్యత ఎంతయినా వున్నది. అది—బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రి అయి, వెంగళరావుగారు హోం మంత్రి అయినప్పటి

తప్పదు; రేపు ప్రొద్దున్న వి. బి. రాజుగారు యీ విశాలాంధ్రకు ముఖ్యమంత్రి అయి, కొండా లక్ష్మణ్ బాపూజీ హోం మంత్రి అయినప్పటికీ తప్పదు. ఎవరు వున్నప్పటికి పోలీసు ఫోర్సు అనేది అవసరం. దాని బాధ్యతలుకూడా చాలా వెచ్చు.

ఇప్పుడు ప్రజలలో, లేబర్‌లో ఏమిటి, విద్యార్థులలో ఏమిటి అందరిలో పొలిటికల్ కాన్‌పన్‌సెస్ ఎక్కువ అయిపోయింది. ప్రతి విషయానికీ—వారి యొక్క సాధకబాధకాలను వ్యక్తపరచడానికి ఏదో ఒక యాజిటేషన్—ఇంటిలి జెన్సియాలో కూడ—ఒక యాజిటేషన్ ద్వారా వ్యక్తపరచాలన్నది కామన్ ఫీచర్ అయిపోయినది. అందువలన, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం వెచ్చు అయినది. ఇదే పరిస్థితులలో క్రైమ్‌కూడా రోజురోజుకూ వెచ్చు అవుతున్నది. ఇక్కడ మంత్రిగారు యిచ్చిన స్టాటిస్టిక్స్ చూస్తే క్రైమ్ చాలా జిల్లాలలో వెచ్చు అయినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈనాడు, క్రైమ్ డిటెక్షన్‌లో మోడరన్ మెథడ్స్, మోడరన్ టెక్నిక్స్‌తో చేయవలసి వుంటుంది. పోలీస్ ఫోర్స్ మోడరన్ టెక్నిక్స్‌తో డీల్ చేయవలసి వుంటుంది. ఇందుకుగాను సైంటిఫిక్ అప్రోచ్ కావాలి; లేబొరేటరీస్ కావాలి, ట్రెయినింగు కావాలి, ట్రెయినింగు మోడరన్ మెథడ్స్‌లో కావాలి; ఇందుకు అనుగుణంగా పోలీసు డిపార్టుమెంటును రీఓరియంట్ చేయాలి. అది లేకపోవడంవలన వారి డ్యూటీస్‌ను వారు సక్రమంగా నెరవేర్చలేకపోతున్నారు. నక్సలైట్స్ సరియాలో వారికి యిప్పటికీ పాత వెహికిల్స్ యిస్తున్నారు. కొత్త జీప్స్ సిటీస్‌లో వెడుతున్నారు. కొత్త జీపులు ఆపరియాస్‌లో యివ్వడం చాలా అవసరం. పాతజీపులు సిటీస్‌లో నడపడానికి అవకాశం వున్నది. పోలీస్ ఫోర్సుయొక్క ఎఫీషియెన్సీకి కొత్తజీపులు యివ్వడం చాలా వుపకరిస్తుంది కాబట్టి అందుకు వెంటనే ప్రయత్నించాలని కోరుతున్నాను. క్రైమ్స్, యాజిటేషన్సు ఎక్కువ కావడంవలన, సిటీస్‌లోను, డిస్ట్రిక్ట్స్‌లోను క్రైమ్ బ్రాంచెస్‌ను యింప్రూవ్ చేయవలసిన అవసరమంటుంది. మోడరన్ లైన్సులో రీఓరియంట్ చేయవలసినదిగా కోరుతున్నాను. క్రైమ్ ఎక్కువ కావడంవలన, వారు రౌండ్‌దిక్లాక్ విజిలెంట్‌గా వుండవలసివుంటుంది. పొలంలో పనిచేసే కూలీలు రోజుకు ఎనిమిది గంటలు పనిచేస్తే ఇండస్ట్రీస్‌లో పనిచేస్తే వేజెస్ యింత యివ్వాలి అని అంటున్నాం. కాని, రౌండ్‌దిక్లాక్ పనిచేసే పోలీస్ ఫోర్సుకు మాత్రం యిప్పుడిచ్చే మీగర్ శాలరీస్‌తప్ప యింకేమి వారికి గిట్టడం లేదు. అటువంటప్పుడు ఎఫిషియన్సీ కావాలంటే ఏవిధంగా వస్తుంది? వారుకూడా

హ్యూమన్ బీయింగ్స్ కాబట్టి వారికి ఇన్సెంటివ్స్ యివ్వాలి. హారి డ్యూటీస్‌ను బట్టి వారికి శాలరీస్ యివ్వాలని కోరుతున్నాను. మిలిటరీవారు ఎక్స్‌టర్నల్ బార్డర్సు దగ్గర సెక్యూరిటీ చూస్తున్నారు, పోలీసువారు ఇంటర్నల్ సెక్యూరిటీ విషయంలో పాటుపడుతున్నారు. మిలిటరీలో ఫ్రైమ్ స్కేల్ ప్రమోషన్స్ ఉన్నాయి, పోలీసులో అట్లా లేకపోవడం వల్ల ఇన్సెంటివ్స్ లేవు కాబట్టి ఫ్రైమ్ స్కేలు ప్రమోషన్సు యింట్రడ్యూస్ చేసి, స్పెషల్‌గా వారికి ప్రమోషన్సునిచ్చేటట్లు చేస్తే వారిలో ఆనెస్టీ, ఇంటెగ్రిటీ మెయింటెయిన్ చేయడానికి, వారు ఎఫిషియంటుగా పని చేయడానికి అవకాశముంటుందని భావిస్తున్నాను. ఆఫీసర్సు విషయంలో వారం మినిష్టరుగారు స్టేటుమెంటు చేశారు స్పెషలు గ్రేడు డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసును క్రియేటు చేస్తామన్నారు. దానిని ఎక్స్‌పెడైట్ చేయాలని కోరుతున్నాను. పోలీసువారి క్వార్టర్సు విషయంలో, వారి బిడ్డల వెల్ఫేరు విషయంలో శ్రద్ధ తీసుకోవడం కోసం వెల్ఫేరు సెంటర్సు పెట్టి— వెల్ఫేరు సెల్‌ను స్ట్రీమ్‌లైన్ చేస్తే బాగుంటుంది. మూర్తిగారువారు పోలీసువారి టి. ఏ, డి. ఎ. గురించి చెప్పారు. ప్రాక్టికల్‌గా ఆలోచించి పోలీసు కానిస్టేబిల్ ఒకరోజు కాంపుకు పెడితే దినభత్యం ఎంత అవుతుంది, టి.ఎ., డి. ఎ. ఎంత అవుతుందనేది ఆలోచించి ఎన్హాన్స్ చేస్తేనేగాని, లాభం లేదు. రూపాయిన్నర, రూపాయి డెబ్బది అయిదు పైసలు యిస్తే ఏమి సరిపోతుంది? ఇది యింక్రీజు చేస్తేనేగాని వారిలో ఆనెస్టీ మెయింటెయిన్ చేయడం కష్టమవుతుంది కాబట్టి యీ విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మదరాసులో పోలీసు ఫోర్సు కండిషన్సు గురించి పీయాడికల్‌గా ఎంక్వయిరీ చేయడానికి కమిషను వేశారు. అట్లాగే యిక్కడ కూడా ఒక పోలీసు కమిషను వేసినట్లయితే మన స్టేట్ పోలీసు ఫోర్సును స్ట్రీమ్‌లైను చేయడానికి అవకాశముంటుందని భావిస్తూ, యీ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. నారాయణ రెడ్డి (దేవరకొండ):—అధ్యక్షా! ఈ పోలీసు పరిపాలన, వారికి ప్రభుత్వమిచ్చే సౌకర్యాలు బ్రిటీషువారి కాలంలో ఎట్లా వున్నాయో అట్లాగే యిప్పుడు కూడా వున్నాయి. 20 ఏండ్ల క్రిందట సబ్ స్టేషన్సులోగాని, తాలూకా స్టేషన్సులోగాని అక్కడ వున్న జనాభాను బట్టి ఎంతమంది పోలీసులను, ఎంతమంది హెడ్ కానిస్టేబిల్సును, ఎంతమంది సబ్‌ఇన్‌స్పెక్టరులను, సర్కిల్ ఇన్‌స్పెక్టరులను ఫిక్స్ చేశారో అదే సంఖ్య యిప్పటికీ కూడా వుంటున్నది. అప్పటినుంచి యిప్పటికి జనాభాలో ఎంతో మార్పు వచ్చినా, పోలీసు బలగంలో

మాత్రం మార్పు చేయలేదు. పోలీసు బలం జనాభాకు తగినట్లుగా లేనందువల్ల గ్రామాలలోనూ, యీ పట్టణాలలోనూ కూడా అల్లరులను, తగాదాలను అదుపులో పెట్టలేక పోతున్నారు. పోలీసువారి సంఖ్యను, వారి సౌకర్యాలను కూడా నూటికి నూగుపాళ్ళూ పెంచవలసిన అవసరము ఉన్నది. రూరల్ ఏరియాస్‌లో అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద పరిస్థితులేర్పడినప్పుడు పోలీసు సహాయం కావాలంటే కూడా బస్సు సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు వెళ్ళ లేకపోతున్నారు. డి. ఎస్. పి. లకు కూడా జీపు కాని, వాన్ కాని— వారి డిస్పోజలులో వుండటలేదు. నేనొకసారి ఒక గ్రామంలో అత్యవసర పరిస్థితి ఏర్పడి పోలీసులకు వార్త పంపాను, కాని రోడ్డు సౌకర్యాలు లేనందువల్ల వారు అక్కడకు వచ్చేటప్పటికి మరురోజు అయింది. ప్రతి పోలీసు స్టేషనుకూ ఒక జీపు కాని, ఒక వాన్ కాని — ముఖ్యంగా రూరల్ ఏరియాస్‌లో — లేక పోయినట్లయితే, వారు అవసరమైనప్పుడు వెళ్లి విచారణ చేయలేకుండా పోతున్నారు. జిల్లా హెడ్‌క్వార్టర్సులో కాని తాలూకా హెడ్‌క్వార్టర్సులో కాని ఎమ్యూజ్‌మెంట్ పార్కులు అసలే మిగతా జిల్లాల సంగతి ఏమో కాని అనంతపురం జిల్లాలో మాత్రం కంటిన్యుయస్‌గా జరుగుతున్నాయి. వీటివల్ల ఎక్కువగా పట్టణాలలో అల్లరులు జరిగే అవకాశం ఉంది. అక్కడ ఏమీ ఉండదు. జూదం, సమాజానికి వ్యతిరేకమైన ఆటలు తప్ప మరేమీ ఉండవు. లైసెన్సు ఇచ్చే అధికారం పోలీసు డిపార్టుమెంటుకు, రివెన్యూ డిపార్టుమెంటుకు ఉన్నా వారికి ఇదేదీ అర్థంకావడంలేదు. వీటి విషయంలో అనంతపురంజిల్లాలో లైసెన్సు ఇచ్చేటప్పుడు రివెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు పేచీ కూడా జరిగింది. 15రోజులుతరువాత అదిపరీతిగా ఎడ్జస్టుమెంటు చేసుకున్నారో కాని పార్కుమాత్రం నడుస్తూనే ఉంది. సమాజానికి వ్యతిరేకంగా జరిగేవి తప్ప అక్కడ ఏమీలేవు. బడపంతులు అనామధేయుడు అనుకుంటే ఇప్పుడు పోలీసు కానిస్టేబులు ఉద్యోగం కూడా ఆ రీతిగానే తయారైనది. టీచర్లకు రూ. 100 ల వరకు జీతం పెంచారు. అతనికి సంఘంలో మర్యాద బాగా పెరిగింది. పోలీసు కానిస్టేబులు జీతం పెరగ లేదు. ఆయనకు ఉండే గౌరవం పూర్తిగా తగ్గిపోయింది. ప్రభుత్వము వారికి ఇచ్చే ప్రొటక్షనుబట్టి గౌరవం ఏర్పడింది. ఇప్పుడు తాలూకా హెడ్‌క్వార్టర్సులో కూడా కానిస్టేబుల్స్‌కు ఎస్. ఐ. లకు క్వార్టర్సు పెద్దగా లేవు. వారికి క్వార్టర్సు లేక కంప్లీటుగా స్టేషన్సులో హెడ్‌క్వార్టర్సులో ఉండడమే లేదు. సబ్‌స్టేషన్సుకు పోతున్నారు. ఇక్కడ నిలవడానికి మార్గం, ఇండ్ల సౌకర్యం లేనందువల్ల. వారికి పేలైనంతవరకు క్వార్టర్సు ఎక్కువగా కట్టే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నార్మల్‌గా ఖర్చుచేసేదానికంటె 15 లక్షలు ఎక్కువగా ఖర్చుచేయాలని

బడ్జెటులో పెట్టారు. బడ్జెటులో పెట్టినదైనా చివరకు ఖర్చుచేస్తారా లేదా అనేది అనుమానంగా ఉంది. వారికి ప్రత్యేకంగా కేటాయించిన మొత్తమైనా ఖర్చు చేసి వారికి ఫార్సు, క్వార్టర్సు కలుగజేయాలని కోరుతున్నాను. వారికి ఇచ్చే ట్రావే ఎలవన్సు చాలా అధ్వాన్నంగా ఉంది. ... సంవత్సరాలకు సుమారు 200 లు ఇస్తే ఎన్ని జతలు అవుతాయో ఆలోచించండి. వాషింగ్ ఖర్చు వారే భరించుకోవాలి. డ్రెస్ డీసెంట్‌గా లేకపోతే అసహ్యంగా ఉంటుంది. డ్రెస్ ఎలవన్సు పెంచాలని చెబుతున్నాను. ప్రమోషన్సు విషయం. పది సంవత్సరాల వరకు డి.ఎస్.పి. లలో డెడ్ లాక్ ఐపోయింది. మిగతా రాష్ట్రాల మాదిరి కాకుండా మన రాష్ట్రంలో ఐ. పి. ఎస్. వారిని ఎక్కువగా తీసుకుంటున్నాము. దానివల్ల మన రాష్ట్రప్రభుత్వము రిక్రూట్ చేసిన వారికి ప్రమోషను లేకుండా పోతున్నది. ఒక్కొక్క డి. ఎస్. పి. 10—15 సంవత్సరాలు పనిచేసినా ఎస్. పి. కావడానికి ఆవకాశం లేకుండాఉంది. ఇప్పటిలెక్కలప్రకారంచూస్తే 20 సంవత్సరాలైనా ఎస్. పి. అవుతారాలేదా అనే అనుమానం కనబడుతోంది. డి. ఎస్. పి లకు ఐ. పి. ఎస్. వారికి ప్రతిదానిలోను 50 పర్సంటులని పెడితేనే ప్రమోషను వస్తుంటికాని లేకపోతే రానేరాము. ఇప్పుడు 75 పర్సంటువారికి ఉంది. డిప్యూటేషనుకూడా 50 పర్సంటుచొప్పునపోతే డి. ఎస్. పి. లకు సరిసమానంగా ప్రమోషన్సు వస్తాయి లేకపోతే వచ్చేపరిస్థితిలేదు. 1980కి డి. ఎస్. పి. లు 15 నుంది నిలిచిపోయే పరిస్థితివుంది ఇ... ఎస్. ఐ. సి. ఆ... పరిస్థితిఉంది. వారిని డిప్యూటేషనుపంపిస్తారు, తహసిల్దారులతో సరిసమానంగా పెడితేతప్ప వారికి సంఘంలో గౌరవంరాదు. మొన్న ఎలక్షనులో ఇద్దరు కానిస్టేబుల్సు చనిపోయారు. వారికి ఏమాత్రం కాంపెన్సేషను ఇచ్చినట్లులేదు. వారికికూడా ప్రోత్సాహం అనేది ఉండాలి. 1967 జనరల్ ఎన్నికలలో మం... న్సే హింసలు ఆదోనిలో డి. ఎస్. పి. గాచేసేవారు బ్రహ్మానందరెడ్డిగారిపంట అనగాని భగవంతరావుగారి నియోజకవర్గంలో తిరిగేటప్పుడు పిల్లలులాలజడిచేస్తే ఆయన కన్నుపోయింది. ఆయన ధైర్యంగా అల్లరి జరుగకుండా కాపాడి తనకన్ను పోగొట్టుకున్నాడు. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి అయివారు. భగవంతరావుగారు మంత్రిఅయినారు. ఆయనకన్ను పోయింది. ఆయనకు ఏమిచేసారు? ఆయన సర్వీసులోనేఉన్నారు. ఆయనకన్ను వచ్చేపరిస్థితిలేదు. గలాభా జరిగేటప్పుడు వదిలేసి ఆయనకూడా వెనుకఉంటే కన్నుపోయేదికాదు. బ్రహ్మానందరెడ్డిగారికన్ను పోయేదో, భగవంతరావుగారికన్ను పోయేదో. ఆయన ధైర్యంగానిలబడి డ్యూటీచేసాడు. ఆయనకు ఏమిచేసారని అడుగుతున్నాను. ఎలక్షనులో చనిపోయినపోలీసువారి కుటుంబాలకు ఏమి కాంపెన్సేషను ఇచ్చినట్లు నాకుతెలియదు.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, టైం చాలా తక్కువగా ఉంది. ఒక ప్రభుత్వం లక్షణం చెప్పాలంటే అందులోఉండే పోలీసుల లక్షణాలబట్టి వారి సైకాలజీబట్టి, జైళ్ళు వాటిలోవుండే ఖైదీల పరిస్థితిబట్టి చెప్పవలసిఉంటుంది. మనకు స్వాతంత్ర్యంవచ్చి 23 సంవత్సరాలైనప్పటికి మన పోలీసువిధానం, వారి సైకాలజీ అంతకుముందు బ్రిటిషు సామ్రాజ్యవాదం నడచిన పద్ధతిలోనే నడుస్తున్నారని చెప్పవలసిఉంటుంది. పోలీసులు నిజంగా చేసేపనిఏమిటి? వారుకలిగిన వర్గాలవారి ప్రాపర్టీరైట్సు కాపాడేవిధానం అనుసరిస్తున్నారుతప్ప మరేమీలేదు. ఈనాడు ప్రాపర్టీ రైటును ఆధారం చేసుకుని దేశంలో స్వతంత్రాన్ని వమ్ముచేసేవిధంగా ఉందికనుక రాజ్యాంగం మార్చాలని అంటున్నారు. దేశంలో పోలీసులు పాలకుల ప్రయోజనానికి కలిగినవారి సంరక్షణకు ఉపయోగపడుతున్నారు. దీనిని సంపూర్ణముగా మార్చాలి. జైళ్ళు విషయము తీసుకొన్నట్లయితే కఠినంగాను, క్రూరత్వముతోను మనుష్యులను హింసించే సాధనాగృహాలుగావున్నవి. నాగరికత ప్రభుత్వానికి వుండవలసిన ఉద్దేశ్యాలు ఈనాడు ప్రభుత్వానికి అంటబెట్టినట్లయితే, ఎటువంటి పోలీసునుపెట్టారు, ఎటువంటి జైళ్ళును పెట్టారు, ఏపద్ధతిలో ప్రజలను చూస్తున్నారు అంటే లేనివారిని, చిన్నవారిని పదవులులేనివారిని నేరస్థులక్రింద చూసి వారిని అణగద్రొక్కేవిధానముక్రింద వున్నది. ప్రతిప్రభుత్వములోకూడ పోలీసుఉండాలి. ఎవ్వరూ కాదనరు. అయితే ఈసైకాలజీ ఏపద్ధతిలో పెట్టింది? ఈసైకాలజీ కత్తి కటారు పుచ్చుకొన్న మనిషి ఏమిచేసినా తప్పులేదు అనేవిధానములోవుంది. కనుక ఈసైకాలజీ మారాలి. అది మారాలి అంటే పాలించేవర్గము సైకాలజీ మారాలి. పోలీసులు చేసే పనిఅంతా భూములను ఆక్రమించుకొన్న వారిపైన విరుచుకుపడ్డము. భూములు ఆక్రమించుకున్నవారిపైన విరుచుకుపడ్డారు అన్నట్లయితే నిజముగా ఎందుకు ఆక్రమించుకోవలసివచ్చినది? అవి ఎవరి భూములు. ఖాళీగావున్న భూములను పేద ప్రజలు ఆక్రమించుకొని పండించడము అదినేరమా? భూములున్నవానిని రక్షించడము, లేనివారిపైన దండయాత్రచేస్తాము చంపుతాము అనేధోరణి క్రింద ఏర్పడింది. కనుక ఈ పోలీసు యంత్రాంగము అంతా వర్గదృక్పథముతో నిర్మించబడినదని చెప్పవలసివుంటుంది పోలీసు విభాగాన్ని నాగరికత లక్షణాలలో ఈప్రభుత్వము పెట్టకపోతే అది ఈప్రభుత్వ పతనానికి దారితీస్తుందని చెప్పవలసివుంటుంది.

(The House then adjourned till Half-past-Eight of the Clock on Wednesday the 4th March, 1970).

# ఆంధ్ర ప్రదేశ శాసనసభలో డిమాండును ప్రవేశపెడుతూ విద్యాశాఖ మంత్రి చేసిన ప్రసంగము

సభాపతి మహోదయా,

1970-71 సంవత్సరానికి జైళ్ళ శాఖకు సంబంధించిన డిమాండును తదవారి పరిశీలనకై సమర్పిస్తున్నాను.

జైళ్ళకు సంబంధించిన డిమాండు మొత్తము రూ. 1,16,69,600 లు. ఈ సంవత్సరము జైళ్ళ ధృవీకృత పాఠశాలలు, బాలనేరస్తుల పాఠశాల, అనంతర రక్షణ గృహం, ప్రొబేషను పద్ధతి, నిరోధక కార్యక్రమాలకు సంబంధించి ఈ శాఖ అవసరాలకు ఈ మొత్తం ఉపకరిస్తుంది. ప్రణాళికా కార్యక్రమం ఈ మొత్తములో చేరదు. ఈ మొత్తం వివిధ కార్యక్రమాలకు ఈ క్రింది విధంగా పంపిణీ చేయబడింది:

| | | రూ. | |
|---|---|---|---|
| సబ్-జైళ్లతో సహా జైళ్ళు | .... | 94,67,800 | 81.1 % |
| ధృవీకృత పాఠశాలలు, రిమాండు గృహం. | .... | 12,82,800 | 11.0 % |
| ప్రొబేషను పని | .... | 5,59,600 | 4.8 % |
| నిరోధక కార్యక్రమాలు | .... | 78,900 | 0.7 % |
| అనంత రక్షణ వగైరాలతో సహా పర్యవేక్షణ | .... | 2,48,400 | 2.1 % |
| హైకోర్టు అమల జరుపు పోలీసు బందోబస్తు చార్జీలు | .... | 82,000 | 0.3 % |
| మద్రాసు రాష్ట్రానికి చెల్లించదగు నివాసుల నిర్వహణ చార్జీలు | .... | 100 | — |
| | | 1,16,69,600 | 100 % |

ఈ వ్యయంలో అధికభాగం జైళ్ళలోను, బాలల సంస్థలలోను ఉంచిన వారికి ఆహారం, బట్టలు, పడకలు, వైద్యసౌకర్యం, విద్య, శిక్షణ సదుపాయాల కోసం ఉద్దేశించబడింది. ఖర్చు పద్దులను స్థూలంగా ఈ క్రింది విధంగా వర్గీకరించ వచ్చును :

| | | రూ. | |
|---|---|---|---|
| ఆహారం, బట్టలు | ... | 50,97,100 | 43.7% |
| వైద్యసౌకర్యం, పారిశుద్ధ్యం | .... | 3,72,000 | 3.2% |
| విద్య, శిక్షణ, వర్క్‌షాపు | .... | 12,90,300 | 11.0% |
| హైకోర్టు అమలుజరుపు పోలీసు బందోబస్తు చార్జీలు | .... | 32,000 | 0.3% |
| సిబ్బంది | .... | 31,29,900 | 26.8% |
| అద్దె, పనులు, మైదులకు చెందిన రవాణా కార్యాలయ వ్యయం వగైరా | .... | 9,02,100 | 7.7% |
| ప్రొబేషను | . | 5,59,600 | 4.8% |
| నిరోధక కార్యక్రమం | ... | 78,900 | 0.7% |
| ప్రధానకార్య స్థాన సిబ్బంది, అనంతర రక్షణ | .. . | 2,07,600 | 1.8% |
| మద్రాసు రాష్ట్రీయులకు చెల్లించదగు నివాసుల నిర్వహణ చార్జీలు | .... | 100 | — |
| | | 1,16,69,600 | 100% |

జైలు శాఖ పాలనను స్థూలంగా జైళ్ళు, బాల నేరస్థుల పాఠశాల, ధృవీకృత పాఠశాలలు, ప్రొబేషను, అనంతర రక్షణ, నిరోధక కార్యక్రమాలు అన్న శీర్షికల క్రింద వర్గీకరించడం జరిగింది.

## జైళ్లు

ప్రస్తుతం రాష్ట్రం మొత్తం మీద 155 జైళ్ళు ఉన్నాయి. వాటిలో 5 సెంట్రల్ జైళ్ళు, 8 జిల్లా జైళ్ళు, 2 ఆరుయిలు జైళ్ళు, 1 స్త్రీల రాష్ట్ర జైలు, 141 సబు జైళ్ళు చేరి ఉన్నాయి. 1969 లో నిజామాబాదులోని జిల్లా జైలును సెంట్రలు జైలుగా మార్చినందువల్ల సెంట్రలు జైళ్ల సంఖ్య పెరిగింది.

సెంట్రలు జైళ్ళు, జిల్లాజైళ్ళలో గల అధీకృత వసతి, వాటిలో ఉన్న ఖైదీల సంఖ్య వివరాలు దిగువ పొందుపరచబడినాయి:

| జైలు పేరు | ఖైదీల సంఖ్య | |
|---|---|---|
| | అధీకృత వసతి | 5-7-1969 తేదీనాటికి |
| (1) | (2) | (3) |
| 1. సెంట్రలు జైలు, రాజమండ్రి ... | 1,212 | 1,427 |
| 2. సెంట్రలు జైలు, విశాఖపట్నం .... | 782 | 1,161 |
| 3. సెంట్రలు జైలు, హైదరాబాదు .... | 772 | 957 |
| 4. సెంట్రలు జైలు, వరంగల్లు .... | 599 | 685 |
| 5. జిల్లా జైలు, నెల్లూరు .... | 500 | 575 |
| 6. జిల్లా జైలు, సికింద్రాబాదు .... | 462 | 558 |
| 7. జిల్లా జైల, నిజామాబాదు .... | — | 169 |
| 8. జిల్లా జైలు, మహబూబ్‌నగరు .... | 78 | 153 |
| 9. జిల్లా జైలు, కరీంనగర్ .... | 96 | 145 |
| 10. జిల్లా జైలు, నల్గొండ .... | 84 | 88 |
| 11. జిల్లా జైలు, సంగారెడ్డి .... | 95 | 82 |
| 12. స్త్రీల రాష్ట్ర జైలు, రాజమండ్రి .... | 200 | 84 |
| 13. ఖైదీల వ్యవసాయ కాలనీ, అనంతపురం .... | 50 | 189 |
| 14. ఖైదీల వ్యవసాయ కాలనీ, మోలాలి .... | 55 | 71 |

రాష్ట్రంలోని సబు జైళ్ళలో 28-1-1969 తేదీనాటికి వున్న మొత్తం ఖైదీల సంఖ్య దాదాపు 4,000.

## వృత్తి శిక్షణ

రాష్ట్రంలో 5 సెంట్రల్ జైళ్లున్నాయి. వీటికి పూర్తికాలపు సూపరింటెండెంట్లు వున్నారు. ఒక సంవత్సరము పైగా కారాగార శిక్ష విధించబడినవారు, యావజ్జీవ ఖైదీలు, మరణశిక్ష విధించబడ్డ ఖైదీలను ఈ జైళ్ళలో ఉంచుతారు. ఈ సెంట్రల్ జైళ్లలోని ఖైదీలకు వడ్రంగం, నేత, దర్జీపని, కమ్మరం, సబ్బులు, ఫినైలు తయారీ, పాదరక్షల తయారీ, బట్టల తయారీ, ముద్రణ, పుస్తకాల బైండింగు మొదలైన వృత్తుల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. నూలు పడకటం, నేత నేయడంలో ఖైదీలకు శిక్షణనిచ్చే

నిమిత్తం పరంగల్లు, హైదరాబాదు, రాజమండ్రిలలోని సెంట్రలు జైళ్ళలో ప్రతిదానిలోను పదేసి మరమగ్గాలు ఏర్పాటు చేయబడ్డాయి. సికింద్రాబాదు, సెల్లూరులోని 1 వ తరగతి జిల్లా జైళ్ళలో వడ్రంగం, నేత, నవ్వారు నేత, లాండ్రీ, కమ్మరం మొదలైనవాటిలో శిక్షణ సౌకర్యాలు వున్నాయి. విద్యావంతులైన ఖైదీలకు పనికల్పించడానికి హైద్రాబాదు, రాజమండ్రి సెంట్రలు జైళ్ళలో 1968 సంవత్సరంలో ప్రారంభించిన ముద్రణ యూనిట్లు రెండూ, ముద్రణశాఖ పర్యవేక్షణ క్రింద సంతృప్తికరంగా పనిచేస్తున్నాయి. పాతకాలపు నాటి జైలు పరిశ్రమలను నడపడంలో ఎక్కువ ఆటంకం ఉన్నప్పటికీ 1967-68లో ఈ శాఖ రూ 14,49,000 ల ఆదాయాన్ని పొందగలిగింది. ఈ సంవత్సరం రూ 15,00,000 ల ఆదాయం లభిస్తుందని ఆశించబడుతున్నది. ఖైదీల పునరావాసం నిమిత్తం, వారికి ప్రయోజనకరమైన పరిశ్రమలలో శిక్షణ నివ్వడమే కాకుండా తయారీలో నాణ్యత ఉండేటట్లు చూడడంలో అధిక శ్రద్ధ వహించబడుతున్నది. తయారైన వస్తువులకు ప్రభుత్వ శాఖల నుండి గిరాకీ పెరగడమే కాకుండా ప్రజల నుండి కూడ గిరాకీ లభిస్తున్నది. ప్రస్తుతం వున్న పరిశ్రమలను అధునాతనం చేసేవరకు ఈ శాఖ ఆ గిరాకీలను తీర్చేస్థితిలో లేదు. ఖైదీలకు పునరావాసాన్ని కల్పించే విషయాన్ని, ప్రభుత్వం ను డి ప్రజల నుండి లభిస్తున్న గిరాకీని దృష్టిలో వుంచుకొని, ప్రస్తుతం వున్న పరిశ్రమలలో విద్యుచ్ఛక్తితో నడిచే చిన్న యంత్రాలను ప్రవేశపెట్టడానికీ, క్రొత్త పరిశ్రమలను ప్రవేశపెట్టడానికీ కూడ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. జైలు; ధ్రువీకృత పాఠశాల పరిశ్రమలకు సంబంధించిన సమాచారం అందజేసే నిమిత్తం ఒక వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించే అవసరము గుర్తించబడింది. ఉత్పత్తి పదిపీలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్డర్లను సక్రమంగా స్వీకరించే నిమిత్తంకూడా ఇది ఉపయోగపడుతుంది. ఖాళీగాను, కేంద్రస్థానంలోను ఉన్న ఈ శాఖకు చెందిన స్థలంలో వ్యాపార కేంద్ర నిర్మాణం చేపట్టబడుతున్నది. ఈ కేంద్రానికి సులభ రైల్వే రవాణా సౌకర్యాలుంటాయి.

## జైళ్లలో విద్య :

అన్ని సెంట్రల్ జైళ్లలోను వయోజన విద్యాతరగతులు నిర్వహించబడుతున్నాయి. ఉన్నత చదువులపై కోరికగలవారికి, జైళ్ళలోపలే వాటిని కొనసాగించడానికి వీలుగా జైలు పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగాను, ఉన్నత పాఠశాలలుగాను స్థాయి పెంచడానికి ప్రభుత్వం ఇటీవలనే మంజూరు నిచ్చింది. అధికార, అనధికార సంస్థలు నిర్వహించే ఉన్నత తరగతులకు పాఠశాల ఉపాధ్యాయులు కూడ నేరస్థులకు తర్ఫీదు ఇస్తారు. ప్రత్యేక మాఫీలు ఇవ్వడంద్వారా ఖైదీలు పరీక్షలలో ఉత్తీర్ణులవడానికి ప్రోత్సహించబడుతున్నారు.

1969 సంవత్సరంలో రాష్ట్ర వివిధ సెంట్రల్ జైళ్ళలోను ఉంచబడిన ఖైదీలు దిగువ తెల్పిన పరీక్షలకు హాజరయ్యారు. వారి ఫలితాలు ఆయా శీర్షికకు ఎదురుగా చూపబడ్డాయి :

| అధ్యయన స్వభావం | | పోటీపడిన వారి సంఖ్య | ఉత్తీర్ణులైన వారి సంఖ్య |
|---|---|---|---|
| 1. తెలుగు తరగతులు | ... | 461 | 250 |
| 2. హిందీ పరీక్షలు | .... | 197 | 110 |
| 3. ఉర్దూ పరీక్షలు | .... | 15 | 7 |
| ఉత్తీర్ణత శాతం—59 శాతం | .... | 673 | 367 |

గ్రంథాలయాలు, పత్రికలు :

అన్ని సెంట్రలు జైళ్ళకు, ఆరుబయలు జైళ్ళకు మంచి పుస్తకాలున్న గ్రంథాలయాలున్నాయి. దినపత్రికలు, ఇతర పత్రికలుకూడ సరఫరా చేయబడుతున్నాయి.

సాంస్కృతిక, వినోద కార్యకలాపాలు :

అన్ని సెంట్రలు జైళ్ళలోను, 1వ తరగతి జిల్లా జైళ్ళలోను ఖైదీలకు నాటకాలు, చలనచిత్ర ప్రదర్శనలు, చర్చాగోష్ఠులు, ఆటలు, క్రీడలు మున్నగు వాటిలో పోటీలవంటి వినోదకర, సాంస్కృతిక కార్యకలాపాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

క్యాంటీనులు :

అన్ని సెంట్రల్, జిల్లా జైళ్ళలోను ఖైదీల ప్రయోజనార్థం క్యాంటీనులు నడపబడుతూనే ఉన్నాయి. ఈ క్యాంటీనులు నామమాత్రపు లాభాల ప్రాతిపదికపైనే నడపబడుతున్నప్పటికీ, కొన్ని జైలు క్యాంటీనులు బాగా లాభాలార్జించాయి. ఈ లాభాలనుండి ఫిల్మ్ ప్రొజెక్టర్లు మున్నగునవి ఏర్పాటు చేయడానికి వీలయింది.

పెరోలు :

లోగడ మాదిరిగానే పెరోలు, శిక్ష ముగియకముందే విడుదల చేయడం కొనసాగుతున్నది. దిగువ ఇచ్చిన సంఖ్యావివరాలు ఈ సంవత్సరంలో ఎక్కువ మంది ఖైదీలకు పెరోలు ఇవ్వబడినట్లు తెలియజేస్తాయి :

| సంవత్సరం | ఇవ్వబడినది | తిరస్కరించబడినది |
|---|---|---|
| పెరోలు : | | |
| 1964 | 195 | 117 |
| 1965 | 275 | 111 |
| 1966 | 343 | 142 |
| 1967 | 340 | 124 |
| 1968 | 477 | 253 |
| 1969 | 287 | 278 |

శిక్ష ముగియకముందే విడుదల :

| సంవత్సరం | విడుదల చేయబడినవారి సంఖ్య |
|---|---|
| 1966 | 105 |
| 1967 | 148 |
| 1968 | 157 |
| 1969 | 447 |

గాంధి శతజయంతి :

2-10-69 తేదీన గాంధీశతజయంతి ఉత్సవసందర్భంగా ప్రభుత్వం 25-9-69 తేదీగల హోం (జైళ్ళు-ఎ) శాఖ మిస్-నెం. 1321 జి.ఓ. లో ప్రత్యేక మాఫీ ప్రకటించింది దీని ఫలితంగా 2,730 మంది ఖైదీలు విడుదలయ్యారు.

కుటుంబ నియంత్రణ :

జైళ్ళలోని ఖైదీలకు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడానికి ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది. ఇంతవరకు 25 మంది నేరస్థులు స్వచ్ఛందంగా వేసక్టమీ ఆపరేషన్లు చేయించుకున్నారు.

1969 లో గణనీయమైన అభివృద్ధి :

అన్ని సెంట్రలు జైళ్ళలోను ఖైదీలు క్రిక్కిరిసి ఉన్నందున నిజామాబాదు లోని జిల్లా జైలును సెంట్రలు జైలు స్థాయికి పెంచడం జరిగింది. ఇది జిల్లా జైలుగా ఉన్నప్పుడు ఇన్‌చార్జిగా ఉన్న జిల్లా వైద్యాధికారిని రిలీవు చేస్తూ పూర్తికాలం పనిచేసే సూపరింటెండెంటును నియమించడం జరిగింది.

## జిల్లా జైళ్లు

రాష్ట్రంలో 7 జిల్లా జైళ్లు ఉన్నాయి. వాటిలో రెండింటికి అంటే సికిందరాబాదు, నెల్లూరులలోగల జైళ్లకు పూర్తికాలం పనిచేసే సూపరింటెండెంట్లు ఉన్నారు. మిగతా వాటిని వైద్యాధికారులు నిర్వహిస్తున్నారు. విచారణలో ఉన్న ఖైదీలు, సంవత్సరంలోపు శిక్ష విధించబడ్డవారు, జిల్లా జైళ్ళలో ఉంచబడతారు. జిల్లా జైళ్ళు చాలవరకు వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహిస్తాయి గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన ఖైదీలకు మేలురకం వ్యవసాయ పద్ధతులలో శిక్షణ ఇవ్వబడుతుంది. స్వల్పకాలిక ఖైదీలను సంస్కరించడమనేది ఒక గడ్డు సమస్య. వారు జైళ్ళలో కొద్దికాలం మాత్రమే వుంటారు కనుక వారు ఎందులోనూ నేర్పు సంపాదించలేరు. వారు తిరిగి నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు తగిన క్రమ శిక్షణను అలవర్చడంకూడా సాధ్యపడడంలేదు. మరల మరల నేరాలు చేసే వారిలో అధికభాగం స్వల్పకాలిక ఖైదీలే కనుక వారిని సంస్కరించేందుకు కట్టుదిట్టమైన కార్యక్రమం ఒకటి ఆలోచనలో ఉన్నది. త్వరలోనే అది ప్రవేశపెట్టబడుతుంది.

## ఆరుబయటి జైలు శిబిరాలు, వ్యవసాయ కార్యక్రమాలు

### అనంతపురంలో ఖైదీల వ్యవసాయ కాలనీ

ఈ కాలనీ 1457 ఎకరాల విస్తీర్ణం కలిగివున్నది. ఇంతవరకు 800 ఎకరాలు మాత్రమే సాగుక్రిందికి తేబడ్డాయి. మధ్య పెన్నారు కాలువ (తుంగభద్ర ఎగువ కాలువ) ఈ కాలనీగుండా పోతున్నప్పటికీ నీటిపుల కొరత కారణంగా ఎక్కువ భూమిని సాగు చేయడానికి వీలుపడటంలేదు. దీన్లో 500 ఎకరాలను ఆయకట్టు క్రిందికే తేవటానికి ఏడాదికి రూ. 6 లక్షలు ఖర్చుకాగల పథకం ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నది. బావులను ఎక్కువగా త్రవ్వించి, విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినట్లయితే మంచి ఫలితాలు సాధించటానికి అవకాశం వున్నది. ఆధునిక వ్యవసాయ పరికరాలు వాడటంలో ఖైదీలకు శిక్షణ ఇచ్చి ఈ కాలనీని పరిశోధనా కేంద్రంగా రూపొందించడం అన్నది తొలుత ఉద్దేశించిన కార్యక్రమంలో ఒక భాగంగా వున్నది. దీనిని అమలుపరచటానికి తగు చర్యలు తీసుకోబడుతున్నది. ఖైదీలను ఎక్కువగా చేర్చుకొని, ఎక్కువ వసతులను సమకూర్చటం కోసం ఎత్తివేయబడిన బైతోలు శిబిరం నుండి సామగ్రి తరలించబడింది. సమగ్రమైన వ్యవసాయ పరికరాలతో ఈ కాలనీ కడపటికి 500 మంది ఖైదీలకు వసతి కల్పించగలదని ఆశించబడుతున్నది. ఈ ఏడాదిలో ఈ కాలనీలో గొర్రెల పెంపకం, కోళ్ళ క్షేత్రం, పాడి క్షేత్రం కూడా ఏర్పాటు చేయడాని ఉద్దేశించబడింది. ఆధునిక వ్యవసాయంలో శిక్షణ ఇవ్వటానికి, వ్యవసాయ కార్యకలాపాలను త్వరితం చేయటానికి ఒక ట్రాక్టరు కూడా సమకూర్చబడింది.

### మౌలాలీలో వ్యవసాయ కాలనీ

ఈ కాలనీ నగరానికి సమీపంలో వున్నది. ఈ స్థలాన్ని ఎక్కువమంది దర్శిస్తూ వుంటారు. ఈ కాలనీ విస్తీర్ణం 212 ఎకరాలు. అందులో 50 ఎకరాలు సాగులో వున్నది. స్థానికంగావున్న జైలు సరుకుల అవసరాలను తీర్చడంకోసం ప్రధానంగా ఇచ్చట కూరగాయలు పండించడం జరుగుతున్నది. జైళ్లు క్రిక్కిరిసి వుండటాన్ని తగ్గించడంకోసం 400 మంది ఖైదీలకు సరిపడే విధంగా ఈ కాలనీని విస్తరింప చేయడానికి, ఖైదీలకు వ్యవసాయంలో శిక్షణ ఇవ్వటానికి ఉద్దేశించ బడింది. ఇక్కడ ఒక పాడి క్షేత్రం కూడా ఏర్పాటవుతుంది. తగినన్ని నీటిపులు లేని కారణంగా ఈ పనిలో ఎక్కువ ప్రగతి సాధించబడలేదు.

జైలు తోటలు అన్నిటిలోను కలిపి రూ. 2.63 లక్షల విలువచేసే వ్యవసాయ ఫలసాయం లభించింది. ఇందులో కూరగాయల ఫలసాయం ఎక్కువగా వున్నది. ఆధునిక వ్యవసాయ పద్ధతులలో శిక్షణ ఇవ్వడంకోసం ఇటీవల ఒక ట్రాక్టరుకూడా సమకూర్చబడింది.

### సబ్ జైళ్లు

రాష్ట్రంలో 158 సబ్ జైళ్ళున్నాయి. వాటిలో 3,469 మందికి అధికృత వసతి ఉన్నది. వాటిలో కొన్నిటికి తక్షణమే మరమ్మత్తులు అవసరమై ఉన్నందున, కొన్నిట్లో ఖైదీలు లేనందున 17 సబ్ జైళ్ళను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. సబ్ జైళ్ళలో తాజా లెక్కల ప్రకారం 3,889 మంది

ఖైదీలున్నారు. సబ్‌జైళ్ళ నిర్వహణ, జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరలు సాధారణ నియంత్రణలో బడి జుడీషియలుశాఖ క్రిందనే ఉన్నది. విచారణలో వున్న ఖైదీలను, ఒక నెల అంతకు తక్కువ కాలం శిక్షింపబడిన ఖైదీలను ఈ సబ్‌జైళ్ళలో ఉంచడం జరుగుతున్నది. ఉత్తమ నిర్వహణకు, స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలను ప్రవేశపెట్టడానికి వీలుగా, రాష్ట్రీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడినప్పుడు సబ్‌జైళ్ళ నియంత్రణను పూర్తిగా జైలుశాఖకు బదిలీ చేయడానికి ప్రతిపాదించబడింది

ప్రభుత్వం ప్రథమ చర్యగా, జిల్లాల్లో ముఖ్యస్థలాల్లో ఉండి ప్రాముఖ్యంగా ఇతర సబ్‌జైళ్ళలో కంటే ఎక్కువ మంది ఖైదీలుండే ఈ క్రింది సబ్‌జైళ్ళ స్థాయిని II వ గ్రేడు సబ్‌జైళ్లుగా ఇటివరకే పెంచడం జరిగింది :

1. సబ్‌జైలు II వ గ్రేడు, విజయవాడ.
2. సబ్‌జైలు II వ గ్రేడు, చిత్తూరు.
3. సబ్‌జైలు II వ గ్రేడు, కడప.
4. సబ్‌జైలు II వ గ్రేడు, గుంటూరు.

ఈ సబ్‌జైళ్లలో పోలీసు గార్డు స్థానే జైలు గార్డు నిబ్బంది నియమించబడింది. సబ్‌జైళ్ళన్నింటినీ దశలవారీగా స్వాధీనం చేసుకొనే సాధారణ కార్యక్రమంక్రింద ఈ నాలుగు II వ గ్రేడు సబ్‌జైళ్ళలోను శాశ్వత సబ్‌జైలు జైలర్లు, హెడ్ వార్డర్లు నియమించబడ్డారు.

## బాల నేరస్థుల పాఠశాల

విశాఖపట్నంలో ఒక బాల నేరస్థుల పాఠశాల ఉన్నది. ఇందులో 120 మందికి అధికృత వసతి ఉన్నది. ఇందులో 3-2-1968 న 122 నిర్బంధితులు వుండగా ప్రస్తుతం (4-1-1969న 107 మంది వున్నారు. 16-21 సంవత్సరాల మధ్య వయస్సుగల నేరస్థులను 21 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు ఈ బాల నేరస్థుల పాఠశాలలో ఉంచడం జరుగుతుంది. విద్యతోపాటు వడ్రంగం, వర్జపని వంటి వృత్తులలోకూడ వారికి శిక్షణ ఇవ్వబడుతుంది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు ఇళ్ళకు పోవడానికి స్వల్పకాలిక సెలవు మంజూరు చేయబడుతుంది. ప్రభుత్వం నియమించిన విజిటర్స్ కమిటీ ఆరు నెలల కొకసారి నిర్బంధితులను గురించి పరిశీలన జరుపుతుంది నిర్బంధితులను ముందుగా (లైసెన్సుపై) విడుదల చేసే విషయమై ఆ కమిటీ చేసే సిఫారసులను జైళ్ళ ఇనస్పెక్టరు జెనరలు తప్పనిసరిగ ఆమోదించడం జరుగుతుంది. ఆ విధంగా విడుదల అయ్యాక వారికి ఉద్యోగం వచ్చేటట్లు చూడడంలో శాఖకు చెందిన ప్రొబేషను అధికార్లు తోడ్పడతారు. నిజామాబాదులోని జిల్లా జైలును సెంట్రలు జైలు స్థాయికి పెంచడం జరిగింది. అది సెంట్రలు జైలుగా 8-12-69 నుండి పనిచేస్తున్నది.

## నేర నిరోధక కార్యక్రమం

బాల భిక్షాటనను, తిరుగుబోతుతనాన్ని అరికట్టి, నిర్మూలనచేసే పథక మొకటి 1964 లో జంట నగరాల్లో ప్రారంభించబడింది. ఈ పథకం క్రింద

తిరుగుబోతులు, పాఱిక భిక్షకులు, నేరస్థులు ఎక్కువగా నివసించడంలో, హైదరాబాదు, సికింద్రాబాదులలో వున్న రెండు శిక్షణ కేంద్రాలు గణనీయమైన కృషి చేశాయి. 1-11-69 వరకు ఈ పథకం క్రింద తిరుగుబోతులు, పాఱిక భిక్షకులకు సంబంధించిన 1,484 కేసులు చేపట్టబడ్డాయి. సంఘ సంక్షేమ కార్యక్రమాలను అనుసరించేందుకు వారిలో 858 మందిని ఎన్నుకోవడం జరిగింది. మిగతా 626 మంది బాలురను ఆ రెండు శిక్షణ కేంద్రాలలోను చేర్చుకోవడం జరిగింది. తగు ఉద్యోగం లేదా తగినంతర శిక్షణ సదుపాయాల్ని కల్పించడం ద్వారా తిరుగుడు అలవాట్ల నుండి తప్పించిన మీదట 1969 డిసెంబరు అంతమయ్యేనాటికి 1,008 మంది బాలురకు పునరావాసం కల్పించడమైంది. ఇంతవరకు గత ఐదేండ్ల నుంచి చేసిన ఖర్చు సుమారు రూ. 8.45 లక్షలు అంచే ఏడాదికి తలసరిన రూ. 838 లు అవుతున్నది. ద్రువీకృత పాఠశాలలోని బాల నేరస్థుల నిర్వహణకు ఏటా అయ్యే రూ. 520 లు ఖర్చుతో పోల్చి చూచినప్పుడు పైన తెల్పిన మొత్తం చాలా స్వల్పం. ఈ పథకంవల్ల బాల నేరాలను అరికట్టడమే కాకుండా ద్రువీకృత పాఠశాలకు పంపే పని లేకుండా తిరుగుబోతుతనాన్ని అరికట్టడంద్వారా ఈ శాఖ ఖర్చు భారం తగ్గుతున్నది. వార్షిక ప్రణాళికాకాలంలో జనాభా ఎక్కువగా ఉండే విజయవాడ వంటి ఇతర పట్టణాలలో ఇవే మోస్తారు పథకాలను ప్రారంభించడానికి ఉద్దేశించబడింది.

## ద్రువీకృత పాఠశాలలు గృహాలు

ప్రస్తుతం రాష్ట్రంలో ఈ క్రింది సంస్థలు పనిచేస్తున్నాయి:

| వరుస సంఖ్య | సంస్థ పేరు | అధికృత మంది | 29-12-1969వాటికి ఉన్న వారిసంఖ్య |
|---|---|---|---|
| 1. | జూనియరు ద్రువీకృత పాఠశాల, హైదరాబాదు. .... | 410 | 350 |
| 2. | జూనియరు ద్రువీకృత పాఠశాల, ఏలూరు. .... | 450 | 666 |
| 3. | సీనియరు ద్రువీకృత పాఠశాల, హైదరాబాదు. .... | 400 | 328 |
| 4. | బాలికల ద్రువీకృత పాఠశాల, మరియు బాలికల అబ్జర్వేషన్ హోం, హైదరాబాదు. .... | 100 | 79 |
| 5 | బాలుర రిసెప్షన్ హోం, విజయవాడ. ... | 57 | 79 |
| 6. | బాలుర అబ్జర్వేషన్ హోం, హైదరాబాదు. .... | 15 | 78 |

విచారణలో ఉన్న బాల బాలికలకు కోర్టు తీర్పు ఇచ్చేవరకూ వసతి కల్పించడంకోసం. రిసెప్షన్ హోంలు. అబ్జర్వేషన్ హోంలు ఉద్దేశించబడ్డాయి. 7 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిఉండి కోర్టులచే శిక్షించబడిన

పిల్లలు జూనియరు ధ్రువీకృత పాఠశాలకు పంపబడుతారు. కాగా 14-16 ఏండ్ల వయస్సుగల పిల్లలు సీనియరు ధృవీకృత పాఠశాలకు పంపబడతారు. ఈపిల్లలు కనీస కాలంగా 2 ఏండ్ల పాటు, గరిష్ట కాలంగా 18 ఏండ్లు నిండేవరకూ ఈ సంస్థలలో ఉంచబడతారు. ధ్రువీకృత పాఠశాలలన్నిటిలోనూ మామూలు విద్యాతరగతులు ఉంటాయి. ప్రభుత్వ పాఠ్యాంశాల ప్రకారం ఈ పిల్లలకు విద్యాబోధన చేయబడుతుంది. అంతేకాకుండా, హిందీ ప్రచారసభ ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఇసర్-ఎ-అదేబియత్ ఉర్దూ మొదలయిన సంస్థలు నిర్వహించి పరీక్షలకు కూడా శిక్షణ ఇవ్వబడుతుంది. వేరే విద్యా సంస్థలలో ఉన్నత విద్య అభ్యసించడంకోసం ఎంపికయిన బాలురు అనుమతించబడతారు కూడా. ఈ సంవత్సరం వేరే సంస్థలలో సుమారు 58 మంది బాలురు చదువుతున్నారు.

ఆ పాఠశాలలో చదివినవారి పరీక్ష ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

| | | హాజరైన వారి సంఖ్య | ఉత్తీర్ణులైన వారి సంఖ్య | శాతం |
|---|---|---|---|---|
| 1. | ప్రాచ్య భాషా పరీక్షలు .... | 361 | 288 | 80 |
| 2. | పాఠశాలలలో ప్రభుత్వ పాఠ్యాంశ పరీక్షలు .... | 726 | 519 | 71 |
| 3. | మామూలు వెలుపలి పాఠశాలలకు హాజరయ్యేవారు .... | 58 | 58 | 100 |

విద్యతోపాటు వివిధ వృత్తులలో శిక్షణ, స్కౌటింగు, బ్యాండు, వినోద కార్యకలాపాలు నైతిక బోధనకూడా వారికి ఏర్పాటు చేయబడ్డాయి.

ధృవీకృత పాఠశాలలలోని విద్యార్థులు తమ తల్లిదండ్రులను చూడటానికి స్వల్పకాలిక సెలవు యివ్వబడుతుంది. వారి ప్రవర్తనలో కలిగిన అభివృద్ధినిబట్టి బాహ్య పరిస్థితులనుబట్టి శిక్షాకాలానికి ముందే లైసెన్సుపై వారిని విడుదల చేయడంకూడా జరుగుతుంది. వారిని విడుదల చేశాక శాఖకు చెందిన ప్రొబేషను అధికార్లు మూడేళ్లపాటు వారిని గమనిస్తూ అనువైన ఉద్యోగం లభించేటట్లు తోడ్పడతారు.

పిల్లలు మరీ లేతవయస్సులో వుండి, తల్లిదండ్రులు ఆరాలేకుండా లేదా పోషించటానికి శక్తిలేకుండా వున్న కొన్ని సందర్భాలలో కోర్టులు వారిని ధృవీకృత పాఠశాలలకు పంపుతాయి. అలాంటి సందర్భాలలో వారికి సంస్కరణ కంటే గృహ వాతావరణమే ముఖ్యమని కనుగొనబడింది. అందుచేత నేరప్రవృత్తి లేకుండా, సంస్కరణావశ్యకత లేని లేతవయస్కులైన పిల్లలను, శిక్షణాలయ సంస్థ నిర్వహించే బాలల నివాసానికి ఒక ధర్మసంస్థ నిర్వహిస్తున్న ఇందిరా సేవా సదనానికి బదిలీ చేయడానికి చర్యలు తీసుకోబడ్డాయి ఈ సంస్థలలో చిన్నిపిల్లల అవసరాలపట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవడానికి సావకాశముంది. ఈ రెండు సంస్థలలోను యింతవరకు సుమారు 72 మంది పిల్లలకు వసతి కల్పించబడింది. శాఖవారు తలసరిని నెలకు రూ. 35 ల చొప్పున నిర్వహణ ఖర్చులను వారికి చెల్లిస్తున్నారు.

# ప్రొబేషను విధానం

ప్రొబేషను విధానం రాష్ట్రవ్యాప్తంగా అమల్లో వుంది. జిల్లా ప్రొబేషను అధికార్లు 46 మంది యీ పనిని చూస్తున్నారు. కోర్టు కేసులలో ప్రొబేషను విచారణ జరపడమే కాకుండా పెరోలుమీద విడుదల చేయడానికి, శిక్ష ముగియకముందే విడుదల చేయడం, పైసెన్సుపై విడుదల చేయడం మున్నగు సందర్భాలలో వారు సాంఘికపరమైన పరిశీలనలు కూడ నిర్వహిస్తున్నారు. ప్రొబేషనర్లు, మాజీ నేరస్థులు, ధృవీకృత పాఠశాలలకు చెందిన మాజీ విద్యార్థులపై కూడ వీరు పర్యవేక్షణ జరుపుతారు. పారిపోయిన పిల్లల బిల్లదండల అరాతీయడంలోను, వివాహసంబంధమైన వివాదాలను పరిష్కరించడంలోనుకూడ కోర్టులు వీరి సేవలను వినియోగించుకొంటాయి.

స్వల్పకాలిక నిర్బంధానికి ప్రత్యామ్నాయముగా పర్యవేక్షణ, నిర్మాణాత్మకం అయిన పద్ధతి ఏర్పాటు చేయడమే ప్రొబేషను విధానంయొక్క ప్రధాన కర్తవ్యం. మొదటిసారిగా నేరం చేసినవారిని కొద్దికాలంపాటు నిర్బంధించడంకోసం జైలుకు పంపడానికిబదులు సత్ప్రవర్తనకు వానిని పూచీపై విడుదల చేయడానికి కోర్టుకు అధికారాలు ఉన్నాయి. హైదరాబాదు, పశ్చిమ గోదావరి, వరంగల్లు, ఖమ్మం, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో అమలునందున్న ప్రొబేషను నేరస్తుల చట్టంప్రకారం, రెండవసారి, మూడవసారి నేరం చేసినవారికి కూడా యీ సదుపాయం విస్తరింపచేయడానికి వీలుంటుంది. ఈ యే కేసుల విషయంలో కోర్టులు యీ ప్రొబేషను వర్తింపచేయడానికి వీలుంటుందో నిర్ణయించడానికి ప్రొబేషను అధికార్లు నిర్వహించిన ఇంటి దర్యాప్తులలో వారి సిఫార్సులు ప్రాతిపదికగా వుంటాయి. నేరస్థుని ప్రొబేషనుపై విడుదల చేయాలని కోర్టు నిర్ణయించినపుడు, నిర్దిష్ట కాలపరిమితిపరకు అతడు ప్రొబేషను అధికారి పర్యవేక్షణలో ఉంటాడు. ఆ కాలంలో సాంఘికంగా ఆమోదయోగ్యమైన ప్రవర్తనను అవలంబించేటందుకు అతనికి తగు సలహా, సహాయం అందజేయడం జరుగుతుంది ఈ సంస్కరణ విధానములో అనేకమయిన లాభాలు ఉన్నాయి. మొదటిది నేరస్థుడు తన సహజ పరిసరాలలోనే వుంటూ తన కుటుంబముతో సంబంధ బాంధవ్యాలనుగాని, ఉద్యోగంగాని, వృత్తినిగాని కోల్పోకుండా వుంటాడు. అతని మామూలు జీవితంలో అంతరాయం ఏమీ వుండదు. రెండవది జైలుకు పంపివుంచే వచ్చివుండే సాంఘిక కళంకం యీ పద్ధతివల్ల రాకుండా పోతుంది. అతనిని కొద్దికాలంపాటు జైలుకు పంపినట్లయితే, అతను యే వృత్తిలోను ప్రావీణ్యాన్ని సాధించడం సాధ్యం కాకపోవచ్చు. పైగా జైలు అంటే భయం పోయి నేర వాతావరణములో కలుషితమయ్యే ప్రమాదంకూడా వున్నది చివరిది, జైలుశిక్షకన్నా ప్రొబేషను పద్ధతి తక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఒక ఖైదిని పోషించడానికి పరిశుభ్రానికి సుమారు రూ. 730 లు ఖర్చవుతుంది. కాగా ప్రొబేషను విధానానికి సంబంధించిన యితర విచారణవని కాక, పర్యవేక్షణకయ్యే సగటు ఖర్చు వార్షికంగా రూ. 181 లు మాత్రమే. ఈ ప్రయోగాత్మకదృష్ట్యా జైలుశిక్షకు ప్రత్యామ్నాయంగా అనేక సందర్భాలలో ప్రొబేషను విధానం విరివిగా అవలంబించబడుతున్నది.

1-1-1969 నుండి 31-12-1969 వరకు రాష్ట్రంలోని ప్రొబేషను అధికారులు జరిపిన కృషి ఈ క్రింది విధంగా ఉంది :

| | | |
|---|---|---|
| పర్యవేక్షణ క్రిందగల ప్రొబేషనర్ల సంఖ్య | ... | 986 |
| పర్యవేక్షణ క్రిందగల ధృవీకృత పాఠశాలలోని మాజీ విద్యార్థుల సంఖ్య | ... | 681 |
| పర్యవేక్షణక్రిందగల బాల నేరస్థుల పాఠశాలలలోని మాజీ విద్యార్థుల సంఖ్య | ... | 103 |
| పర్యవేక్షణక్రిందగల మాజీ నేరస్థుల సంఖ్య | ... | 486 |
| | ... | 2256 |
| చేసిన గృహవిచారణల సంఖ్య | ... | 7285 |

ఇంతకుముందు వివరించినట్లుగా సరియైన నిర్ణయాలు గైకొనడంలో పరిపాలనా యంత్రాంగానికి తోడ్పడేనిమిత్తం ఖైదీలను పెరోల్ పై విడుదల చేయడం గురించి, శిక్షాకాలం ముగియకముందే విడుదల చేయడం గురించి విచారణలు జరిపేపనికూడా రాష్ట్రంలోని ప్రొబేషను అధికారులకు అప్పగించడం జరిగింది. నాలుగు సంవత్సరాలక్రితం ప్రయోగాత్మకముగా ప్రారంభించిన ఈ విధానం పెరోలుకు, శిక్షాకాలం ముగియకముందే విడుదలకు సంబంధించిన పద్ధతులను మరింత శాస్త్రీయంగాను, ప్రగతిదాయకంగాను వర్తింపచేయడంలో మిక్కిలి ఉపయోగకరంగా ఉన్నట్లు కనుగొనబడినది. అందువలన ప్రభుత్వము ఈ పద్ధతిని శాశ్వత ప్రాతిపదికపై అమలుపరచడానికి నిర్ణయించింది. ప్రచారాత్మక పథకంక్రింద 1969-70 లో జిల్లా ప్రొబేషను అధికార్ల పనిని మరింతగా పర్యవేక్షణ జరపడంకోసం ప్రాంతీయ ప్రొబేషను ఇన్ స్పెక్టర్లుగా ఇప్పుడున్న మూడు పదవులకు అదనంగా మరి మూడు ప్రాంతీయ ప్రొబేషను ఇన్ స్పెక్టర్ల పదవులు మంజూరు చేయబడ్డాయి. ఈ పదవులకు సంబంధించిన ప్రధాన కార్యాలయాలు ఈ క్రింది కేంద్రాలలో వుంటాయి :

(1) హైదరాబాదు, (2) విజయవాడ, (3) నెల్లూరు.

ఈ పదవులను భర్తిచేయడంతో ఇప్పటి ప్రాంతీయ ప్రొబేషను ఇన్ స్పెక్టర్ల అధికారక్షేత్రం తగ్గిపోతుంది. తద్వారా తమ తమ ప్రాంతాలలోని పనిని మరింతగా పర్యవేక్షించటానికి సావకాశం వుంటుంది.

## అనంతర రక్షణ గృహం

హైదరాబాదులోని రాష్ట్ర అనంతర రక్షణ గృహం జైళ్లు, బాలనేరస్థుల; ధృవీకృత పాఠశాలలనుండి విడుదలయిన ఖైదీలకు ఉద్యోగం లభించేవరకు

లేదా ఉత్పత్తిదాయకమైన పనిలో కుదిరేవరకు శాశ్వతప్రాతిపదికగా ఆశ్రయం కల్పిస్తున్నది. విడుదలయిన ఖైదీల సహాయక సంఘము వదాన్యుల సహాయం కారణంతో పెక్కుమంది మాజీ నేరస్థులకు, మాజీ విద్యార్థులకు ఈ గృహం పునరావాసం కల్పించగలిగింది. సంస్కరణల సంస్థలలో వుండి వచ్చినవారి ప్రయోజనార్థం ఒక సహకార కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది. విడుదలయిన ఖైదీలకు తగిన ఉద్యోగాలు లభించేవరకు వారికి ఈ సంస్థలో నియమించి వారికి వేతనాలు చెల్లించడం జరుగుతుంది. ఈ గృహాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బయటి పాఠశాలలో చేర్చబడ్డారు. దీనివలన వీరు సమాజంలో సులభంగా పునరావాసం పొందగలుగుతారు.

## భావి కార్యక్రమాలు

ఈశాఖ సంస్కరణల సంస్థలు, సర్వీసులకు సంబంధించి వివరమైన ప్రతిపాదనలతో కూడియున్న సుమారు 39 పథకాలను అమలుపరచడానికిగాను భవనపు నిర్మాణాలకు సంబంధించిన 9 కార్యక్రమాలనుకూడ తయారుచేసింది. రాజమండ్రి సెంట్రల్ జైలుకు శుభ్రపరచిన నీటిసరఫరా, జైలులో మురుగు పారుదల సదుపాయం ఏర్పాటు ప్రభుత్వశాఖలనుండి గిరాకినిమిత్తమే కాక ఇతర పనియోగదారులయొక్క గిరాకికూడ తట్టుకునేందుకు వీలుగా సుమారు రూ. 50 లక్షల మూలధనపు పెట్టుబడితో వార్షికంగా రూ 1½ లక్షల సంచార నిధితో పారిశ్రామిక విస్తరణ కార్యక్రమం, మరికొన్ని ప్రధీకృత పాఠశాలలు, రిసెప్షను హోంలు మున్నగువాటిని ప్రారంభించే కార్యక్రమాలు ఇందులో చేరి వున్నాయి. స్వంత విక్రయశాలలను, వాటికి అనుబంధంగా అన్ని తయారీ వస్తువులకు గోదామును నిర్మించుకోవడం శాఖయొక్క అత్యంత ప్రధానమైన పథకాలలో ఒకటి. దీనివలన కేంద్ర కార్యాలయంనుండి వస్తువులను సత్వరంగా తరలించడానికి సాధ్యమవుతుంది. పరిశ్రమల విస్తరణ ఫలితంగా ఒక ప్రత్యేక రైల్వే సైడింగు అవసరం కాగలదు. దాని నిర్మాణం ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక ఉత్పత్తికి దోహదం చేస్తుంది. పరిశ్రమల ఆధునీకరణ గురించి, ఖైదీల శ్రామిక శక్తిని అధికతమంగా వినియోగించుకోవడంగురించి ఈ శాఖ ప్రభుత్వంకూడ శ్రద్ధగా పరిశీలిస్తున్నాయి. వ్యవసాయంపై ఎక్కువశ్రద్ధ చూపించే ఆరుబయలు జైళ్ల సంఖ్య పెంచాలని పీటిలోని ఖైదీల సంఖ్యను సుమారు 100 కు పరిమితం చేయాలనీ, అధునిక వ్యవసాయ పద్ధతులలో ఖైదీలకు శిక్షణయిచ్చేందుకు యాంత్రిక వ్యవసాయ పరికరాలను ప్రవేశపెట్టాలనే అభిప్రాయాలను ప్రభుత్వంకూడ అంగీకరించింది. ఖైదీ జైలునుండి విడుదల పొందినతరువాత, జైలులో వుండగా పొందిన శిక్షణతో తనకుతానుగా పునరావాసం కల్పించుకోవడం సులభసాధ్యం గావాలన్నది ప్రభుత్వలక్ష్యం.

